



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



# కుప్పంలో రూ.45 కోట్లతో రిజర్వాయర్

- ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష
- ప్రతి ఇంటినీ ఆర్థికంగా బలోపేతం చేస్తాం...
- కుప్పం అభివృద్ధికి కొత్తఊపు తెస్తాం
- రూ.327 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు భూమిపూజ, శంకుస్థాపనలు
- నీరు... పరిశ్రమలు... ఉపాధి... సౌర విద్యుత్... స్వర్ణ కుప్పం దిశగా సీఎం ప్రణాళిక

2

*నారావారిపల్లె తనకు జన్మనిస్తే... కుప్పం రాజకీయ జీవితాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పాన్ని మోడల్ నియోజకవర్గంగా, స్వర్ణ కుప్పంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు. గడచిన రెండేళ్లలో రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కుప్పం నుంచే ఏ పని చేయాలన్నా నాంది పలుకుతామని స్పష్టం చేశారు. కుప్పంలో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.327 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం భూమిపూజ, శంకుస్థాపనలు చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు.*

## డిసెంబరులోగా 'బంగారు కుటుంబాలకు' భరోసా!

- 8,904 కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేలా చర్యలు
- సూపర్ సిక్స్ లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- సంజీవని దేశానికే మోడల్.. త్వరలో రాష్ట్రవ్యాప్త అమలు
- 2028 నాటికి కార్బన్ న్యూట్రల్ కుప్పం: సీఎం చంద్రబాబు

4

## ఆధునిక హంగులతో రైతు బజార్

- రూ.2 కోట్లతో కుప్పం బైపాస్ వద్ద నిర్మాణం
- ఆరు నెలల్లో రైతులు, ప్రజలకు అందుబాటులోకి.. కోల్డ్‌స్టోరేజీ, సోలార్ సదుపాయాలు
- బహుళ అంతస్తుల భవనంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు సూచన

5

## కుప్పం అభివృద్ధిలో మరో ముందడుగు

దాదర్-పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్ అదనపు హాల్ట్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

8



## కుప్పంలో పెట్టుబడుల జోరు

- వివిధ సంస్థలతో కడా కీలక ఒప్పందాలు
- రూ.572 కోట్లకు పైగా పెట్టుబడులు.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు
- 'మన రోవర్' మొబైల్ యాప్ విడుదల చేసిన సీఎం చంద్రబాబు

6





# గురువులపై దాడులు బరితెగింపే

- ఉపాధ్యాయులపై గొడ్డలి పార్టీ దాడులపై చర్యలు తీసుకుంటాం
- నియామక ప్రక్రియపై అభ్యంతరాలుంటే కోర్టులకు వెళ్లొచ్చు...
- డీఎస్సీ నియామకాలపై చర్చకు అసెంబ్లీకి వస్తే సాక్ష్యాలతో సమాధానమిస్తాం
- కుక్క తోక వంకర తీరులా గొడ్డలి పార్టీ వ్యవహారం
- కుప్పం బహిరంగ సభలో వైసీపీపై విరుచుకుపడ్డ ముఖ్యమంత్రి చంద్రబాబు

3



మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై దురుద్దేశపూర్వకంగా వైసీపీ చేస్తోన్న రాద్ధాంతం, వివాదం సోమవారం విజయవాడ శాప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తతలకు దారితీసింది. తమకు లభించిన ఉద్యోగాలు నిబంధనల ప్రకారమేనంటూ వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై.. నియామకాల్లో అవకతవకలు జరిగాయంటూ వైసీపీ వర్గాలు ఆందోళన పేరిట అక్కడకు చేరుకుని వ్యూహాత్మకంగా దాడులకు దిగాయి. ఉపాధ్యాయులు అన్న కనీస గౌరవాన్ని విస్మరించి.. రాజకీయ దురుద్దేశంతో వాగ్వాదం, తోపులాటకు దిగిన వైసీపీ ముష్కర మూకలు.. టీచర్లపై దాడులకు తెగబడ్డారు. కర్రలు, ముష్టిఘాతాలకు దాడులకు పాల్పడటంతో.. కొందరు ఉపాధ్యాయులు స్వల్పంగా గాయపడ్డారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి వీడియోలు, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దాడికి పాల్పడిన వారిని గుర్తించే చర్యలకు దిగారు. ఈ ఘటనను ప్రభఉత్వం సీరియస్‌గా తీసుకుంది. కుప్పం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "గురువులపై దాడులు చేస్తే ఊరుకోం.. కఠిన చర్యలు తీసుకుంటా"మని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. "దాడికి పాల్పడిన వారిని ఎవరినీ వదిలేది లేదని" హెచ్చరించారు. హోంమంత్రి వంగలపూడి అనిత పోలీసు ఉన్నతాధికారులను అప్రమత్తం చేసి, ఘటనలో పాల్గొన్న వారందరినీ గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## గురువులపై గొడ్డలిపార్టీ దాడి

- విజయవాడలో బరితెగించిన వైసీపీ మూకలు
- శాప్ కార్యాలయంవద్ద గంజాయి బ్యాచ్, రౌడీషీటర్ల స్వైరవిహారం
- వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడులు
- వైసీపీ పెయిడ్ ముఠాలతో పక్కా ప్రణాళికతో బీభత్సకాండ

10

## జగన్ నేర మనస్తత్వానికి ఇదే రుజువు

- మంత్రి లోకేష్ ఆగ్రహం

7

## దాడులపై ప్రభుత్వం సీరియస్

- నిందితులను గుర్తించి కఠిన చర్యలు
- పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలు
- పథకం ప్రకారమేనంటున్న పోలీసులు

9

## ఎవరినీ వదిలేది లేదు

- శాప్ కార్యాలయం వద్ద అల్లర్ల వీడియోలో రౌడీ షీటర్లు, పలు కేసుల్లో నిందితులు
- అందరినీ గుర్తించి కఠిన చర్యలు
- హెంమంత్రి అనిత

9

# కుప్పంలో రూ.45 కోట్లతో రిజర్వాయర్

- ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష
- ప్రతి ఇంటినీ ఆర్థికంగా బలోపేతం చేస్తాం...
- కుప్పం అభివృద్ధికి కొత్తఊపు తెస్తాం
- రూ.327 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు భూమిపూజ, శంకుస్థాపనలు
- నీరు... పరిశ్రమలు... ఉపాధి... సౌర విద్యుత్... స్వర్ణ కుప్పం దిశగా సీఎం ప్రణాళిక






కుప్పం, సెప్టెంబరు 21: నారావారిపల్లె తనకు జన్మనిస్తే... కుప్పం రాజకీయ జీవితాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పాన్ని మోడల్ నియోజకవర్గంగా, స్వర్ణ కుప్పంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళుతున్నామన్నారు. గడచిన రెండేళ్లలో రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కుప్పం నుంచే ఏ పని చేయాలన్నా నాంది పలుకుతామని స్పష్టం చేశారు. కుప్పంలో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.327 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం భూమిపూజ, శంకుస్థాపనలు చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పానికి నీటిని తీసుకువచ్చి 133 చెరువులను నింపగలిగామని ముఖ్యమంత్రి తెలిపారు. కుప్పం నియోజకవర్గంలోని 550కుపైగా చిన్న నీటిపారుదల చెరువులను లిఫ్ట్ ఇరిగేషన్, పైప్‌లైన్లతో అనుసంధానం చేయనున్నట్లు చెప్పారు. యామిగానిపల్లి, మనపల్లి ప్రాంతాల్లో రిజర్వాయర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు. బీరువానిపల్లి వద్ద హంద్రీనీవా సుజల ప్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా రూ.45 కోట్లతో రిజర్వాయర్ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా, సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. పశుదాణాకు ఇబ్బంది లేకుండా కూడా కార్యాచరణ చేపట్టామన్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని సీఎం తెలిపారు. కృష్ణా, గోదావరి నదులకు ఆశించిన స్థాయిలో నీరు రాకపోవడంతో నీటి లభ్యతపై ఒత్తిడి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు అధికంగా రసాయన ఎరువులు వినియోగించకుండా ప్రకృతి సేద్యం, ప్రత్యామ్నాయ పంటలు, సూక్ష్మ సాగునీటి విధానాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష అనే విధానంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. సేంద్రీయ ఎరువుల వినియోగం, బయోచార్ వంటి విధానాలతో భూమిలో సారం, తేమ పెంచడంతోపాటు జీవవైవిధ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షలమంది ప్రకృతి సేద్యం చేస్తున్నారని, ఈ సంఖ్యను మరింత పెంచాలన్నారు. పీఎండీఎస్ విధానం ద్వారా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, భూములను ఖాళీగా ఉంచకుండా సాగులోకి తీసుకురావాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే చిరుధాన్యాలతో పాటు పశుపోషణ, పౌల్ట్రీ, ఉద్యాన పంటలపై దృష్టి పెడితే రైతులు, మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు.

**ప్రతి ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్**

కుప్పాన్ని నెట్‌జీరో నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆస్పత్రులు, కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు సహా అన్ని భవనాలు నెట్‌జీరో దిశగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి.. ప్రతి ఇల్లూ విద్యుదుత్పత్తి కేంద్రంగా మారేలా చర్యలు చేపడతామని చెప్పారు. వ్యవసాయ ఫీడర్ల కోసం 15 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన పీఎం-కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. కుప్పంలో 8,904 బంగారు కుటుంబాలను గుర్తించి పీ-4 కార్యక్రమం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని సీఎం తెలిపారు. కుప్పాన్ని పేదరికం లేని నియోజకవర్గంగా మార్చడమే లక్ష్యమన్నారు. టీవీఎస్, అదానీ, మెగా తదితర సంస్థలు 8,900కుపైగా కుటుంబాలను దత్తత తీసుకుని వాటి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నాయని తెలిపారు. ప్రతి ఇంటినుంచి ఒక పారిశ్రామికవేత్త, ఒక స్టార్టప్ వ్యవస్థాపకుడు తయారవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కుప్పంలో ఇప్పటికే 32 పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, వాటి ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకే ఉద్యోగాలు లభించేలా నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్‌తోపాటు మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ ద్వారా కూడా నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలిపారు.

**కుప్పం అభివృద్ధికి భారీ ప్రణాళిక**

రెండు నెల క్రితం కుప్పంలో రూ.7,939 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశామని సీఎం గుర్తుచేశారు. తాజాగా కుప్పం మున్సిపాలిటీ పరిధిలో రూ.38 కోట్ల విలువైన ప్రభుత్వ పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. మరో రూ.289 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కూడా భూమిపూజ నిర్వహించినట్టు చెప్పారు. కుప్పంలో ఎక్కడా చెత్త కనిపించకుండా పారిశుధ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యమని సీఎం తెలిపారు. 82 ప్రాసెసింగ్ కేంద్రాల ద్వారా చెత్త నుంచి కంపోస్టు తయారు చేస్తున్నామని చెప్పారు. రూ.3.30 కోట్లతో నిర్మించిన సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్, మెటీరియల్ రికవరీ సెంటర్‌ను ప్రారంభించారు. రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. పది ఎకరాల విస్తీర్ణంలో రూ.2.70 కోట్లతో చేపట్టనున్న మల్లనూరు జూనియర్ కళాశాల పనులకు భూమిపూజ చేశారు. కుప్పం మార్కెట్ యార్డులో రూ.2.50 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో హైమాస్ట్ వీధి దీపాలు, పబ్లిక్ టాయిలెట్లు, అండర్‌గ్రౌండ్ యుటిలిటీ వ్యవస్థ, బీటీ, సీసీ రోడ్లు తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. స్థానిక ఉత్పత్తుల విక్రయానికి ఆధునిక రైతు బజార్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. హెరిటేజ్ గ్రానైట్ స్టోన్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.

**కుప్పం కనెక్టివిటీకి పెద్దపీట**

కుప్పం రైల్వే స్టేషన్‌లో దాదర్-పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్ రైలు నిలిచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆ సౌకర్యాన్ని కల్పించామని సీఎం వెల్లడించారు.

(తరువాయి 3లో..)



# గురువులపై దాడులు బరితెగింపే

- ఉపాధ్యాయులపై గొడ్డలి పార్టీ దాడులపై చర్యలు తీసుకుంటాం
- నియామక ప్రక్రియపై అభ్యంతరాలుంటే కోర్టులకు వెళ్లొచ్చు...
- డీఎస్సీ నియామకాలపై చర్చకు అసెంబ్లీకి వస్తే సాక్ష్యాలతో సమాధానమిస్తాం
- కుక్క తోక వంకర తీరులా గొడ్డలి పార్టీ వ్యవహారం
- కుప్పం బహిరంగ సభలో వైసీపీపై విరుచుకుపడ్డ ముఖ్యమంత్రి చంద్రబాబు



కుప్పం (చైతన్య రథం): డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై దాడులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా తప్పుపట్టారు. గురువులపై గొడ్డలి పార్టీ దాడులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డీఎస్సీ నియామకాలపై ఏమైనా అభ్యంతరాలుంటే ఆధారాలతో అసెంబ్లీకి వచ్చి చర్చించాలని, అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చన్నారు. అలాకాకుండా ఉపాధ్యాయులపై దాడులకు దిగడం ఏమిటని ప్రశ్నించారు. కుప్పంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు తమ ఉద్యోగాలు కష్టార్జితమని స్పష్టంగా చెబుతున్నారని సీఎం అన్నారు. స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులు తమపై చేస్తున్న ఆరోపణలను నిరసిస్తూ విజయవాడలో ఆందోళనకు దిగారని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి, పతకాలు సాధించి, నిబంధనల ప్రకారం ఉద్యోగాలు పొందిన వారినే ఇప్పుడు ఫేక్ అంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడటం మరింత దారుణమని సీఎం గర్హించారు. "గురువులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం... చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. మీడియా ముసుగులో కుప్పంలో వైసీపీ అనుకూల రిపోర్టర్ ఉపాధ్యాయుడిపై దాడి చేశారన్న అంశాన్ని ప్రస్తావిస్తూ... ఇలాంటి ఘటనలు ఎంతవరకు వెళ్లాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆర్మీలో పనిచేసిన వ్యక్తి క్రీడా ప్రతిభ ఆధారంగా టీచర్ ఉద్యోగం పొందితే అతనిపైనా దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమను ఫేక్ అంటూ అవమానించడాన్ని ప్రశ్నించినందుకు రౌడీలతో దాడులు చేయడం ఏమిటని ముఖ్యమంత్రి నిలదీశారు.

**డీఎస్సీకి ఇదే మా ట్రాక్ రికార్డు**

తన హయాంలో నిర్వహించిన డీఎస్సీ నియామకాల్లో అవినీతికి, ప్రశ్నపత్రాల లీకేజీలకు తావులేదని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎన్నో డీఎస్సీలు, ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహించామని, ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేశామని చెప్పారు. తన పాలనా కాలంలో 14సార్లు డీఎస్సీ నిర్వహించినట్టు తెలిపారు. చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా నియామకాలు చేపట్టడమే తమ ట్రాక్ రికార్డు అని అన్నారు. మెగా డీఎస్సీ -2025 నియామక ప్రక్రియను అడ్డుకునేందుకు 355 పిటిషన్లు దాఖలయ్యాయని, అయినప్పటికీ చట్టబద్ధంగా, పారదర్శకంగా నియామకాలు పూర్తి చేశామని సీఎం తెలిపారు. నియామకాలు పూర్తై ఏడాది గడిచిన తర్వాత ఇప్పుడు లేనిపోని ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాలు పొందినవారిని గత ప్రభుత్వం జారీ చేసిన సర్టిఫికెట్ల ఆధారంగా నియమించిన విషయాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. క్రీడల్లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు ఇచ్చింది గత ప్రభుత్వమేనని, ఆ సర్టిఫికెట్ల ఆధారంగా ఉద్యోగాలు పొందినవారిని ఇప్పుడు ఫేక్‌గా పేర్కొనడం విచిత్రంగా ఉందన్నారు.

**దుష్ప్రచారానికి టీచర్లే సమాధానం చెప్పారు**

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వస్తున్న ఆరోపణలకు ఉపాధ్యాయులే వివిధ ప్రాంతాల్లో స్పందించారని సీఎం తెలిపారు. కర్నూలు కొండారెడ్డి బురుజు, విజయవాడలో అంబేద్కర్ విగ్రహం, విశాఖ సముద్రతీరం వద్ద తమ ఉద్యోగాలు ప్రతిభ, కష్టార్జితమని ఉపాధ్యాయులు స్పష్టం చేశారని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే వచ్చిన ఆరోపణలకు సమాధానాలు ఇచ్చిందని, ఇద్దరు మహిళా అధికారులు కూడా ఈ అంశంపై వివరంగా స్పందించారని తెలిపారు. ఆరోపణలు చేసే వారికి వాస్తవాలు తెలుసుకోవాలంటే అసెంబ్లీకి రావాలని సూచించారు. సాక్ష్యాధారాలతో సమాధానం చెబుతాం.. వాస్తవాలతో వివరిస్తామని, ఆధారాలతో అబద్దాలాడే వారి బట్టలూడదీస్తామని సీఎం తీవ్రస్వరంతో హెచ్చరించారు. నియామక ప్రక్రియపై ఎవరికైనా అభ్యంతరాలుంటే చట్టపరమైన మార్గాలను అనుసరించవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కోర్టులను ఆశ్రయించే అవకాశం ఉన్నప్పుడు ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. చట్టబద్ధంగా జరిగిన ప్రక్రియపై అవసరమైతే కోర్టులకు వెళ్లొచ్చు.. కానీ దాడులేంటి? ఉపాధ్యాయులపై రౌడీలను ఎగదోయడమేంటి? డీఎస్సీ నియామకాలపై రాజకీయ రౌడీయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**రాజకీయ ముసుగులో రౌడీయిజాన్ని ఉపేక్షించం**

2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందని చంద్రబాబు గుర్తు చేశారు. అప్పటి పాలకులే రౌడీయిజానికి పాల్పడి, దౌర్జన్యాలకు దిగారని ఆరోపించారు. కుప్పం వచ్చిన సందర్భాల్లో తనను కూడా ఇబ్బందులకు గురిచేసేందుకు గొడ్డలి పార్టీ నేతలు ప్రయత్నించారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కూడా హింసాత్మక ధోరణులు కొనసాగిస్తున్నారని సీఎం ఆరోపించారు. రౌడీయిజం చేసే వారి తోక కత్తిరిస్తామని హెచ్చరించారు. విధ్వంసక చర్యలకు పాల్పడేవారిని ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ ముసుగులో రౌడీలు ఉండేందుకు వీల్లేదని స్పష్టం చేశారు. ఫ్లెక్సీలకు పొట్టేళ్లను బలి ఇచ్చి రక్తాభిషేకాలు చేయడంవంటి దారుణాలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో రాజకీయాలను హింస, దౌర్జన్యాలకు దూరంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతిని గతంలో స్మశానంగా అభివర్ణించినవారు ఇప్పుడు అది అభివృద్ధి చెందుతుండటాన్ని చూడలేక కుట్రలకు పాల్పడుతున్నారని సీఎం ఆరోపించారు. జే బ్రాండ్స్, ఏపీపీఎస్సీ వ్యవహారాలపై కూడా ధైర్యంగా సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో రాజకీయ ముసుగులో రౌడీయిజానికి తావులేదని, ఆ ప్రక్రియ కుప్పం నుంచే మొదలుకావాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని సీఎం ప్రజలను కోరారు. ప్రతి వార్డు, ప్రతి పంచాయతీలో కూటమి అభ్యర్థులే గెలవాలని ఆకాంక్షించారు. అదే అభివృద్ధికి సూచికగా నిలుస్తుందని సీఎం అన్నారు.

2వ పేజీ తరువాయి..

బెంగళూరు, చెన్నై, కేజీఎఫ్, కృష్ణగిరి ప్రాంతాలను అనుసంధానించేలా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోందన్నారు. కుప్పం-పొగురుపల్లి నుంచి బెంగళూరుకు ప్రత్యామ్నాయ రహదారి నిర్మిస్తున్నామని చెప్పారు. చిత్తూరు నుంచి కుప్పానికి బ్రాడ్‌గేజ్ రైలు మార్గం కల్పించాలని రైల్వే శాఖ మంత్రిని కోరినట్టు తెలిపారు. కుప్పంలో ఉత్పత్తయ్యే వస్తువులు కృష్ణపట్నం పోర్టుకు చేరేలా కనెక్టివిటీని మరింత పెంచుతున్నామని చెప్పారు. భవిష్యత్తులో కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటు చేసే దిశగా కూడా చర్యలు చేపడతామని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా పౌరుల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కుప్పంలో ఇప్పటికే వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి డిజిటల్ హెల్త్ రికార్డులు నమోదు చేసి చికిత్సలు అందిస్తున్నామని చెప్పారు. 13 పీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రుల ద్వారా 1.29 లక్షల మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది చివరినాటికి రాష్ట్రంలోని ఐదు కోట్లమంది ఆరోగ్యాన్ని పరిరక్షించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం తెలిపారు. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమం ద్వారా ఇల్లు, ఇంటి స్థలం అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కంగుందిలో దశాబ్దాలుగా పరిష్కారం కాని భూ సమస్యను పరిష్కరించి 320 మందికి పట్టాలు అందించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమం ద్వారా రాజముద్రతో కూడిన పట్టాలు జారీ చేస్తున్నామని చెప్పారు.

## కుప్పంలో రూ.45 కోట్లతో రిజర్వాయర్



**ప్రజలతో ముఖాముఖి...**

**అభివృద్ధిపై అభిప్రాయాలు**


కుప్పం పర్యటనలో ముఖ్యమంత్రి రైతులు, గృహిణులు, ఉద్యోగులు, యువత, వివిధ పథకాల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. హంద్రీనీవా కాలువ ద్వారా అందుతున్న నీటితో కలుగుతున్న ప్రయోజనాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పీ-4 కార్యక్రమం ద్వారా లభించిన ప్రయోజనాలపై లక్ష్మి అనే మహిళతో మాట్లాడారు. ఇటుకల బట్టీ ఏర్పాటు చేసుకునేందుకు సహకరించి తనను మహిళా పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దినందుకు సీఎంకు, టీవీఎస్ సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కుప్పంలోని ఓ పరిశ్రమలో ఉద్యోగం పొందిన సురేఖ అనే యువతిని ముఖ్యమంత్రి అభినందించారు. కుప్పం మెడికల్ కాలేజీ తన తండ్రి ప్రాణాలను కాపాడిందని యువ పారిశ్రామికవేత్త సుబ్రహ్మణ్యం తెలిపారు. కుప్పం అభివృద్ధిలో ప్రతి రోడ్డు, ప్రతి నీటి చుక్కలోనూ ముఖ్యమంత్రి కనిపిస్తున్నారని ఓ యువకుడు పేర్కొన్నారు. కుప్పంలో ఉత్పత్తయ్యే ఆర్గానిక్ ఉత్పత్తులను రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ విక్రయిస్తున్నట్టు మరో యువకుడు వివరించారు. హంద్రీనీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్‌లో నీటి ప్రవాహాన్ని లైవ్ వీడియో ద్వారా సభకు చూపించారు. కుప్పం అభివృద్ధిపై కడా నిర్వహించిన వీడియో కాంటెస్టులో విజేతలైన సుబ్రహ్మణ్యం, విక్కీలను సీఎం సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, కుప్పం స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబరులోగా 'బంగారు కుటుంబాలకు' భరోసా!

- **8,904 కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేలా చర్యలు**
- **సూపర్ సిక్స్ లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి**
- **సంజీవని దేశానికే మోడల్.. త్వరలో రాష్ట్రవ్యాప్త అమలు**
- **2028 నాటికి కార్బన్ న్యూట్రల్ కుప్పం: సీఎం చంద్రబాబు**



**పేదరికానికి ముగింపు.. ప్రతి కుటుంబానికీ భరోసా! కుప్పంలోని 8,904 'బంగారు కుటుంబాలను' ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపించేందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. 2026 డిసెంబరులోగా ప్రతి కుటుంబానికీ చేయూత అందించడంతో పాటు, సంక్షేమంతో ఆగకుండా ఉపాధి, నైపుణ్యాలు, వ్యాపార అవకాశాలు కల్పించి పేదరిక రహిత కుప్పం దిశగా అడుగులు వేస్తామని సీఎం స్పష్టం చేశారు.**



కుప్పం (చైతన్యరథం): పేదరికాన్ని కేవలం సంక్షేమ పథకాలతో రూపుమాపడమే కాదు, పేద కుటుంబాలను ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పం నియోజకవర్గంలో గుర్తించిన 8,904 బంగారు కుటుంబాలను 2026 డిసెంబరులోగా ఆర్థికంగా ఆదుకునేలా చర్యలు చేపడతామని ప్రకటించారు. పేద కుటుంబాల్లో శాశ్వతమైన మార్పు తీసుకురావడానికి మార్గదర్శులు పనిచేయాలని, ఆయా కుటుంబాల సామర్థ్యాలకు అనుగుణంగా చేయూత అందించాలని సూచించారు.

కుప్పం పర్యటనలో భాగంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు తదితర సూపర్ సిక్స్ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలు, కుటుంబాలకు కలుగుతున్న ఆర్థిక వెసులుబాటు, సాధికారతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎల్పీజీ కనెక్షన్లు, సోలార్ రూఫ్‌టాప్‌లు, సీసీ రోడ్లు, రహదారులు, నీటి సరఫరా, డ్రెయినేజీ తదితర మౌలిక వసతులపై కూడా స్థానికులతో మాట్లాడారు. యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో ముచ్చటించిన సీఎం.. సంజీవని సేవలు పొందుతున్న వారిని స్వయంగా అడిగి పథకం అమలు తీరును తెలుసుకున్నారు.

### పేదల జీవితాల్లో వెలుగుల కోసమే సూపర్ సిక్స్

ప్రతి పేద కుటుంబానికీ అండగా నిలవాలన్న లక్ష్యంతోనే సూపర్ సిక్స్ పథకాలను ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉద్దేశంతో సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని చెప్పారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, 'ఇంటికో వ్యాపారవేత్త'గా మహిళలను తీర్చిదిద్దేందుకు అవసరమైన చేయూత అందిస్తామని తెలిపారు. యువత నైపుణ్యాలు సాధించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

### రైతు ఆదాయమే లక్ష్యం

అనంతరం కుప్పం రైతులతో సమావేశమైన ముఖ్యమంత్రి.. వ్యవసాయం, ఉద్యాన, సెరీకల్చర్, పశుసంవర్ధక రంగాల్లో సుస్థిర అభివృద్ధి విధానాలపై చర్చించారు. భూసారం, భూమిలో తేమ శాతాన్ని పెంచేందుకు బయోచార్ వంటి విధానాలను అనుసరించాలని సూచించారు. వ్యవసాయ వ్యర్థాలను భూసారాన్ని పెంచేందుకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల దాణాకు కొరత లేకుండా వీబీజీ రామ్‌జీ పథకం ద్వారా చర్యలు చేపడతామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి లభ్యత, సాగుపై ముందస్తు ప్రణాళిక అవసరమని సీఎం పేర్కొన్నారు. సాగు వ్యయాన్ని తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. కుప్పంలో ఫ్లోరికల్చర్ ద్వారా ఆదాయం ఆర్జిస్తున్న రైతులు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు.

### 'సంజీవని' ఇక రాష్ట్రవ్యాప్తం

కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన సంజీవని ఆరోగ్య కార్యక్రమం దేశానికే మోడల్‌గా మారుతోందని చంద్రబాబు అన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. డిజిటల్ హెల్త్ రికార్డుల ద్వారా ప్రతి పౌరుడి ఆరోగ్య ప్రొఫైల్‌ను రూపొందిస్తున్నామని చెప్పారు. కుప్పం పైలట్ తర్వాత సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే ప్రక్రియకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టింది.

### 2028 నాటికి 'నెట్‌జీరో కుప్పం'


కుప్పాన్ని 2028 నాటికి కార్బన్ న్యూట్రల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు. ఇంధనం, నీరు, వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వ్యర్థాలను సంపదగా మార్చి నెట్‌జీరో కుప్పం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి ప్రతి ఇంటిపైనా సౌర విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.

వ్యర్థాలను కాంపోస్టుగా మార్చి వ్యవసాయానికి వినియోగించేలా చూడాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలుగా మార్చేందుకు చెక్‌డ్యామ్‌లు, ఇతర నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలని చెప్పారు. కుప్పంలో 75-80 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా ప్లాంటేషన్, స్ట్రీట్‌లైటింగ్ చేపట్టాలని సూచించారు. జల్‌జీవన్ మిషన్ పనుల్లో భాగంగా కొత్త రోడ్లు వేసే ముందే పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

### టూరిజం హబ్‌గా కుప్పం

కుప్పాన్ని మంచి టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాక్ క్లైంబింగ్, బైకింగ్‌వంటి సాహస క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి, పర్యావరణ పరిరక్షణను సమన్వయం చేస్తూ కుప్పాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. 'స్వచ్ఛమైన కుప్పం.. ఆరోగ్యవంతమైన కుప్పం"గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.














చైతన్యరథం



# ఆధునిక హంగులతో రైతు బజార్

- **రూ.2 కోట్లతో కుప్పం బైపాస్ వద్ద నిర్మాణం**
- **ఆరు నెలల్లో రైతులు, ప్రజలకు అందుబాటులోకి.. కోల్డ్‌స్టోరేజీ, సోలార్ సదుపాయాలు**
- **బహుళ అంతస్తుల భవనంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు సూచన**

కుప్పం (చైతన్య రథం): రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రజలకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కుప్పంలో ఆధునిక రైతు బజార్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కుప్పం బైపాస్ వద్ద రూ.2 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రైతుబజార్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు. రైతులు, ప్రజలకు ఆరు నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్న ఈ రైతు బజార్‌ను బహుళ అంతస్తుల భవనంగా నిర్మించి, కూరగాయల దుకాణాలతోపాటు ఇతర అవసరమైన దుకాణాల ఏర్పాటుకు వీలుగా ఉండేలా చూడాలని సీఎం సూచించారు.



రైతు బజార్ నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి పరిశీలించి పలు సూచనలు చేశారు. రైతుల ఉత్పత్తుల నిల్వకు కోల్డ్‌స్టోరేజీ, వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతు బజార్‌తోపాటు కోల్డ్‌స్టోరేజీకి అవసరమైన విద్యుత్‌ను సౌర విద్యుత్ ద్వారా సమకూర్చుకునేలా నిర్మాణ ప్రణాళిక ఉండాలని స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవనం, సదుపాయాలను రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చేపడుతున్న రైతు బజార్ల నిర్మాణాలను వచ్చే ఏడాది మార్చినాటికి పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రైతులకు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునే అవకాశం కల్పించడంతో పాటు వినియోగదారులకు తాజా ఉత్పత్తులు అందేలా రైతు బజార్లను సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం సూచించారు.

### ప్రకృతి సేద్యానికి ప్రోత్సాహం

అనంతరం ప్రకృతి సేద్యం చేస్తున్న మహిళా రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖిగా మాట్లాడారు. ఎంతమంది రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారు, ఎన్ని ఎకరాల్లో సాగు చేపడుతున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుప్పం నియోజకవర్గంలో 24 వేల మంది రైతులు 28 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రకృతి సేద్యంపై రైతుల్లో మరింత అవగాహన పెంచేందుకు ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. ప్రకృతి సేద్యం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించడంతోపాటు నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రయోజనం కలిగేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.






# కుప్పంలో పెట్టుబడుల జోరు

- వివిధ సంస్థలతో కడా కీలక ఒప్పందాలు
- రూ.572 కోట్లకు పైగా పెట్టుబడులు.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు
- 'మన రోవర్' మొబైల్ యాప్ విడుదల చేసిన సీఎం చంద్రబాబు




కుప్పం (చైతన్య రథం): కుప్పాన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడా) వివిధ సంస్థలతో పలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. హెర్బల్ ఉత్పత్తులు, బొటానికల్ ఎక్స్‌ట్రాక్ట్స్, ఫ్రోజెన్ ఫుడ్స్, ఐస్‌క్రీమ్, హెల్త్‌కేర్ ఉత్పత్తుల తయారీతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు ఈ ఒప్పందాలు కుదిరాయి. మొత్తం రూ.572 కోట్లకుపైగా పెట్టుబడులతో చేపట్టనున్న ప్రాజెక్టులు కుప్పంలో ఉపాధి, పారిశ్రామిక అవకాశాలకు ఊతమివ్వనున్నాయి. కుప్పంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీతో కడా ఒప్పందం చేసుకుంది. స్థానిక యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేయడం ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశంగా ఉంటుంది.

**పరిశ్రమలకు భారీ పెట్టుబడులు**

కింబర్లైట్ కెమికల్స్ లిమిటెడ్ సంస్థ కుప్పంలో రూ.90 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు కడాతో ఒప్పందం కుదుర్చుకుంది. న్యూట్రలా జెనికా సంస్థ రూ.250 కోట్ల పెట్టుబడితో హెర్బల్ ఉత్పత్తుల తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 700 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. బొటానికల్ ఎక్స్‌ట్రాక్ట్స్ ప్రాజెక్టు కోసం పయనీర్ ఎక్స్‌ట్రాక్ట్స్ లిమిటెడ్ రూ.67 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిపి 8,250 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

**ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఊతం**

కుప్పంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఎంగమ్ డైరీ ఫుడ్స్ రూ.150 కోట్ల పెట్టుబడితో ఫ్రోజెన్ ఫుడ్స్, ఐస్‌క్రీమ్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 1,400 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు సంస్థ వెల్లడించింది. అదేవిధంగా ఆరోగ్య సంబంధిత ఉత్పత్తుల తయారీ కోసం ప్లాంటేస్ హెల్త్ కేర్ రూ.25 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేసేందుకు కాడాతో ఒప్పందం చేసుకుంది. స్థానికంగా లభించే వనరులు, యువత నైపుణ్యాలను వినియోగించుకుంటూ కుప్పంలో కొత్త పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

**'మన రోవర్' మొబైల్ యాప్ విడుదల**

ఈ సందర్భంగా సెర్ప్‌తో కలిసి రూపొందించిన 'మన రోవర్' మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు, స్వయం సహాయక సంఘాలు, వివిధ వర్గాలకు ప్రభుత్వ సేవలు, అవకాశాలను మరింత సులభంగా చేరువ చేయడంలో డిజిటల్ వేదికలు కీలకంగా మారుతున్న నేపథ్యంలో ఈ యాప్‌ను రూపొందించారు. పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సమన్వయం చేస్తూ కుప్పాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోంది.
















# అభ్యుదయ భావాల
# అడుగుజాడ గురజాడ


'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అని చాటిన నవయుగ వైతాళికుడు, మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద ఘన నివాళి అర్పిస్తున్న విద్య, ఐటి మంత్రి నారా లోకేష్.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి

అమరావతి (చైతన్య రథం): తెలుగు సాహిత్యంలో అభ్యుదయ భావాలకు, సామాజిక సంస్కరణకు బలమైన పునాదులు వేసిన మహనీయుడు గురజాడ అప్పారావు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. గురజాడ జయంతి సందర్భంగా ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. 'మూఢాచారాలు, బాల్యవివాహాలు, కన్యాశుల్కం వంటి సామాజిక దురాచారాలను తన రచనల ద్వారా ప్రశ్నించి, మానవతా విలువలు, సమానత్వం, స్త్రీ గౌరవం కోసం ఉద్యమించిన గొప్ప సంస్కర్త. గురజాడ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సాహితీ సేవలను, ఆశయాలను స్మరించుకుంటూ ఘన నివాళి అర్పిస్తున్నాను. గురజాడ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉంది. "దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అని చాటిన గురజాడ బాటలో నడుద్దాం. సమాజ ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం మన వంతు కృషి చేయడమే గురజాడకు మనం అందించే నిజమైన నివాళి' అని పేర్కొన్నారు.

### సామాజిక చైతన్యమే లక్ష్యంగా గురజాడ: మంత్రి లోకేష్

సామాజిక చైతన్యమే లక్ష్యంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే వాడుక భాషలో సాహిత్య సృజన చేసిన మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా విద్యా మంత్రి నారా లోకేష్ ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "స్వాతంత్ర్యానికి పూర్వమే బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ, స్త్రీ విద్యను ప్రోత్సహించిన అభ్యుదయ శిఖరం గురజాడ. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అంటూ దేశభక్తిని, మానవశక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన మహాకవి జయంతిని కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా జరపడం.. చాలా సంతోషంగా ఉంది. గురజాడ వారసులకు అందించే గౌరవ పారితోషికం గత ప్రభుత్వంలో నిలిచిపోయిన విషయం తెలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాను. గురజాడ వారసులకు వెంటనే గౌరవ వేతనం పునరుద్ధరించడమే కాకుండా, ఆగిపోయినప్పుడు ఉన్న 20వేల పారితోషికాన్ని 30 వేలకు పెంచారు. తెలుగు జాతి వెలుగు గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా కూటమి ప్రభుత్వం సగౌరవంగా ఆ మహోన్నతమూర్తిని స్మరించుకుంటోంది" అని పేర్కొన్నారు.

## మిత్రుడి వర్ధంతికి ముఖ్యమంత్రి నివాళి



అమరావతి (చైతన్య రథం): బాల్య మిత్రుడు, మంత్రిగా, ఎంపీగా ప్రజలకు విశేష సేవలందించిన తెలుగుదేశం నేత, సినీ నాటక కళాకారుడు, దర్శకుడు నారమల్లి శివప్రసాద్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "ప్రజాసేవపట్ల ఆయన అంకితభావం, కళారంగంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ నా హృదయంలో నిలిచిపోతాయి" అని పేర్కొన్నారు.

## నేడు 'అనంత'కు లోకేష్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ మంగళవారం అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8.15కు రాప్తాడు నియోజకవర్గంలోని పుట్టపర్తి ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. 10.15 - 11.50 మధ్య అనంతపురం జిల్లా రాప్తాడులో స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాలను ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 12.45 -03.15 మధ్య రాప్తాడు పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికనుంచి రాప్తాడు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో పాల్గొంటారు.

## జగన్ నేర మనస్తత్వానికి
# గురువులపై దాడి ఘటనే రుజువు

### విద్యా మంత్రి నారా లోకేష్ ఆగ్రహం



అమరావతి (చైతన్య రథం): దైవంలా భావించే గురువులను గౌరవించాల్సిన సంస్కృతిని విస్మరించి.. వైసీపీ వికృత బ్యాచ్‌లతో దాడులకు దిగిన ఘటన.. జగన్ నేర మనస్తత్వాన్ని మరోసారి బయటపెట్టిందని విద్యా, ఐటీ మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ ఘటనపై ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "అందరూ దైవంలా భావించే గురువులను వైన్ షాపులకు కాపలా పెట్టిన జగన్.. ఉపాధ్యాయులను గౌరవిస్తారని అనుకోవడం మన భ్రమ. అత్యుత్తమ ఆటతీరుతో మన రాష్ట్రం, మన దేశం సత్తా ప్రపంచానికి చాటిన క్రీడాకారులను స్పోర్ట్స్ కోటాలో అవకతవకలంటూ ఫేక్ ఆరోపణలు చేసినప్పుడే జగన్ దుర్బుద్ధి బయటపడింది. జగన్ ఫేక్ ముఠా తప్పుడు నిందలతో అవమానాలు పాలైన స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లు తమకు న్యాయం చేయాలంటూ శాప్ కార్యాలయం వద్ద అధికారులను కలిశారు. క్రీడలతో మన దేశ పతాకాన్ని రెపరెపలాడించి, ప్రతిభతో టీచర్ ఉద్యోగం సాధించిన స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైసీపీ ఫ్యాక్షన్ ముఠా శాప్ కార్యాలయం వద్ద దాడికి దిగింది. రౌడీ షీటర్లు, గంజాయి- బ్లేడ్ బ్యాచులను టీచర్లపైకి ఉసిగొల్పడం జగన్ నేర మనస్తత్వాన్ని బయటపెట్టింది. పూజించాల్సిన గురువులపై రాడ్లు, కర్రలతో దాడి చేసిన జగన్ క్రిమినల్ గ్యాంగులను వదిలే ప్రసక్తి లేదు. టీచర్లపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ స్కూళ్లు, టీచర్ల జోలికి వైసీపీ రావడం మానుకోవాలి. వైసీపీ ప్రేరేపిత రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచుల పనిపడతాం" అని మంత్రి లోకేష్ హెచ్చరించారు.











కుప్పం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. రూ.3.3 కోట్ల వ్యయంతో నిర్మించిన సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్, మెటీరియల్ రికవరీ సెంటర్ ప్రారంభించారు. 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.7 కోట్లతో చేపట్టనున్న మల్లనూర్ జూనియర్ కాలేజి పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. వ్యవసాయ ఫీడర్ల కోసం 15 మెగావాట్ల పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







కుప్పంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన జిల్లా నేతలు, అధికారులు.







# కుప్పం అభివృద్ధిలో మరో ముందడుగు

**దాదర్-పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్ అదనపు హాల్ట్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

కుప్పం (చైతన్య రథం): కుప్పం అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. కుప్పం రైల్వే స్టేషన్‌లో దాదర్–పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్ (రైలు నెం.11005)కు అదనపు హాల్ట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైలుకు పచ్చజెండా ఊపి కొత్త హాల్ట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులతో ముఖ్యమంత్రి మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు ప్రయాణికులు, స్థానికులు తమకు సంబంధించిన విజ్ఞప్తులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కుప్పం ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉన్న అదనపు రైలు హాల్ట్ అందుబాటులోకి రావడంతో ప్రయాణికులకు మెరుగైన రైలు కనెక్టివిటీ లభించనుంది. కుప్పం ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా రైల్వే సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. అదనపు హాల్ట్ ద్వారా కుప్పం ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.



# ఎవరినీ వదిలేది లేదు

- శాప్ కార్యాలయం వద్ద అల్లర్ల వీడియోలో రౌడీ షీటర్లు, పలు కేసుల్లో నిందితులు
- అందరినీ గుర్తించి కఠిన చర్యలు
- హెంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి (చైతన్యరథం): శాప్ కార్యాలయం వద్ద అల్లర్లకు పాల్పడినవారిలో ఒక్కరిని కూడా వదిలిపెట్టేది లేదని రాష్ట్ర హెంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద సోమవారం స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై దాడి ఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. డీఎస్సీపై ఫిర్యాదు చేసేందుకు శాప్ కార్యాలయానికి వచ్చినవారిలో విద్యపై అవగాహన ఉన్నవారు ఒక్కరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. ఏనాడైనా పరీక్ష రాసిన ముఖాలేనా అవి.. డీఎస్సీపై మాట్లాడే అర్హత వారికి ఉందా అని ఎద్దేవా చేశారు. శాప్ కార్యాలయంలోకి వచ్చి అధికారులతో మాట్లాడే ధైర్యం లేక గేటు బయటే కూర్చుని అల్లర్లకు పాల్పడ్డారన్నారు. శాప్ కార్యాలయం వద్దకు వచ్చినవారి వీడియోలన్నీ పరిశీలించాం. వీడియోల్లో ఉన్నవారిలో రౌడీషీటర్లు, వివిధ కేసుల్లో నిందితులు, అనుమానితులు ఉన్నారు. శాప్ కార్యాలయం వద్ద అల్లర్లకు పాల్పడిన వారిని ఎవరినీ వదిలిపెట్టం. అందరిపైనా కేసులు నమోదు చేసి చట్టం ముందు నిలబెడతాం. లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకే డీఎస్సీపై వైఎస్సార్‌సీపీ రాద్ధాంతం చేస్తోంది. ఉపాధ్యాయులపై దాడులు చేయడం, రౌడీయిజం, దౌర్జన్యానికి పాల్పడటమే గొడ్డలి పార్టీ రాజకీయమా? చదువు పట్ల, చదువు చెప్పే ఉపాధ్యాయుల పట్ల జగన్‌కు కనీస గౌరవం కూడా లేదు. డీఎస్సీ ప్రక్రియ పారదర్శకంగా ఉందని కోర్టు స్పష్టం చేసినా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదో తరగతి ప్రశ్నపత్రం లీక్ చేసిన వ్యక్తికి టీచర్ ఉద్యోగం కోసం ఎంత కష్టపడాలో ఎలా తెలుస్తుంది? మంత్రి లోకేష్‌ను లక్ష్యంగా చేసుకుని ఒకే అబద్ధాన్ని పదేపదే ప్రచారం చేస్తున్నారు. టీచర్లంటే లిక్కర్ స్కామ్‌లు, గూండాయిజం, రౌడీయిజం చేసేవారు కాదు. భావితరాలకు మార్గదర్శకులైన ఉపాధ్యాయులపై దాడులు చేయడం హేయం. ఉపాధ్యాయులపై దాడులు చేసేవారికి ప్రజాస్వామ్యంలో చోటు ఉండబోదని మంత్రి అనిత స్పష్టం చేశారు.

# వైసీపీ అసలు నైజం బయటపడింది

- ఆధారాలుంటే బయటపెట్టాలి.. టీచర్లపై దాడులెందుకు
- బాధ్యులపై చట్టప్రకారం చర్యలు
- మంత్రి వాసంశెట్టి సుభాష్



అమరావతి (చైతన్యరథం): గురువులపై దాడులతో వైసీపీ అసలు నైజం బయటపడిందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద సోమవారం స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై దాడి ఘటనపై ఆయన స్పందిస్తూ ఉద్యోగాలు సాధించిన టీచర్లను 'ఫేక్' అంటూ అవమానించడం వైసీపీ దిగజారుడుతనం అన్నారు. ఆధారాలుంటే బయటపెట్టాలి.. దాడులతో భయపెట్టడం కాదు. డీఎస్సీపై వైసీపీ ఆరోపణలకు వాస్తవాలతో సమాధానం చెబుతాం. టీచర్లు ప్రశ్నిస్తే వైసీపీ దాడులకు దిగడం దారుణం. గురువుల ఆత్మగౌరవంతో రాజకీయాలు చేయొద్దు. నియామకాలను అడ్డుకునే ప్రయత్నాలు విఫలమవడంతో వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. అభ్యంతరాలుంటే కోర్టుకు వెళ్లాలి.. రౌడీయిజం ఎందుకు? వైసీపీ బెదిరింపులకు ఉపాధ్యాయులు భయపడాల్సిన అవసరం లేదు. గురువుల భద్రత, గౌరవం విషయంలో ప్రభుత్వం రాజీపడదు. దాడులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవు. అసత్య ప్రచారంతో నిజాన్ని దాచలేరు..వాస్తవాలు ప్రజల ముందు పెడతామని మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు.

# ఉపాధ్యాయులపై దాడులు వైసీపీ అరాచకానికి పరాకాష్ట

- డీఎస్సీపై ఆరోపణలు తప్ప ఆధారాలు చూపలేకపోతున్నారు
- మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): అధికారంలో ఉన్న ఐదేళ్లు మెగా డీఎస్సీ పేరుతో యువతను దగా చేసిన జగన్ రెడ్డి.. ఇప్పుడు ఉపాధ్యాయులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడడం దుర్మార్గమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రికొల్లు రవీంద్ర మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా పూర్తి చేసింది. అలాంటి డీఎస్సీపై వైసీపీ నాయకులు లేనిపోని ఆరోపణలుచేస్తూ, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ దాడులకు తెగ బడుతున్నారు. శాప్ కార్యాలయం ముట్టడి పేరుతో ఉపాధ్యాయులపై రాళ్లు, రాడ్లు, వాటర్ బాటిల్లతో దాడికి తెగబడ్డారు. శాప్ కార్యాలయంపై మూకుమ్మడి దాడికి తెగబడి వైసీపీ నాయకుల పైశాచికత్వాన్ని చాటుకున్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తూ.. వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలకు సిద్ధమయ్యేలా ప్రోత్సహిస్తుంటే.. జగన్‌రెడ్డి మాత్రం క్రీడాకారుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. జగన్‌రెడ్డి ఇప్పటికైనా డీఎస్సీపై అభాండాలు, ఆరోపణలుచేయడం మాను కోవాలి. అలా కాకుండా.. ఉపాధ్యాయుల ఆత్మగౌరవంతో ఆడుకుంటాం, దాడులు చేస్తామంటే తగిన చర్యలు తప్పవని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# టీచర్లపై దాడి.. ప్రభుత్వం సీరియస్!

- నిందితులను గుర్తించి కఠిన చర్యలు
- పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలు
- పథకం ప్రకారమే వైసీపీ మూకలు దాడికి పాల్పడ్డారంటున్న పోలీసులు

అమరావతి (చైతన్యరథం): విజయవాడలో డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై జరిగిన దాడి ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. దాడి చేసిన వారిని గుర్తించి ఎవరినీ వదిలి పెట్టవద్దని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించింది.

దాడి ఘటనలో పాల్గొన్న వైసీపీ నేతలు, రౌడీ షీటర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. సీసీటీవీ, వీడియో ఫుటేజ్‌లను పరిశీలించి దాడిలో పాల్గొన్న వారిని గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. దాడిలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకోవాలని విజయవాడ పోలీస్ కమిషనర్‌ను ఉన్నతాధికారులు ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూంలో వీడియో ఫుటేజ్‌ను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ దాడికి సంబంధించి మొత్తం మూడు లేదా నాలుగు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మూకుమ్మడి దాడులు, నిబంధనల ఉల్లంఘన, పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడం వంటి అంశాలపై కేసులు నమోదు చేయనున్నారు. మాచవరం, సూర్యారావుపేట, కృష్ణలంక పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసుల నమోదు చేయాలని ఆదేశించింది.

ర్యాలీ, ఘర్షణల్లో పాల్గొన్నట్లు గుర్తించిన రౌడీషీటర్లను వెంటనే అదుపులోకి తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. మచిలీపట్నం, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి నగరాల నుంచి కొంతమంది రౌడీషీటర్లు ఘటనలో పాల్గొన్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు అధికారులు చెబుతున్నారు.

ఇప్పటికే కొంతమంది రౌడీషీటర్లను పోలీసు అధికారులు గుర్తించినట్లు సమాచారం. వైసీపీ గ్యాంగ్‌లు కర్రలు, రాడ్లు, కోడిగుడ్లు, రాళ్లు తీసుకురావడం వెనుక పక్కా ప్లాన్ ఉందని పోలీస్ అధికారులు ప్రాథమిక అవగాహనకు వచ్చారు.

# టీచర్లపై దాడులను.. ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది

- బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి (చైతన్యరథం): ఉపాధ్యాయులపై వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడిన ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పే గురువులపై రౌడీ మూకలతో దాడులు చేయించడం దారుణమని, ఈ చర్యను ఏమాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారం ఉన్నా.. లేకపోయినా దాడుల సంస్కృతిని వైసీపీ వీడటం లేదని విమర్శించారు. ఎన్నో సవాళ్లను అధిగమించి కూటమి ప్రభుత్వం డీఎస్సీ ఉద్యోగాల భర్తీ చేపట్టడాన్ని వైసీపీ ఓర్వలేకనే ఉపాధ్యాయులపై దాడులకు దిగుతోందని ఆరోపించారు. ఉపాధ్యాయులంటే జగన్‌కు గిట్టదు కాబట్టే గతంలో వారిని మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టారని, ఇప్పుడు అదే గురువులపై దాడులు చేయిస్తున్నారని గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు.

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోం

- మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ
- మచిలీపట్నంలో డ్రైనేజీ సమస్యను దగ్గరుండి పరిష్కరించిన మంత్రి
- మౌలిక సదుపాయాల ఫిర్యాదులకు 24 గంటల్లోనే పరిష్కారం చూపాలని ఆదేశం



మచిలీపట్నం (చైతన్యరథం): తాగు నీరు, సాగు నీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం తోటవారితుళ్ల సెంటర్ వద్ద రోడ్డుపై మురుగు ప్రవహిస్తోందని ప్రజలు ఫిర్యాదు చేయడంతో సోమవారం మంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. పార పట్టి మురుగు కాలువల్లోని పూడిక తొలగించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎలాంటి సమస్యపై ఫిర్యాదు వచ్చినా.. 24 గంటల్లోనే సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారు. మౌలిక సదుపాయాల ఊసే లేకుండా చేశారు. కానీ నేడు అలాంటి పరిస్థితికి ఆస్కారం లేదు. ఎక్కడ సమస్య ఉందని ఫిర్యాదు వచ్చినా.. తక్షణమే పరిష్కరించాలి. ఎవరైనా అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు గుర్తిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. అధికారులైనా, ప్రజాప్రతినిధులైనా ప్రజల కోసమే పని చేస్తున్నామని, వారికి మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిందేనని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

చైతన్యరథం

# గురువులపై గొడ్డలిపార్టీ దాడి

- విజయవాడలో బరితెగించిన వైసీపీ మూకలు
- శాప్ కార్యాలయం వద్ద గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్ల స్వైరవిహారం
- తమపై చేసిన ఆరోపణలు తప్పని ఆధారాలు చూపేందుకు వచ్చిన ఉపాధ్యాయులు
- వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన స్పోర్ట్స్ కోటా టీచర్లపై రాడ్లు, కర్రలతో సైకో పార్టీ రౌడీల దాడులు
- వైసీపీ పెయిడ్ ముఠాలతో పక్కా ప్రణాళికతో బీభత్సకాండ



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ మూకల స్వైర విహారంతో విజయవాడలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) కార్యాలయం ప్రాంగణం రణరంగాన్ని తలపించింది. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రామాణికంగా, పారదర్శకంగా చేపట్టిన మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద అర్హత సాధించిన ఉపాధ్యాయులపై వైసీపీ గూండాలు భౌతిక దాడులకు తెగబడటం కలకలం రేపుతోంది. క్రీడల్లో ప్రతిభ చూపి, దేశం-రాష్ట్రం గర్వించేలా పథకాలు సాధించి, చట్టబద్ధంగా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన సామాన్య కుటుంబాల యువతపై మద్యం, గంజాయి మత్తులోని వైసీపీ మూకలు భౌతిక దాడులకు దిగటం ఆ పార్టీ అహంకారపూరిత, విధ్వంసకర రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం.

గత కొద్దిరోజులుగా స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయుల నియామకాలపై నిరాధారమైన, ఫేక్ ఆరోపణలు చేస్తూ వైసీపీ రాజకీయం చేస్తోంది. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు ఈ ఆరోపణలకు ఖండిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ సర్టిఫికెట్లు నిజమైనవేనని నిరూపించి, దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని క్రీడాశాఖ మంత్రికి, శాప్ ఛైర్మన్, ఎండీలకు వినతి పత్రాలు సమర్పించేందుకు స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులు సోమవారం శాప్ కార్యాలయానికి తరలివచ్చారు.

విజయవాడలో స్పోర్ట్స్ కోటా టీచర్లు ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం పెట్టి, తమ సర్టిఫికెట్లు, ఆడిన క్రీడల ఆధారాలు, సాధించిన టెట్ స్కోర్లు ప్రపంచం ముందుకు తెచ్చి తుగ్లక్ మార్క్ ఫేక్ ప్రచారాన్ని బహిరంగంగా ఎండగట్టారు. ఈ దెబ్బతో బెంగళూరు ప్యాలెస్ గోడల మధ్య సైకో జగన్‌కు దిమ్మతిరిగి పిచ్చెక్కిపోయింది. టీచర్లు అన్ని ఆధారాలతో వినతిపత్రం ఇచ్చేందుకు శాప్ కార్యాలయానికి వస్తున్నారని తెలిసేసరికి వణికిపోతూ విచక్షణ కోల్పోయాడు. వెంటనే తన రౌడీ నాయకులు దేవినేని అవినాష్, మల్లాది విష్ణు, జోగి రమేష్‌లకు ఆదేశాలు పంపాడు. దీంతో చేతుల్లో రాడ్లు, అట్టపెట్టెల్లో గుడ్లు, రాళ్లతో రౌడీ రాక్షసులు శాప్ ఆఫీస్ మీద పడ్డారు. అక్షరాలు నేర్పించే ఉపాధ్యాయులపై గూండాల్లా విరుచుకుపడి రక్తం చిందించారు. శాప్ కార్యాలయం వద్ద వీరంగం సృష్టించాయి. కార్యాలయంలో విధుల్లో ఉన్న ఉద్యోగులు, వినతి పత్రాలు ఇచ్చేందుకు వచ్చిన ఉపాధ్యాయులపైకి దూసుకెళ్తూ తీవ్ర అసభ్య పదజాలంతో బూతులు అందుకున్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులను సైతం లెక్కచేయకుండా దౌర్జన్యాలకు, భౌతిక దాడులకు తెగబడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడం చూస్తే, వారి ఉద్దేశం సమస్యల పరిష్కారం కాదని, శాంతిభద్రతల సమస్యను సృష్టించి రాజకీయ మైలేజ్ పొందడమేనని స్పష్టమైంది. ఈ దౌర్జన్య కాండపై ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, పోలీసు యంత్రాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.

ఇరువర్గాల మధ్య పోటాపోటీ నినాదాల నేపథ్యంలో పోలీసులు శాప్ కార్యాలయం ప్రధాన గేటుకు తాళం వేసి,లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించిన వైసీపీ కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈక్రమంలో పోలీసులతో వైసీపీ నేతలు వాగ్వాదానికి దిగారు. మరోవైపు తమ స్పోర్ట్స్, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లను ఎవరైనా పరిశీలించుకోవచ్చంటూ టీచర్లు మైక్ ద్వారా సవాల్ చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగింది.

'మాకే సవాల్ చేస్తారా?' అంటూ వైసీపీ కార్యకర్తలు అభ్యర్థుల వైపు దూసుకెళ్లారు. అడ్డుకున్న పోలీసులనూ తోసేశారు.మామీదే కంప్లైంట్ ఇస్తారా? మిమ్మల్ని రప్పా రప్పా నరికేస్తాం.. అంటూ తొడకొట్టి, మీసం మెలేసి వైకాపా చిల్లర గంజాయి బ్యాచ్ రౌడీయిజం చేస్తుంటే విద్యావ్యవస్థే నివ్వెరపోయింది. అడ్డుకోబోయినశాప్ డైరెక్టర్‌ను సైతం వదలకుండా భౌతిక దాడులకు దిగడం హేయం, అమానుషం. అంతటితో ఆగక... జరిగిన దౌర్జన్యాన్ని కప్పిపుచ్చుకుంటూ, దాడులకు పాల్పడినవారే ఏదో ప్రజాపోరాటం చేస్తున్నట్టు సొంత సాక్షి మీడియాలో తప్పుడు స్క్రోలింగ్‌లు వేయించుకోవడం పైశాచికత్వానికి పరాకాష్ట. తప్పు చేసి, తలలు పగలగొట్టి, మళ్లీ దాన్నే నిరసనగా చిత్రీకరించే వైఖరి ప్రజల కళ్లకు గంతలు కట్టడమే. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో ఓ ఉపాధ్యాయుడి తలకు గాయం కావడంతో ఆస్పత్రికి తరలించారు. తమ ప్రతిభతోనే ఉద్యోగాలు సాధించామని, తమను అవమానించడం బాధ కలిగిస్తోందని స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

నిరుద్యోగులు, డీఎస్సీ అభ్యర్థుల హక్కుల కోసం పోరాడుతున్నామంటూ చెప్పుకొచ్చిన వైసీపీ గుంపులో ఒక్కరంటే ఒక్క డీఎస్సీ అభ్యర్థి కానీ, అసలైన విద్యార్థి కానీ లేరు. నిరుద్యోగ యువతకు బదులుగా వయసు పైబడిన వ్యక్తులు, రౌడీ షీటర్లు శాప్ కార్యాలయాన్ని చుట్టుముట్టి రచ్చ చేయడం స్థానికులను విస్మయానికి గురిచేసింది. నిరుద్యోగుల ఆక్రోశం ముసుగులో పెయిడ్ కిరాయి బ్యాచ్ మాత్రమే ఈ తంతు అంతా నడిపించిందన్న చేదు నిజం సాక్ష్యాధారాలతో బహిర్గతమైంది. జగన్మోహన్ రెడ్డి గన్నవరం ఎయిర్‌పోర్టుకు వచ్చినప్పుడు, వెళ్లేటప్పుడు జెండాలు పట్టుకుని జైకొట్టేందుకు ఉపయోగించే ఈ కిరాయి మూకనే ఇప్పుడు డీఎస్సీ అభ్యర్థుల పేరుతో రంగంలోకి దించారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కష్టపడే విద్యార్థులకు, ఈ కిరాయి గ్యాంగ్‌కు కనీస సంబంధం లేదన్న విషయం వారి ప్రవర్తనను చూసిన ఎవరికైనా ఇట్టే అర్థమవుతోంది.

మచిలీపట్నం,గుంటూరు,విజయవాడ, రాజమండ్రి వంటి ప్రాంతాల నుంచి రౌడీషీటర్లు సమూహంగా తరలివచ్చి విరుచుకుపడ్డారంటే ఇది అప్పటికప్పుడు జరిగిన గొడవ కాదు. ఇది సమాజం పై, విద్యావ్యవస్థపై పక్కా ప్రణాళికతో జరిగిన దాడి. కర్రలతో, రాళ్లతో, గుడ్లతో ఇలాచేస్తే గొడ్డలిపార్టీ అధినేత జగన్ దృష్టిలో శాంతియుత నిరసన, ధర్నా. ఉపాధ్యాయులపై దాడులకు తెగబడిన ఆ గూండాలను, వారి వెనుకున్న శక్తులను కఠినంగా శిక్షించాల్సిన బాధ్యత చట్టానిదే. గురువుల తల పగిలి కార్చిన ప్రతీ రక్తబొట్టుకు ఈ సమాజానికి సమాధానం చెప్పాల్సిందే!

# గొడ్డలిపార్టీ దౌర్జన్యాలను సహించేది లేదు

- స్పోర్ట్స్ కోటా ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడుతాం
- శాప్ కార్యాలయం వద్ద వైసీపీ అల్లర్లు దుర్మార్గం
- దాడులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



విజయవాడ (చైతన్యరథం): విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై వైసీపీ నేతలు, కార్యకర్తలు దౌర్జన్యానికి పాల్పడిన ఘటనను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ కార్యాలయాన్ని ముట్టడించి ఉపాధ్యాయులపై దాడి చేయటం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు. క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, కష్టపడి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన క్రీడాకారులను అవమానించడం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందిన వారిపై ఫేక్ సర్టిఫికెట్లు అంటూ ఆరోపణలు చేయడం క్రీడాలోకాన్ని అవమానించడమేనన్నారు.

### క్రీడాకారులకు 3 శాతం ఉద్యోగ రిజర్వేషన్

క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం 3 శాతం స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. క్రీడాకారులకు గౌరవం, గుర్తింపు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ విధానమని చెప్పారు. క్రీడాకారుల సర్టిఫికెట్లు, మెడల్స్‌పై అనుమానాలు ఉంటే నిబంధనల ప్రకారం సంబంధిత సంస్థలు పరిశీలించవచ్చని, కానీ ఉద్యోగాలు సాధించిన క్రీడాకారులను బహిరంగంగా అవమానించడం లేదా వారిపై దాడులకు పాల్పడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు.

### నియామకాల్లో రాజకీయ జోక్యం లేదు

మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ నిబంధనల ప్రకారమే జరిగిందని మంత్రి తెలిపారు. నోటిఫికేషన్ నుంచి ఎంపిక ప్రక్రియ వరకు ప్రభుత్వ సంస్థలు, సంబంధిత అధికారులు తమ విధులను నిర్వర్తించారని చెప్పారు. ఉద్యోగ నియామకాల్లో రాజకీయ జోక్యానికి ప్రభుత్వం తావివ్వలేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హత, ప్రతిభ ఆధారంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టామని తెలిపారు. కష్టపడి చదివి, ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అన్నారు.

### అల్లర్లు, దాడులను సహించేది లేదు

శాంతియుతంగా తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రజాస్వామ్యంలో అవకాశం ఉందని, అయితే ప్రభుత్వ కార్యాలయాల వద్ద అల్లర్లు సృష్టించడం, ఉద్యోగులపై దాడులకు దిగటాన్ని మాత్రం సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, క్రీడాకారులపై భౌతిక దాడులకు పాల్పడినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

### ప్రభుత్వం అండగా ఉంటుంది

కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు, క్రీడాకారులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. వారి హక్కులు, ఆత్మగౌరవం, ఉద్యోగ భద్రతకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. క్రీడాకారుల సంక్షేమం, క్రీడాభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, అసోసియేషన్లకు స్వేచ్ఛనిస్తూ నిబంధనల అమలును శాప్ పర్యవేక్షిస్తోందని చెప్పారు.

### క్రీడాకారులను రాజకీయాలకు దూరంగా ఉంచాలి

క్రీడాకారులు, ఉపాధ్యాయుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం సరికాదని మంత్రి అన్నారు. ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వారిపై నిరాధార ఆరోపణలు చేసి మానసికంగా వేధించడం తగదని పేర్కొన్నారు. క్రీడల ద్వారా దేశానికి, రాష్ట్రానికి పేరు తీసుకొచ్చిన క్రీడాకారులకు గౌరవం ఇవ్వాలని, వారి ప్రతిభను గుర్తించి మరిన్ని అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# గురువుల కష్టార్జితంపై 'ఫేక్' ముద్ర వేస్తారా?

- ప్రశ్నిస్తే దాడులకు దిగటం దారుణం
- మెగా డీఎస్సీ పారదర్శకతపై అనుమానాలకు తావులేదు
- ప్రతి ఆరోపణకూ ఆధారాలతో సమాధానం చెబుతాం
- కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దెబ్బతీయొద్దు
- స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులను 'ఫేక్' అంటూ అవమానించడం బాధాకరం
- గత ప్రభుత్వంలో గ్రూప్-1 అక్రమాలపై జగన్ సమాధానం చెప్పాలి
- విజయవాడ ఘటనపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): కష్టపడి చదివి, క్రీడల్లో ప్రతిభ చాటి, నిబంధనల ప్రకారం మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దెబ్బతీయడం సరికాదని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మెగా డీఎస్సీపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న ఆరోపణలను ఖండించిన ఆయన, విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద సోమవారం చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే నిరసన తెలియజేయవచ్చు. ఆధారాలుంటే సంబంధిత సంస్థల ముందు ఉంచవచ్చు. అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. కానీ కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులను 'ఫేక్' అంటూ అవమానించడం, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం సమంజసం కాదు. విజయవాడలో ఉపాధ్యాయులపై దాడి జరిగిందన్న ఆరోపణలు అత్యంత తీవ్రమైనవి. ఘటనలో ఎవరు చట్టాన్ని అతిక్రమించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



### విజయవాడ ఘటన బాధాకరం

శాప్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఘటనలు తీవ్ర ఆవేదన కలిగించాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మమ్మల్ని ఎందుకు ఫేక్ అంటున్నారని ఉపాధ్యాయులు వైసీపీ నేతలను ప్రశ్నిస్తే వారికి సమాధానం చెప్పాలి. రాజకీయంగా విభేదించవచ్చు, వాదించవచ్చు. కానీ అది భౌతిక ఘర్షణలకు దారితీయకూడదు. ముఖ్యంగా సమాజానికి విద్యాబుద్ధులు నేర్పే గురువులు రాజకీయ ఘర్షణల్లో బాధితులుగా మారే పరిస్థితి రావడం బాధాకరం. మాజీ సైనికుడిగా దేశానికి సేవ చేసి, అనంతరం ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన వ్యక్తి కూడా ఈ వివాదంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్న విషయం మరింత ఆవేదన కలిగిస్తోంది అని మంత్రి పేర్కొన్నారు. మేము చదువుకున్నాం, కష్టపడ్డాం, మా ఉద్యోగం మా కష్టార్జితం అని వారు చెబుతున్నప్పుడు వారి వాదనను కూడా వినాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందన్నారు.

### మెగా డీఎస్సీ అంటే పారదర్శకతకు చిరునామా

మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ లేనిపోని అనుమానాలు సృష్టించడం తగదని అచ్చెన్నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రాధాన్య హామీల్లో మెగా డీఎస్సీ ఒకటని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో 148 రోజుల్లో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నోటిఫికేషన్ నుంచి పరీక్షలు, ఆన్సర్ కీలు, మెరిట్ జాబితాలు, గ్రీవెన్సులు, సర్టిఫికెట్ వెరిఫికేషన్, తుది ఎంపిక వరకు నిర్దేశిత విధానాలను అనుసరించామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల ట్రాక్ రికార్డు ప్రజల ముందుంది. గతంలో అనేక డీఎస్సీలు, ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహించాం. ముఖ్యమంత్రి చెప్పినట్లుగా 14 సార్లు డీఎస్సీ ప్రక్రియలు చేపట్టిన అనుభవం ఉంది. నియామక ప్రక్రియల్లో పారదర్శకత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు అని మంత్రి పేర్కొన్నారు.

### స్పోర్ట్స్ కోటా అంటే ప్రతిభకు ఇచ్చే గుర్తింపు

స్పోర్ట్స్ కోటాపై వైసీపీ ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టిస్తుందని మంత్రి ఆరోపించారు. క్రీడల్లో ప్రతిభ చూపి, గుర్తింపు పొందిన అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ కల్పించడం కొత్త విధానం కాదన్నారు. గత ప్రభుత్వాల కాలంలో సంబంధిత వ్యవస్థలే క్రీడాకారులకు సర్టిఫికెట్లు ఇచ్చాయి. ఇప్పుడు అదే సర్టిఫికెట్లతో నిబంధనల ప్రకారం ఉద్యోగాలకు ఎంపికైన వారందరినీ 'ఫేక్' అని ముద్ర వేయడం ఎలా సమంజసం? ఏదైనా నిర్దిష్ట సర్టిఫికెట్‌పై అనుమానం ఉంటే దానిని పరిశీలించవచ్చు. తప్పు ఉంటే చర్య తీసుకోవచ్చు. కానీ మొత్తం స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల గౌరవాన్ని దెబ్బతీయడం సరికాదు అని అచ్చెన్నాయుడు అన్నారు. బ్రిడ్జ్ క్రీడను చూపిస్తూ జరుగుతున్న ప్రచారంపైనా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. బ్రిడ్జ్ అంశాన్ని ఆధారంగా చేసుకుని మొత్తం నియామక ప్రక్రియను అనుమానాస్పదంగా చిత్రీకరించడాన్ని ఆయన తప్పుబట్టారు.

### గ్రూప్-1 అక్రమాలపై జగన్ సమాధానం చెప్పాలి

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రధాన పరీక్షల మూల్యాంకన ప్రక్రియపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) పరిశీలనలో బయటపడిన విధానపరమైన లోపాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత జీవితాలతో ముడిపడిన అత్యున్నత స్థాయి నియామక ప్రక్రియలో పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తితే వాటికి అప్పటి ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. 2018 డిసెంబర్ 31న గ్రూప్-1 నియామకాలకు నోటిఫికేషన్ జారీ కాగా, 2020 డిసెంబర్ 14 నుంచి 20 వరకు మెయిన్స్ పరీక్షలు జరిగాయని తెలిపారు. 6,807 మంది అభ్యర్థులు ఏడు పేపర్లను పూర్తి చేశారని, అనంతరం చేపట్టిన మూల్యాంకన ప్రక్రియ వివాదాలకు దారితీసిందన్నారు. సిట్ పరిశీలించిన మొత్తం 736 మంది అభ్యర్థులకు సంబంధించిన రికార్డుల్లో 718 మంది జవాబు పత్రాల్లో మార్పులు, చేర్పులు, దిద్దుబాట్లు గుర్తించినట్లు వెల్లడైందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వివిధ దశల్లో సంతకాలు సరిపోలకపోవడం, వైట్‌నర్‌తో మార్పులు చేయడం, కొట్టివేతలు వంటి అంశాలను కూడా దర్యాప్తు గుర్తించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయన్నారు. వాటిని ఎవరు చేశారు? ఏ నిబంధనల ప్రకారం చేశారు? ఈ ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి అని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

---

## రౌడీషీటర్లతో వైసీపీ కుట్ర రాజకీయాలు

**- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

అమరావతి (చైతన్యరథం): శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై వైసీపీ శ్రేణులు దాడి చేయడాన్ని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. ప్రకాశం, గుంటూరు, విజయవాడకు చెందిన రౌడీషీటర్లను సమీకరించి టీచర్లపై జగన్ దాడి చేయించారని ఆరోపిస్తూ ధ్వజమెత్తారు. స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులు తమకు జరుగుతున్న అన్యాయంపై న్యాయం కోరేందుకు వస్తే వారిపై దాడులు చేయడం వైసీపీ రాజకీయ



దిగజారుడుతనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. బాధ్యతగల రాజకీయ పార్టీగా వ్యవహరించకుండా కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని, డీఎస్సీని అడ్డుకునేందుకు కేసులు, న్యాయపోరాటాలు చేసినా ఫలితం లేకపోవడంతో ఇప్పుడు దాడులకు దిగుతున్నారని విమర్శించారు. మంత్రి నారా లోకేష్‌కు మంచి పేరు వస్తుండటాన్ని తట్టుకోలేకనే జగన్ ఇలాంటి కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను, రాజకీయ పార్టీలను అణచివేసిన ధోరణినే ఇప్పటికీ కొనసాగిస్తున్నారని ఏలూరి సాంబశివరావు ధ్వజమెత్తారు. టీచర్లపై జరిగిన దాడిని ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

---

## ఒక్కసారి దరఖాస్తు చేస్తే.. బాధ్యత నాదే



- మంత్రి నిమ్మల రామానాయుడు
- 129 మందికి రూ.64.65 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పాలకొల్లు (చైతన్యరథం): పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన 129 మంది లబ్ధిదారులకు రూ.64.65 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన కూటమి నాయకులతో కలిసి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో వారం వారం లక్షలాది రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్నామని, ఈ రెండేళ్లలో మొత్తంగా రూ.17.60 కోట్లు ఇచ్చామని చెప్పారు.

సీఎంఆర్ఎఫ్ కోసం ప్రజలు ఒక్కసారి తన కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకుంటే.. ఆ తర్వాత దరఖాస్తు ప్రక్రియ, సంబంధిత అధికారులతో సమన్వయం, తదితర అంశాలపై తానే శ్రమించి, మంజూరు అయిన తర్వాత లబ్ధిదారులను పిలిచి చెక్కులు అందిస్తున్నానని మంత్రి తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు వైద్య ఖర్చులు మరో భారంగా మారకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా వీలైనంత త్వరగా ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఈ సాయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. గత గొడ్డలి పార్టీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి సహాయనిధి సాయం అమలుకు నోచుకోలేదని, పాలకొల్లులో పార్టీ నాయకులకు దరఖాస్తు చేసుకున్న తర్వాత సాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉండేవని, కొందరు పార్టీ నాయకులు సైతం దరఖాస్తులను డ్రైయిన్లు, రోడ్లు వెంబడి పడేసే స్థాయిలో వ్యవహరించారని ఆరోపించారు.

ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలతో కార్యాలయానికి వస్తే వాటిని పరిష్కరించే బాధ్యతను తీసుకుంటున్నామని చెప్పారు. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడమే తన లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# గురుదేవుళ్లపై దాడులా..?

- టీచర్లపై గొడ్డలి పార్టీ నాయకుల దాడులు క్షమించరాని నేరం
- మెగా డీఎస్సీలో ఎటువంటి అక్రమాలు జరగలేదని స్పష్టం చేసిన హైకోర్టు, విద్యాశాఖాధికారులు
- లిక్కర్ కేసుల నుంచి డైవర్షన్ కోసం వైసీపీ రాద్ధాంతం
- జగన్‌కు దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలి
- మెగా డీఎస్సీపైనా, గ్రూప్ 1 మూల్యాంకనంపైనా చర్చకు రెడీ
- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

పెనుకొండ/శ్రీసత్యసాయి (చైతన్యరథం): 'గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః అంటూ గురువులను దైవంగా కొలుచుకునే సమాజం మనదని, అటువంటి దైవాలపై గొడ్డలి పార్టీ గూండాలు దాడి చేయడం దారుణమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. ఒకవైపు లిక్కర్ స్కామ్, మరో వైపు గ్రూప్ 1 పోస్టుల మూల్యాంకనంలో అక్రమాలు బయటకు రావడంతో జగన్ బ్యాచ్ లో గగ్గోలు మొదలైంది... టీచర్ల ఆత్మగౌరవం దెబ్బతీసేలా, వారిని కష్టాన్ని తక్కువ చేసి చూపేలా మెగా డీఎస్సీలో అక్రమాలు అంటూ విష ప్రచారం మొదలు పెట్టారు...రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ...టీచర్లపైనా, సామాన్యులపైనా దాడులు చేస్తే ఊరుకోబోమని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జగన్ ను, వైసీపీ నాయకులను మంత్రి సవిత హెచ్చరించారు. జగన్ కు దమ్ము, ధైర్యం ఉంటే మెగా డీఎస్సీ, గ్రూప్ 1 పోస్టుల మూల్యాంకనంపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. వైసీపీ కార్యకర్తలను జగన్ రెడ్డి పావులుగా వాడుకుంటున్నారన్నారు. ఆయన మాటలు నమ్మి దాడులకు తెగబడితే నష్టపోయేది వైసీపీ కార్యకర్తలేనన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డికి తమకష్టాలు చెప్పుకోడానికి వచ్చిన టీచర్లపై గొడ్డలి పార్టీ గూండాలు దాడులు చేయడం బాధాకరమన్నారు. 2025 మెగా డీఎస్సీలో టీచర్ అభ్యర్థులు రేయింబవళ్లు కష్టపడి లక్ష్యం సాధించారన్నారు. వారి కష్టాన్ని తక్కువ చేసి చూపుతూ, ఆత్మగౌరవం కించపరిచేలా నీలి మీడియాలో విషపు రాతలు రాస్తూ గొడ్డలి పార్టీ నాయకులు రాక్షానందం పొందుతున్నారని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు.


దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రా...

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మంత్రి నారా లోకేష్ ఎంతో పారదర్శకంగా, అక్రమాలకు తావులేకుంటే 2025 మెగా డీఎస్సీ నిర్వహించారని మంత్రి సవిత కొనియాడారు. స్పోర్ట్స్ కోటాలోగాని, మరే కోటాలోగాని ఎటువంటి అక్రమాలు జరగలేదని హైకోర్టు, విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేశారన్నారు. కనీస అవగాహన కూడా లేకుండా జగన్, గొడ్డలి పార్టీ నాయకులు మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. జగన్ కు దమ్ము, ధైర్యం ఉంటే మెగా డీఎస్సీపైనా, ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ 1 మూల్యాంకనంపైనా చర్చకు రావాలని మంత్రి సవిత సవాల్ విసిరారు.

### డైవర్షన్ కే దాడులు

గ్రూప్ 1 పోస్టుల మూల్యాంకనం ఎల్.కె.జీ. విద్యార్థుల మాదిరిగా మూడు పర్యాయాలు దిద్దారని సిట్ నివేదికలో బయటపడిందని మంత్రి సవిత తెలిపారు. లిక్కర్ కుంభకోణంలో జగన్ సహా వైసీపీ పెద్ద తలకాయలు అరెస్టయ్యే అవకాశముందనే వార్తలు మీడియాలో వెల్లువెత్తుతున్నాయన్నారు. ఈ వార్తలనుంచి ప్రజలను డైవర్ట్‌చేయడానికి విజయవాడ లోని శాప్ కార్యాలయంపైనా, ఉపాధ్యాయులపైనా గొడ్డలి పార్టీ గూండాలు దాడులకు తెగబడ్డారన్నారు. సమాజాన్ని ఉన్నతమార్గంలో పయనించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయులపై జగన్ పార్టీ నాయకులు, గూండాలు దాడులు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా దాడులకు తెగబడితే చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని మంత్రి సవిత హెచ్చరించారు.

### జగన్ కుట్రలో పావులు కావొద్దు

జగన్ రాజకీయ కుట్రలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పావులు కావొద్దని మంత్రి సవిత హితవు పలికారు. జగన్ కు ప్రజాస్వామ్యంపైనా, చట్టాలపైనా గౌరవం లేదని, ఆయన మాటలు నమ్మి దాడులు చేస్తే జైలు పాలవ్వడం ఖాయమని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, రాష్ట్రంలో అల్లకల్లోలాలు సృష్టిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టంచేశారు. అయిదేళ్ల జగన్ అసమర్ధ పాలన, రెండేళ్ల సీఎం చంద్రబాబు పాలన బేరీజు వేసుకుకోవాలన్నారు. జగన్‌ను నమ్ముకుంటే జైలేనని, చంద్రబాబును నమ్ముకుంటే అభివృద్ధి అని వైసీపీ నాయకులకు మంత్రి సవిత హితవు పలికారు.

# లిక్కర్ స్కామ్‌లో దోచిన రూ.3,200 కోట్లు ఎక్కడికెళ్లాయి



- జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

రాజమహేంద్రవరం (చైతన్యరథం): లిక్కర్ స్కామ్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని జగన్ రెడ్డి తన సొంత పత్రికలో క్లీన్ చిట్ ఇచ్చుకోవడం దారుణమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మండిపడ్డారు. రాజమహేంద్రవరంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వమే మద్యం దుకాణాలు నిర్వహిస్తుందనే పేరుతో ఉద్యోగుల నియామకాలు, జీతాలు, ఇతర బదిలీలు, ఏజెన్సీల నియామకాల్లో భారీగా అవినీతి జరిగిందన్నారు.

డిజిటల్ పేమెంట్లు కాకుండా నేరుగా నగదు రూపంలో పెద్ద మొత్తంతో అధిక ధరలకు మద్యం అమ్మి ఆ డబ్బులను ట్రంకు పెట్టెల్లో తాడేపల్లి ప్యాలెస్‌కి తరలించారు. పాత డిస్టిలరీలను పక్కన పెట్టి కొత్త డిస్టిలరీలకు ఎందుకు అవకాశం కల్పించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త మద్యం బ్రాండ్లను ఎందుకు తీసుకొచ్చారు. నాణ్యతలేని మద్యాన్ని అధిక ధరలకు ఎందుకు విక్రయించారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. రాష్ట్రవ్యాప్తంగా మద్యం రవాణాను ఒకే ట్రాన్స్‌పోర్టర్‌కు ఎందుకు అప్పగించారు. ఎక్సైజ్ పాలసీలను ఎందుకు మార్చారు. బ్రోకర్ల ద్వారా మద్యం సరఫరా చేయాల్సిన అవసరం ఏమొచ్చింది. ఐఎంఎఫ్ఎల్, ఇతర మద్యం వ్యవహారాల్లో రూ.3,200 కోట్ల కుంభకోణం జరిగింది. ఆ డబ్బులు ఎక్కడికి వెళ్లాయన్నది ఇప్పటికీ ప్రశ్నార్థకం. దేశంలో ఎక్కడైనా విక్రయించే మద్యంలో ఆల్కహాల్ ఉంటుంది. కానీ జగన్ అమ్మించిన జె-బ్రాండ్స్ మద్యంలో మాత్రం హానికారక రసాయనాలు ఉన్నాయి. జె బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్టు ల్యాబ్‌లు కూడా నిర్ధారించాయి.

నిజాలు బయటపెడుతున్న సత్యప్రసాద్ మానసిక స్థితి సరిగా లేదంటూ గొడ్డలి పార్టీ నాయకులు ముద్ర వేస్తున్నారు. సత్యప్రసాద్ ను ఓఎస్డీగా నియమించింది అప్పటి సీఎంఓ ఆదేశాల ప్రకారం కాదా! ఆయన మానసిక స్థితి ఏమిటో ఆ రోజు అనుమానం రాలేదా. ఐదేళ్ల అప్పటి సీఎంఓ డైరెక్షన్లో చీకటి పనులు చేయించుకున్నప్పుడు సత్యప్రసాద్ ఆరోగ్యవంతుడు, మంచివాడు.. అదే వ్యక్తి మనసు మార్చుకుని నిజాలు బయట పెడుతుంటే మానసిక పరిస్థితి బాగాలే దని ముద్రవేస్తారా? మద్యం కుంభకోణంపై సమాధానం చెప్పకుండా సాక్షి పత్రికలో క్లీన్ చిట్ ఇచ్చుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. లిక్కర్ స్కామ్ కారణంగా ప్రజల ఆరోగ్యాలకు, కుటుంబాల ఆర్థిక పరిస్థితులకు నష్టం జరిగింది.

ఈ వ్యవహారంలో వైసీపీ అగ్రనాయకులతో పాటు ఎవరెవరి పాత్ర ఉన్నా, వారిపై సమగ్ర దర్యాప్తు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఈ కేసులో పాత్రధారులు, సూత్రధారులు ఎవరైనా చట్టం ముందు నిలబెట్టాలని మాధవ్ డిమాండ్ చేశారు.

## నెల్లూరు జిల్లా రామాపురంలో

# 29న జీ రామ్ జీ - పల్లె పండుగ

- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు
- చకచకా సాగుతున్న ఏర్పాట్లు.. పరిశీలించిన మంత్రులు ఆనం, నారాయణ




నెల్లూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో రూ.10వేల కోట్ల కేంద్ర ప్రభుత్వ పథకానికి నెల్లూరు జిల్లా వేదిక కానుంది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ఈ నెల 29న నిర్వహించనున్న జీ రామ్ జీ - పల్లె పండుగ కార్యక్రమంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో రామాపురంలో సభా ప్రాంగణం, హెలి ప్యాడ్, పార్కింగ్ తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. రామాపురంలో జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డాక్టర్ పొంగూరు నారాయణ, సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన వెంకట సత్యనారాయణ రాజు, ఎమ్మెల్సీ బీదారవిచంద్ర, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజితా వేజెండ్ల తదితరులు సోమవారం పరిశీలించారు. హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, సభా ప్రాంగణం, వీఐపీ రాకపోకలు, ప్రజలకు కల్పించా ల్సిన సౌకర్యాలపై అధికారులతో మంత్రులు సమీక్షించారు. వివిధ శాఖలకు కేటాయించిన బాధ్యతలపై ఆరా తీశారు. కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుధ్యం, ట్రాఫిక్, పార్కింగ్, విద్యుత్, వైద్య, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

కోకూరువారిపల్లిలో ముఖ్యమంత్రి ప్రారంభించనున్న గోశాల వద్ద జరుగుతున్న పనులను కూడా మంత్రులు, అధికారులు పరిశీలించారు. ప్రారంభోత్సవానికి ముందే పనులను పూర్తి చేసి అవసరమైన అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం, టీడీపీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. రామాపురం పరిసరాల్లో ఇప్పటికే ఏర్పాట్ల సందడి నెలకొంది.

# టీచర్లపై దాడులు దారుణం

- మేరిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



అమరావతి (చైతన్యరథం): శాప్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులపై వైసీపీ శ్రేణులు దాడి చేయడాన్ని మేరిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తీవ్రంగా ఖండించారు. టీచర్లపై దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని, కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు తమకు న్యాయం చేయాలని కోరేందుకు వస్తే వారిపై దాడులకు పాల్పడటం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి నారా లోకేష్ ప్రకటించడాన్ని జగన్ తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. గత మూడు నెలలుగా డీఎస్సీపై వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు. గూండాయిజం, రౌడీయిజంతో రాజకీయాలు చేయాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. వైసీపీ నేతలు వికృత చేష్టలకు పాల్పడుతూ దౌర్జన్య రాజకీయాలను ప్రదర్శిస్తే ప్రజలు హర్షించరని దామచర్ల సత్య ధ్వజమెత్తారు.

# అభివృద్ధి కంటే కక్ష సాధింపులకే వైకాపా ప్రాధాన్యం

- గత పాలనలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణను గాలికొదిలారు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి (చైతన్యరథం): వైకాపా ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ప్రజలకు ఉపయోగపడే పనుల కంటే రాజకీయ కక్ష సాధింపులకే ప్రాధాన్యం ఇచ్చారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలంలోని టీడీపీ కార్యాలయం (ఎన్టీఆర్ భవన్)లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయ విమర్శలకు ప్రతివిమర్శలతో కాకుండా వాస్తవాలతో సమాధానం ఇవ్వాలని టీడీపీ శ్రేణులకు మంత్రి సూచించారు. వైకాపా నాయకులు గ్రామాల్లో పర్యటిస్తూ టీడీపీపై విమర్శలు చేయడం కాకుండా, తమ ఐదేళ్ల పాలనలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారో ప్రజలకు వివరించాలని తెలిపారు, వైకాపా పాలనలో టెక్కలి ప్రాంతంలో ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయని అచ్చెన్నాయుడు ఆరోపించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న న్యాయపరమైన అంశాల్లో కౌంటర్లు దాఖలు చేసి కేసులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు.

**పోలీసు వ్యవస్థను రాజకీయ కక్షలకు ఉపయోగించం**

అధికారంలో ఉన్నామని పోలీసు వ్యవస్థను రాజకీయ కక్ష సాధింపులకు ఉపయోగించబోమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గతంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని కార్యకర్తలు తన దృష్టికి తీసుకొస్తున్నప్పటికీ, తాము అదే విధానాన్ని అనుసరించబోమన్నారు. వాళ్లు చేసిన తప్పులను మనం చేయడం వల్ల మనకు, వారికి తేడా ఏముంటుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ ఉంటుందని, చట్టం



తన పని తాను చేసుకునేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు.

**అధికారులపై రాజకీయ ఆరోపణలు తగవు**

ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న అధికారులపై రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని గొద్దలి పార్టీ నాయకులకు హెచ్చరించారు, అధికారులు చట్టప్రకారం, నిబంధనల ప్రకారం తమ విధులు నిర్వహించేలా రాజకీయ జోక్యం లేకుండా అవకాశం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా టెక్కలి ఆర్డీవో పనితీరును మంత్రి ప్రశంసించారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవలందించే క్రమంలో స్వేచ్ఛగా విధులు నిర్వహించే వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. వైకాపా నాయకులు గత పాలనలో తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు తమ ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థను పట్టించుకోలేదు వైకాపా ఐదేళ్ల పాలనలో లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మంత్రి విమర్శించారు. సాగునీటి సమస్యల పరిష్కారానికి, రైతులకు మేలు చేసేలా వ్యవస్థను బలోపేతం చేయడంపై గత ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ చర్యలపై ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

# వైద్య,ఆరోగ్య శాఖలో.. దస్త్రాల పరిష్కారంలో జాప్యం ఎందుకు?

- అధికారులను నిలదీసిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- 40% మాత్రమే ఫైళ్ల పరిష్కారంపై అసంతృప్తి
- సత్వర నిర్ణయాల కోసం ఏ దశలోనూ రెండురోజులకు మించి దస్త్రం ఆగకూడదని ఆదేశాలు
- వైద్యులు, ఇతర సిబ్బంది గైర్హాజరీ కట్టడికి కఠిన నిబంధనలు
- ప్రైవేటు వైద్యులు జారీచేసే మెడికల్ సర్టిఫికెట్లను ఇకనుంచి ఆమోదించకూడదు
- దీర్ఘకాలంగా విధులకు దూరంగా ఉన్న 493 వైద్యులపై 3 నెలల్లోగా చర్యలు తీసుకోవాలి
- 3 గంటల సుదీర్ఘ సమీక్షలో పలు ఆదేశాలు జారీచేసిన మంత్రి

అమరావతి (చైతన్యరథం): వైద్య ఆరోగ్య శాఖలో భారీస్థాయిలో వచ్చే దస్త్రాల సత్వరపరిష్కారానికి, దీర్ఘ కాలం విధులకుదూరంగా ఉండడాన్ని అడ్డుకోవడానికి కఠిన చర్యలతో కూడా నూతన పంథాకు శ్రీకారం చుట్టాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టమైన ఆదేశాలనుజారీచేశారు. వారస త్వంగా వచ్చిన ఈ అంశాలపై సోమవారంనాడు మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనంలో సంబంధిత అన్ని విభాగాధిపతులు, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి మూడు గంటలకు పైగా సుదీర్ఘంగా సమీక్షించారు.

**పరిశీలనకు పంపిన దస్త్రాలు-పరిష్కారాల తీరు**

2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సాధారణ పౌరుల నుంచి తమ దృష్టికి వచ్చిన 4,410 అంశాలను పరిశీలన, పరిష్కారం కోసం మంత్రిత్వ శాఖలోని వివిధ విభాగాలకు పంపారు. ఇందులో ఎక్కువ భాగం బదిలీలకు సంబంధించినవి ఉన్నాయి. వీటన్నింటిలో కలిపి ఇప్పటివరకు 40% దస్త్రాలను మాత్రమే పరిష్కరించినట్లు సమీక్షలో మంత్రి దృష్టికి వచ్చింది.

ఇందుకు సంబంధించిన కారణాలపై మంత్రి ఆరా తీశారు. సిబ్బంది కొరత ఇందుకు కొంతమేరకు కారణమని ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. తగు పాలనా సంస్కరణల ద్వారా దస్త్రాల పరిష్కార వేగాన్ని పెంచి వడిగా దస్త్రాలను పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు,





ప్రజాప్రతినిధుల నుంచి వచ్చే వినతులను సత్వరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని, ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాల మేరకు మంచి ఫలితాలు సాధించాలని మంత్రి స్పష్టంచేశారు.

**ఏ స్థాయిలోనూ రెండురోజులకు మించి దస్త్రం ఆగరాదు**

ప్రభుత్వ యంత్రాంగంలో పలుదశల్లో దస్త్రాల పరిశీలన జరుగుతోందని,కనుక ఏస్థాయిలోనూ రెండు రోజులకు మించి ఫైలు ఆగకూడదని, ఈ రీతిన ఏ విషయమైనా 15రోజుల్లో పరిశీలించి నిర్ణయం తీసు కునే విధంగా మార్పు తేవాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికిభిన్నంగా ఆలస్యానికి కారణమయ్యేవారి నుంచి తగువివరణ తీసుకుని, అవసరమైతే అటువంటి వారిపై తగుచర్యలుతీసుకోవాలని మంత్రిఆదేశించారు.

**పటిష్టమైన పర్యవేక్షణ యంత్రాంగం**

దస్త్రాల పరిశీలనలో జాప్యాన్ని నివారించే దిశగా మంత్రిత్వ శాఖలోని 19 విభాగాల్లో వివిధ దస్త్రాల కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు పటిష్టమైన డ్యాష్‌బోర్డును రూపొందించాలని సమీక్ష సమావేశంలో నిర్ణయించారు. ఈ డ్యాష్‌బోర్డు ద్వారా ప్రతి ఫైలు ఎవరి దగ్గర ఏ దశలో పరిశీలనలో ఉంది? నిర్ణీత కాల వ్యవధి మేరకు కదులుతుందా.. లేదా అనేది గమనించవచ్చునని మంత్రికి వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి జి. వీరపాండియన్ వివరించారు. వీలైనంత త్వరలో ఈ పర్యవేక్షణ వ్యవస్థను అమల్లోకి తీసుకురావాలని మంత్రి ఆదేశాలు జారీచేశారు.

**వైద్యులు, ఇతర సిబ్బంది గైర్హాజరీకి కళ్లెం**

గత ప్రభుత్వ హయాంలో భారీఎత్తున వైద్యులు, ఇతర సిబ్బంది సంవత్సరాలపాటు అధికారికంగా విధులకు దూరంగా ఉన్న వందలాది కేసులు గత రెండేళ్ల కాలంలో తమ దృష్టికి రావడంపై మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. ఈవారసత్వం కొనసాగేందు కు ఏ మాత్రం వీల్లేదని, ఆదిశగా చర్యలు తీసుకోవా లని మంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మంత్రి ఆరాకు స్పందిస్తూ దాదాపు వంద మంది వైద్యులను దీర్ఘకాలం గైర్హాజరీ కారణంగా విధుల నుంచి శాశ్వతంగా తప్పించడంతోపాటు, భారీస్థాయిలో ఇతర క్రమశిక్షణ చర్యలు తీసుకున్నామని, ఇంకా 493 మంది వైద్యులు అనధికారికంగా విధులకు దూరంగా ఉంటున్నారని అధికారులు వివరించారు. వీరందరిపై గరిష్ఠంగా మూడునెలల్లోగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి స్పష్టంచేశారు.

**ప్రైవేటు వైద్యులు జారీచేసే మెడికల్ సర్టిఫికెట్లు ఇకపై చెల్లవు**

దీర్ఘకాలం విధులకు దూరంగా ఉంటున్న వైద్యులు ప్రైవేటు వైద్యుల ద్వారా మెడికల్ సర్టిఫికెట్లు పొంది, వాటి ఆధారంగా తమ గైర్హాజరీని సమర్థించుకునేందుకు అడ్డుకట్ట వేయాలని, అందుకోసం ప్రైవేటు వైద్యుల సర్టిఫికెట్లు, సిఫార్సులను ఆమోదించరాదని మంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అనారోగ్యం, అవసరమైన సెలవు దినాలకు సంబంధించి ప్రభుత్వ వైద్యుల నుంచే ధ్రువీకరణ సర్టిఫికెట్లను పొందాలని, తీవ్ర అనారోగ్య కేసులను మెడికల్ బోర్డుల ద్వారా పరీక్ష జరిపి నిర్ధారించుకోవాలని మంత్రి ఆదేశాలిచ్చారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్‌తోపాటు జాయింటు కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ డైరెక్టర్ జనరల్ అరుణ్‌బాబు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈఓ పద్మావతి, డీఎంఈ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## బదిరుల పాఠశాలను సందర్శించిన మంత్రి డా.డోలా

ఒంగోలు (చైతన్యరథం): ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు భాగ్యనగర్‌లోని బదిరుల ప్రభుత్వ పాఠశాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం పాఠశాల పరిసరాలు, ఆట స్థలం మంత్రి పరిశీలించారు. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల విద్య, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.



# గోదావరి డెల్టాలో శాశ్వత కరువు నివారణకు చర్యలు

- రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే, డీపీఆర్ తయారీ
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- పొట్టిలంక వంతెన నిర్మాణానికి శంకుస్థాపన
- 16 ఏళ్ల నిరీక్షణకు ముగింపు



కడియం/తూర్పుగోదావరి (చైతన్యరథం): గోదావరి డెల్టాలో శాశ్వత కరువు నివారణ కోసం రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే చేసి, డీపీఆర్ తయారు చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం పొట్టిలంక గ్రామంలో 4.87 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులను మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. అంతకుముందు పిడింగొయ్యి పంచాయతీ బుచ్చయ్యనగర్‌లో సాస్కి నిధులు రూ.1.30 కోట్లతో నిర్మించనున్న రహదారులకు శంకుస్థాపన చేశారు. పొట్టిలంకలో నూతనంగా నిర్మించిన వెల్నెస్ కేంద్రాన్ని ప్రారంభించారు. కడియపులంకలో రూ.7.87 కోట్లతో, మాధవరాయుడుపాలెంలో రూ.7.87 కోట్ల సాస్కి నిధులతో నిర్మించనున్న రహదారులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పురందరేశ్వరి, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఇప్పుటికే ఆధునీకరణ పనుల కోసం ఈస్ట్రన్ డెల్టాకు 1137 కోట్లతోనూ, సెంట్రల్ డెల్టాకు 1268 కోట్లతోనూ డీపీఆర్ సిద్ధమైందన్నారు. త్వరలోనే గోదావరి వెస్ట్రన్ డెల్టా డీపీఆర్ అంచనాలూ కూడా సిద్ధం చేసి వీటన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి నిధులు మంజూరుకు ప్రయత్నం చేస్తామన్నారు. 5 ఏళ్ళ గొడ్డలి పార్టీ ప్రభుత్వ పాలనలో గోదావరి డెల్టాలో తూములు, లాకులు, మరమ్మత్తులకు ఒక్కరూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండేళ్ళలోనే ఓఅండ్ఎం పనుల కోసం రూ.1320 కోట్లు మంజూరు చేశామన్నారు. ధవళేశ్వరం బ్యారేజి గేట్లు మార్చాలని నిపుణులు హెచ్చరించినా పట్టించుకోకుండా జగన్ రెడ్డి గాలికొదిలేశారు. నేడు కూటమి ప్రభుత్వంలో రూ.150 కోట్లు కేటాయించి, ధవళేశ్వరం బ్యారేజికి 117 కొత్త గేట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు.

5 ఏళ్ళ పాలనలో గొడ్డలి పార్టీ పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి, ప్రశ్నార్థకం చేసిందని తప్పుబట్టారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పనులను గాడిలో పెట్టి, ప్రాజెక్టు పూర్తవుతుందనే భరోసాను ప్రజలకు కల్పించారన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేయనున్నారని తెలిపారు. పోలవరం పూర్తై ఉంటే, నేడు సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించేలా 400 టిఎంసిల గోదావరి జలాలను రాష్ట్రంలోని మూడు ప్రాంతాలకూ తరలించి సాగు, తాగు నీటి అవసరాలు తీర్చగలిగేవాళ్ళం.

సీలేరు పరిధిలో రిజర్వాయర్ల స్టోరేజి సామర్థ్యం 162 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 91 టిఎంసిలు మాత్రమే అందుబాటులో ఉంది. డెడ్ స్టోరేజి పోనూ, ఏపీ వాటాగా 43 టిఎంసిలు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ నీటిని వచ్చే ఏడాది జూన్ వరకు జాగ్రత్తగా ఉపయోగించుకోవాలసి ఉంది. సూపర్ ఎల్ నినో నేపద్యంలో సీలేరు పరిధిలో రిజర్వాయర్లు ఖాళీగా ఉన్నా, పోలవరం పూర్తై ఉంటే, గోదావరి డెల్టాలో రబీకి ఢోకా ఉండేది కాదని మంత్రి రామానాయుడు అన్నారు.

### నీటి వనరులే కీలకం

పొట్టిలంక వంతెన నిర్మాణం పరిసర గ్రామాల ప్రజల చిరకాల అవసరమని తెలిపారు. వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేసిన కృషిని అభినందించారు. వంతెన పూర్తయితే మడికి, పొట్టిలంక, కడియపులంక, పడుగువానిలంక, తదితర గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు రైతులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. జలం ఉంటేనే గ్రామం, అభివృద్ధి, నాగరికత సాధ్యమవుతాయని మంత్రి పేర్కొన్నారు. సాగునీరు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు జలవనరుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గోదావరి ప్రాంత ప్రజల ఆతిథ్యం, ఆప్యాయత, కృతజ్ఞతాభావాన్ని ప్రస్తావిస్తూ సర్ ఆర్థర్ కాటన్ చేసిన సేవలను ప్రజలు తరతరాలుగా గుర్తుంచుకోవడం గోదావరి ప్రజల ప్రత్యేకతకు నిదర్శనమని మంత్రి రామానాయుడు అన్నారు.

### 16 ఏళ్ల కల సాకారం: మంత్రి కందుల దుర్గేష్

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పొట్టిలంక వంతెన కోసం ప్రజలు దాదాపు 16 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని, ఇప్పుడు ఆ కల సాకారం అవుతోందన్నారు. వంతెనతో పొట్టిలంకతో పాటు మడికి, కడియపులంక, పడుగువానిలంక తదితర గ్రామాలకు మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందని తెలిపారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేస్తున్న నిరంతర కృషిని మంత్రి అభినందించారు. ఒక పనిని చేపట్టిన తర్వాత అది పూర్తయ్యే వరకు పట్టుదలతో ప్రయత్నించడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అనుభవం, పట్టుదలతో పాటు నూతన ఆలోచనలతో పనిచేసే నాయకత్వం అవసరమన్నారు.

### కేంద్ర, రాష్ట్ర సమన్వయంతో అభివృద్ధి: ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా వినియోగిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు.

పొట్టిలంక వంతెన స్థానిక ప్రజల చిరకాల డిమాండ్‌గా ఉందని, గతంలో పలుమార్లు శంకుస్థాపనలు జరిగినా నిర్మాణ పనులు ముందుకు సాగలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం నిధులు, టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి నిర్మాణ దశకు తీసుకురావడంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవ అభినందనీయమన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారం సాధించే వరకు నిరంతరం కృషి చేయడం ప్రజాప్రతినిధిగా ఆయన బాధ్యతను ప్రతిబింబిస్తోందన్నారు.

### గ్రామాలకు మెరుగైన సౌకర్యాలు: ఎమ్మెల్యే గోరంట్ల

సభాధ్యక్షులు, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పొట్టిలంక వద్ద నిర్మించనున్న డబుల్ లేన్ వంతెనను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను కోరారు. ఈ వంతెనతో నాలుగు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ రంగానికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. వేమగిరి వద్ద మంజూరైన వంతెన నుంచి పొట్టిలంక వరకు జాతీయ రహదారి పక్కన సర్వీసు రహదారి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ధవళేశ్వరం రోడ్డు, సాయిబాబా గుడి రోడ్డు అభివృద్ధి పనులను కూడా ప్రస్తావించారు. కడియం మండలంలో వర్షపు నీరు, మురుగునీరు నిలిచిపోయే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సమగ్ర సర్వే నిర్వహించి అవసరమైన ప్రాంతాల్లో డ్రెయిన్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమాల్లో కడియం మండల పరిషత్ అధ్యక్షులు వెలుగుబంటి సత్యప్రసాద్, ఉపాధ్యక్షులు పంతం గణపతి, కె. విశాలాక్షి గోవింద్, ఏపీ ఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, స్థానిక నాయకులు మజ్జేటి ప్రసాద్, వెలుగుబంటి నాని, రాంబాబు, మజ్జి పద్మ, తహసీల్దార్ ఎం. శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత బంగారు భవితకు కూటమి ప్రభుత్వం కృషి

- 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ శ్రమిస్తున్నారు
- వైసీపీ హయాంలోనే గ్రూప్ 1 ఉద్యోగాల్లో అక్రమాలు
- రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్‌తో టీచర్లపై గొడ్డలి పార్టీ అల్లరి మూకల దాడులు దుర్మార్గం
- వైసీపీ ఫేక్ పార్టీ, గొడ్డలి పార్టీ అసత్య ప్రచారాలు యువత నమ్మొద్దు
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ఒంగోలులో యువత - భవిత కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



ఒంగోలు (చైతన్యరథం): రాష్ట్రంలోని యువత బంగారు భవిత కోసం కూటమి ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులోని హర్షిణి డిగ్రీ కాలేజ్, దామచర్ల సక్కుబాయమ్మ మహిళా డిగ్రీ కాలేజీలో జరిగిన యువత భవిత కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిలతో కలసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ...రాష్ట్రంలోని యువత బంగారు భవిత కోసం కూటమి ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోంది. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తున్నాం. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ శ్రమిస్తున్నారు. ఏపీపీఎస్సీ ద్వారా గ్రూప్స్, పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చాం. కౌశలం ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి వర్క్ ఫ్రమ్ హోం అవకాశాలు కల్పిస్తున్నాం. వైసీపీ హయాంలోనే గ్రూప్ 1 ఉద్యోగాల్లో అక్రమాలకు పాల్పడ్డారు. జగన్ అండ్ కో గ్రూప్ 1 ఉద్యోగాల్లో అక్రమాలకు పాల్పడి రూ. 150 కోట్లు కొల్లగొట్టారు. మేం మెగా డీఎస్సీతో పారదర్శకంగా 16 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. అది ఓర్వలేకనే వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. స్పోర్ట్స్ కోటాలో ప్రతిభ గల క్రీడాకారులకు పారదర్శకంగా ఉద్యోగాలు ఇచ్చాం, ఇందులో ఎలాంటి అక్రమాలు లేవు. ఎక్కడైనా తప్పు జరిగినట్లు నిరూపించమని టీచర్లు సవాల్ విసిరితే తోక ముడిచిన వైసీపీ సిగ్గు లేకుండా ఇంకా తప్పుడు ఆరోపణలు చేస్తోంది. రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్ తో టీచర్లపై వైసీపీ అల్లరి మూకల దాడులు దుర్మార్గం. సమాజంలో తప్పుడు ప్రచారాలు చేస్తూ అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. వైసీపీ ఫేక్ పార్టీ, వైసీపీ అసత్య ప్రచారాలు యువత నమ్మొద్దని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.



చైతన్యరథం

# నకిలీ పత్రాలతో వైసీపీ నేత అక్రమాలు

- వైసీపీ అండదండలతో భూదందా.. రూ.27 లక్షలు కాజేసి బెదిరింపులు
- నోటీసులు ఇవ్వకుండానే రీ-సర్వే.. రికార్డుల్లో భూమి తగ్గింపు
- వైసీపీ హయాంలో కమ్యూనిస్ట్ పార్టీ స్థలం కబ్జా
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీడాప్ చైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి



అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారంనిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు తరలివచ్చి సమస్యలు విన్నవించుకున్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీ సీడాప్ చైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం గుంపాం గ్రామానికి చెందిన పిన్నింటి రాము నాయుడు అభ్యర్థిస్తూ.. తమ గ్రామ పరిధిలోని సర్వే నెం. 61/25లో 0.28 సెంట్లు, సర్వే నెం. 61/26లో 0.21 సెంట్లు (మొత్తం 49 సెంట్లు) మెట్టు భూమిని గ్రామ పెద్దల సమక్షంలో కొనుగోలు పత్రం ద్వారా కొనుగోలుచేసి, గత 21సంవత్సరాలుగా తానే స్వయంగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. 2021 సర్పంచ్ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వలేదన్న కక్షతో, గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో కొందరు కుమ్మక్కై తప్పుడు పత్రాలు సృష్టించారు. సదరు భూమిపై ఎలాంటి యాజమాన్య హక్కులు లేకపోయినా భోగాపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో కుమిలి గ్రామానికి చెందిన మరో వ్యక్తిపేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారు. సాక్షులను సైతం బలవంతంగా ఒప్పించి సంతకాలు పెట్టించారు. క్షేత్రస్థాయిలో గత 21 ఏళ్లుగా తానే సాగులో ఉన్నప్పటికీ నకిలీపత్రాల ఆధారంగా పాస్ పుస్తకాలు, 1-బీ అడంగల్ మంజూరుకు నివేదికలు సమర్పించి అక్రమాలకు కొందరు రెవెన్యూ ఉద్యోగులు సహకరించారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పల్నాడు జిల్లా మాచవరం మండలం మార్చపాడు గ్రామానికి చెందిన అంజనీకుమార్ విజ్ఞప్తి చేస్తూ.. 2015 సంవత్సరంలో ఒక వ్యక్తి వద్ద నుంచి 1 ఎకరం 65 సెంట్ల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసేందుకు విక్రయ అగ్రిమెంట్ చేసుకున్నామన్నారు. ఈ క్రమంలో ఆయనకు విడతల వారీగా మొత్తం రూ. 27,00,000/- పూర్తిగా చెల్లించాం. అయితే, డబ్బులు తీసుకున్నప్పటికీ భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా జయరావు తీవ్రంగా కాలయాపన చేస్తూ వచ్చారు. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, రాజకీయ పలుకుబడితో తమపై అక్రమంగా ఎస్సీ/ఎస్టీ కేసు నమోదు చేయించారు. కేసు ఉపసంహరించుకోవాలంటే భూమి అగ్రిమెంట్ ను రద్దు చేసుకోవాలని బెదిరించి, తమ వద్ద ఉన్న అగ్రిమెంట్ పత్రాలను బలవంతంగా లాక్కున్నారు. తాము మొదట అగ్రిమెంట్ చేసుకున్న సమయంలో సాక్షిగా సంతకం చేసిన వ్యక్తి కూడా వారితో కుమ్మక్కయ్యాడు. తాము కష్టపడి సంపాదించి ఇచ్చిన రూ. 27 లక్షలు తిరిగి ఇవ్వకుండా, భూమిని లాక్కుని తమ కుటుంబాన్ని రోడ్డున పడేశారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కృష్ణా జిల్లా వీరవనేనిగూడెం గ్రామానికి చెందిన పరసా అచ్చమ్మ విజ్ఞప్తి చేస్తూ.. అగిరిపల్లి మండలం పిన్నమరెడ్డిపల్లి రెవెన్యూ పరిధిలో రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ ప్రకారం సర్వే నెం. 117/3, 117/4లలో కలిపి మొత్తం 0.59 ఎకరాల భూమి తనకు సంక్రమించిందన్నారు. అలాగే 26-05-2014 నాటి కొనుగోలు దస్తావేజు ద్వారా సర్వే నెం. 117/4 లో మరో 0.25 ఎకరాల భూమి కొనుగోలు చేశాను. ఈ విధంగా తనకు చట్టబద్ధంగా మొత్తం 0.84 ఎకరాల భూమి ఉండి, రెవెన్యూ రికార్డులలో ఖాతా నెంబర్ 939 ద్వారా పట్టాదారు పాసుపుస్తకం కూడా మంజూరైంది. గ్రామంలో నిర్వహించిన భూ రీ-సర్వే సమయంలో తనకు ఎలాంటి నోటీసులు గానీ, ముందస్తు సమాచారం గానీ ఇవ్వలేదు. నన్ను సంప్రదించకుండానే ఏకపక్షంగా సర్వే చేసి, ఎల్.పి. నెంబర్ 702 కింద కేవలం 0.78 సెంట్లకు మాత్రమే పాసుపుస్తకం జారీచేశారు. దీనివల్ల తనకు రావలసిన 6 సెంట్ల భూమి రికార్డులలో అన్యాయంగా తగ్గిపోయింది. ఈ రీ-సర్వే పొరపాటును సరిచేయాలని కోరుతూ స్థానిక రెవెన్యూ అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతూ పలుమార్లు అర్జీలు సమర్పించినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

బాపట్ల జిల్లా వేమూరు మండలం కాకర్లమూడి గ్రామానికి చెందిన బుల్లయ్య విజ్ఞప్తి చేస్తూ..1950-51 ప్రాంతంలో గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం ఒక దాత సుమారు 3.5 సెంట్ల స్థలాన్ని కేటాయించారన్నారు. అప్పట్లో పార్టీ ప్రముఖులు బొల్లిముంత శివరామకృష్ణ ఆధ్వర్యంలో చందు దశరధరామయ్య, ముద్దాభక్తుని సుబ్బారావు, తదితర గ్రామ పెద్దలు కలిసి అక్కడ పెంకుటిల్లు నిర్మించి, ప్రజా సమస్యలపై పోరాటాలు, నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. 1976 నాటికి వర్షాలు, పల్లపు ప్రాంతం కావడంతో ఆ భవనం కూలిపోయింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల తిరిగి నిర్మాణం చేపట్టకపోవడంతో ఆ స్థలం ఖాళీగా ఉంటూ వచ్చింది. ఆ సమయంలో పార్టీ అభిమానులుగా ఉన్న ఒక కుటుంబానికి చెందిన వారు "అవసరమైనప్పుడు తిరిగి ఇచ్చేస్తాం" అనే షరతుతో ఆ స్థలాన్ని తాత్కాలిక అవసరాలకు వాడుకోవడానికి అనుమతి తీసుకున్నారు. గ్రామంలోని పార్టీ శ్రేణులు, పెద్దలు తిరిగి అక్కడ భవన నిర్మాణాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నించగా, ఆ స్థలాన్ని ఇచ్చేందుకు నిరాకరించారు. గతంలో వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీ అండ చూసుకుని స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా, అడిగిన గ్రామ పెద్దలను దుర్భాషలాడుతూ, బెదిరింపులకు పాల్పడ్డారు.తగు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి మాగంటి గోపయ్య విజ్ఞప్తి చేస్తూ..కామేపల్లి శివారులోని బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలో గల ఖాతా నెంబరు 2323, సర్వే నెంబరు 388-3లో మొత్తం 80 సెంట్ల భూమి ఇద్దరు సోదరుల పేరిట ఉందన్నారు. అందులో ఒకరికి 40 సెంట్లు, మరొకరికి 40 సెంట్ల మేర భూమి ఉంది. ఇందులో ఒక సోదరుడికి చెందిన 40 సెంట్ల భూమికి సంబంధించి 2016 మే 16వ తేదీన పిడుగురాళ్ల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ముడేల రవీంద్రారెడ్డి సమక్షంలో శాశ్వత అగ్రిమెంట్ చేయించుకున్నాను. ఆ సమయానికి రిజిస్ట్రేషన్ ఖర్చులకు తగినంత డబ్బు లేకపోవడంతో అగ్రిమెంట్ చేసుకుని, 2016 నుంచి నేటి వరకు ఆ 40 సెంట్ల భూమిని తామే స్వయంగా సాగు చేసుకుంటున్నాం. ఈ క్రమంలో తమకు ఏమాత్రం సమాచారం లేకుండానే, సంబంధిత భూమిని మరో సోదరుడు అక్రమంగా అతడి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే వెళ్లి నిలదీయగా... "భూమిని మీకు రిజిస్టర్ చేసే ప్రసక్తే లేదు, మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి" అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం సూరపవారిగూడెం గ్రామానికి చెందిన జుజ్జవరపు సీతారత్నం విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెంబర్ 263/1లో ఉన్న 4.07 ఎకరాల భూమిని తమ నాన్న గూడపాటి సత్యనారాయణ 10-04-1967న అబ్బిన వీరన్న వద్ద నుంచి కొనుగోలు చేసి, జంగారెడ్డిగూడెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ (దస్తావేజు నం. 112/1967) చేయించుకున్నారని తెలిపారు. తల్లిదండ్రుల మరణానంతరం వారసత్వంగా వచ్చిన ఆ భూమిని తానే సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. దీనిపై విచారణ జరిపిన కే.ఆర్.పురం ఐటీడీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 25-03-2024న తనకే అనుకూలంగా తీర్పునిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ భూమితో ఎలాంటి సంబంధం లేని తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి, స్థానిక రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి రికార్డుల్లో అక్రమంగా అతడి పేరు నమోదు చేయించుకున్నాడు. అంతటితో ఆగక, చేనులోకి మారణాయుధాలతో చొరబడి తమను వ్యవసాయం చేసుకోకుండా దౌర్జన్యంగా అడ్డుకుంటున్నాడు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం గూడపల్లి గుబ్బలపాలెం గ్రామానికి చెందిన అల్లవరపు నాగేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ..తమ అమ్మమ్మ గూడపల్లి నాగమ్మ ద్వారా సుమారు 30 ఏళ్ల క్రితం తమ తల్లి అల్లవరపు దుర్గకి సర్వే నంబర్ 186/9 లోని 5.98 ఎకరాల భూమిలో 22 సెంట్ల భూమి సంక్రమించిందన్నారు. అప్పటి నుండి ఆ భూమి తమ అధీనంలోనే ఉంది. తమ తల్లి 26-07-2023న ఆ 22 సెంట్ల భూమిని ముగ్గురు కుమారులైన తనకు, మరో ఇద్దరు సోదరులకు వీలునామా రాసి ఇచ్చారు. అప్పటి నుండి సదరు భూమి తమ సంపూర్ణ హక్కుభుక్తాలలో ఉంది. గత 10 రోజుల క్రితం తమ గ్రామానికే చెందిన కొందరు మూకుమ్మడిగా తమ స్థలంలోకి అక్రమంగా చొరబడ్డారు. తమకున్న 22 సెంట్లలో సుమారు 5 సెంట్ల స్థలాన్ని ఆక్రమించి హద్దురాళ్లు పాతారు. వారి అక్రమాన్ని, దౌర్జన్యాన్ని తాము వెళ్లి నిలదీయగా.. వారు తీవ్ర ఆగ్రహంతో కత్తులు, గడ్డపారలతో మాపై దాడి చేసి చంపడానికి ప్రయత్నించారు. ఈ అన్యాయంపై స్థానిక వి.ఆర్.ఓ, సర్వేయర్‌ను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

సత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం దాడితోట గ్రామానికి చెందిన రమాదేవి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నెంబర్ 171-4, ఖాతా నెంబర్ 642 పరిధిలోని 5.00 ఎకరాల సాగు భూమికి సంబంధించి ప్రభుత్వం 2009లో తనకు డి-పట్టా మంజూరు చేసిందన్నారు. అప్పటి నుండి నేటి వరకు ఆ భూమి తన ఆధీనంలోనే ఉండి, రెవెన్యూ రికార్డులలో 1బీ నమోదై ఉంది. దీని ఆధారంగానే బ్యాంక్ రుణాలు కూడా రెన్యూవల్ అవుతూ వచ్చాయి. గత ఆగస్టు నెల నుండి తన భూమికి సంబంధించిన 1బీ, అడంగల్ ఆన్‌లైన్‌లో రాకుండా రెవెన్యూ రికార్డులలో నిలిపివేశారు. దీనివల్ల రైతుగా తనకు అందాల్సిన ప్రభుత్వ రాయితీలు, బ్యాంక్ సదుపాయాలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన మిక్కిలినేని సూరిబాబు, శివరామకృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ.. అమరావతి మండలం పరిధిలోని మల్లాది గ్రామ రెవెన్యూ పరిధిలో తమ తండ్రి పేరిట దాదాపు 43 సెంట్ల భూమి ఉందన్నారు. గత 40 ఏళ్లుగా ఈ భూమి తమ తండ్రి పేరిట, తమ స్వాధీనంలోనే అనుభవంలో ఉంది. అయితే గత ప్రభుత్వ హయాంలో తమకు ఎలాంటి సమాచారం లేకుండా, పక్క భూమి యజమానులు రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి ఆన్‌లైన్‌లో వారి పేర్లతో నమోదు చేయించుకున్నారు. ఈ విషయమై గత తొమ్మిది నెలలుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు ఎటువంటి పరిష్కారం చూపడం లేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అనకాపల్లి జిల్లా మాకవరపాలెంకి చెందిన వరహాలమ్మ విజ్ఞప్తి చేస్తూ.. రోలుగుంట మండలం వడ్డాప గ్రామంలో తమ తల్లిదండ్రుల నుంచి వచ్చిన వారసత్వ భూములు, ఇళ్ల స్థలాలను తన చెల్లెలు తనకు తెలియకుండా మొత్తం తన పేరిట మార్చుకుని పాస్ పుస్తకాలు పొందారని ఫిర్యాదు చేశారు. దీనిపై నర్సీపట్నం ఆర్డీవో కోర్టులో అప్పీల్ దాఖలు చేయగా, గతంలో జారీ చేసిన తప్పుడు పాస్ పుస్తకాలను రద్దు చేసి, తన వాటాకు రావాల్సిన భూమికి పాస్ పుస్తకాలు జారీ చేయాలని రోలుగుంట తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా, స్థానిక రోలుగుంట తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఇంతవరకు తన వాటా పాస్ పుస్తకాలను ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. 16 సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎటువంటి న్యాయం జరగలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కర్నూలు జిల్లా కోసిగి గ్రామానికి చెందిన ఇక్బాల్ విజ్ఞప్తిచేస్తూ..చిర్తనకల్లు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 15/3లో తనకు చట్టబద్ధంగా 5ఎకరాల 93 సెంట్ల భూమి ఉందన్నారు. అయితే, ఈ భూమిని ఒక వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించుకుని, రికార్డులలో మార్పులు చేయించారు. ఈ భూమికి సంబంధించి పూర్తి యాజమాన్య హక్కులను ధ్రువీకరించే అన్ని అధికారిక రికార్డులు తన వద్ద స్పష్టంగా ఉన్నప్పటికీ, దౌర్జన్యానికి పాల్పడి భూమిని లాక్కున్నారు. తగుచర్యలు తీసుకుని నితమసమస్యను పరిష్కరించాలని కోరారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.



# తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగానే లిక్కర్ స్కామ్

- బ్రాండ్ మార్చేసి, రేటు పెంచేసి నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీసిన జగన్
- దోపిడీ పథకరచన, అమలు మొత్తం తాడేపల్లి ప్యాలెస్ పెద్దల కనుసన్నల్లోనే
- సత్యప్రసాద్‌కు మతిస్థిమితం లేదని, ఆయన ఎవరో జగన్‌కు తెలియదంటూ సాక్షిలో తప్పుడు రాతలు
- సీఎం ఆదేశాల మేరకే సత్యప్రసాద్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించాలని ప్రిన్సిపల్ అడ్వైజర్ అజయ్ కల్లాం ఉత్తర్వులు
- మద్యం దుకాణాల పర్యవేక్షణ, జే-బ్రాండ్ల స్టాక్, అమ్మకాలు, డిపోల నుంచి క్యాష్ కలెక్షన్ల బాధ్యతలూ ఆయనకే
- రూ. 3,500 కోట్ల మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు
- ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

అమరావతి (చైతన్యరథం): గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన దేశంలోనే అతిపెద్ద లిక్కర్ కుంభకోణం పాపాలు ఒక్కొక్కటిగా బట్టబయలవుతుండటంతో, ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైఎస్ జగన్ అండ్ కో డీఎస్సీ అభ్యర్థులపై, నియామకాలపై బురదజల్లుతోందని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019–2024 మధ్య కాలంలో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మద్యం మాఫియా ద్వారా దోచుకున్నారన్నారు. ఈ దోపిడీ అంతా తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో, జగన్ రెడ్డి కనుసన్నల్లోనే సాగింది. నాటి బెవరేజెస్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ సత్యప్రసాద్ న్యాయస్థానంలో అప్రూవర్‌గా మారి ఇచ్చిన వాంగ్మూలమే దీనికి తిరుగులేని నిదర్శనం. ఈ కుంభకోణానికి పథకరచన, అమలు మొత్తం తాడేపల్లి ప్యాలెస్ బిగ్ బాస్ ఆధ్వర్యంలోనే జరిగిందని స్వయంగా ప్రధాన పాత్రధారులే కోర్టు ముందు నిజాలు ఒప్పుకుంటున్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో 'జాబ్ క్యాలెండర్' పేరుతో నిరుద్యోగ యువతను నట్టేట ముంచారు. ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించకుండా లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో జగన్ ప్రభుత్వం చెలగాటమాడిందని పట్టాభి విమర్శించారు.

## ఏరికోరి నియమించి.. ఇప్పుడు పిచ్చివాడంటూ బురదజల్లుతారా?

ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ స్పెషల్ ఆఫీసర్ డీవీ సత్యప్రసాద్‌ను ఎవరో అనామకుడని, సీఎం ముఖం కూడా ఎన్నడూ చూడలేదని, 2014 నుంచే ఆయనకు మతిస్థిమితం లేదంటూ వైఎస్సార్సీపీ రోత సాక్షి పత్రికలో రాస్తున్న రాతలన్నీ పచ్చి అబద్ధాలని పట్టాభిరామ్ ఆధారాలతో బట్టబయలు చేశారు. సాధారణ ఉద్యోగి సీఎంను కలవడం సాధ్యమా? సీఎం మొహం అయినా చూశాడా?' అంటూ రాస్తున్న రాతలు వీరి నిస్సిగ్గు రాజకీయాలకు పరాకాష్ట. సత్యప్రసాద్ ఎవరో జగన్ రెడ్డికి తెలియదా? ఎవరో దారినపోయే దానయ్య అని చిత్రీకరిస్తున్న అదే సత్యప్రసాద్‌ను ఏరికోరి ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్‌లో స్పెషల్ ఆఫీసర్‌గా నియమించింది సాక్షాత్తూ ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కాదా అని పట్టాభిరామ్ ప్రశ్నించారు. 15-11-2019 తేదీన సీఎం ముఖ్య సలహాదారు అజయ్ కల్లాం సంతకంతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి అత్యవసర ఆదేశాలు జారీ అయ్యాయి. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కోరుకున్నారని పేర్కొంటూ అజయ్ కల్లాం లేఖ రాసిన విషయం వాస్తవం కాదా? సీఎంఓ నుంచి నోట్ (CMP No. 563, Dated: 15.11.2019) రాగానే, అదే రోజు ఎక్సైజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ డి. సాంబశివరావు మెమో జారీ చేశారు. సీఎంఓ ఆదేశాలను రిఫరెన్స్‌గా ఉంచుతూ, సత్యప్రసాద్‌ను వెంటనే బెవరేజెస్ కార్పొరేషన్‌లో స్పెషల్ ఆఫీసర్‌గా పోస్ట్ చేసి, ప్రభుత్వానికి 'కంప్లయన్స్ రిపోర్ట్' పంపాలని ఎక్సైజ్ కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం 27-11-2019 నాటికి పోస్టింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. మీరు చెబుతున్నట్లు సత్యప్రసాద్ నిజంగానే 2014 నుంచే మతిస్థిమితం లేని మానసిక రోగి అయితే, అటువంటి వ్యక్తిని ఆగమేఘాల మీద బెవరేజెస్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించాలని జగన్ రెడ్డి ఎందుకు కోరుకున్నారు? ఒక మానసిక రోగి మరొక మానసిక రోగిని కోరుకున్నారా? చేతిలో రోత పత్రిక ఉంది కదా అని ప్రతి లైనులోనూ ఇంత పచ్చి అబద్ధాలు రాస్తారా? ఒకవైపు మీరే ఏరికోరి కీలక బాధ్యతల్లో కూర్చోబెడతారు.. తీరా మీ లిక్కర్ కుంభకోణం పాపాలు బట్టబయలయ్యేసరికి ఆయన ఎవరో తెలియదు, ఆయనొక పిచ్చోడు అని ముద్ర వేస్తారా? అవినీతి ఆధారాలు బయటకు వస్తుండటంతో తట్టుకోలేక, కీలక సాక్షులపై ఇలాంటి అసత్యాలు, దిగజారుడు కథనాలు ప్రచురించడం గొడ్డలిపార్టీ నైజమని, తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో నడిచే ఈ రోత రాతలను ప్రజలెవరూ నమ్మరని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.



## తాడేపల్లి ప్యాలెస్‌లోనే మాస్టర్ ప్లాన్

దాదాపు రూ.3,500 కోట్ల భారీ లిక్కర్ కుంభకోణంలో ఎవరి పాత్ర ఏమిటనేది ముందే తాడేపల్లి ప్యాలెస్‌లోనే ఖరారైందని, దీనికి సంబంధించి డీవీ సత్యప్రసాద్‌కు అప్పగించిన బాధ్యతలే తిరుగులేని ఆధారాలని పట్టాభిరామ్ బయటపెట్టారు. బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా వాసుదేవరెడ్డిని తెచ్చినట్టే, సత్యప్రసాద్‌ను ఏరికోరి స్పెషల్ ఆఫీసర్‌గా నియమించి ఆయనకు అప్పగించిన బాధ్యతలపై 27-11-2019న ఆనాటి ఎండీ స్వయంగా సంతకం చేసిన అధికారిక ఆదేశాల కాపీని పట్టాభిరామ్ ప్రదర్శించారు. ఆ ఉత్తర్వుల ప్రకారం ఆయన రాష్ట్రంలోని అన్ని మద్యం దుకాణాలు ఎలా పనిచేస్తున్నాయో మానిటర్ చేయడం.. మద్యం దుకాణాల్లో స్టాక్, సేల్స్, స్పేస్ మేనేజ్‌మెంట్ చూడటం.. అంటే.. ఏ షాపులో ఏ జే-బ్రాండ్లు ఉండాలి, వాటిని ఎలా అమ్మించాలనే పూర్తి పెత్తనం అప్పగించారు. డిపోల నుంచి దుకాణాలకు సరుకు పంపడం, అక్కడి నుంచి వచ్చే నగదును పర్యవేక్షించడం. ఫోన్‌పే, గూగుల్‌పే లాంటి డిజిటల్ చెల్లింపులు లేకుండా పూర్తిగా నగదు రూపంలోనే వేల కోట్ల రూపాయలను నడిపించేందుకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు అధికారిక పత్రాలతో సహా రుజువైంది. ఆయనకు అప్పగించిన ఈ బాధ్యతలే తాడేపల్లి ప్యాలెస్ నడిపిన లిక్కర్ మాఫియా నెట్‌వర్కుకు ప్రత్యక్ష నిదర్శనమని పట్టాభిరామ్ స్పష్టం చేశారు. ఇంతకంటే స్పష్టమైన ఆధారాలు ఏం కావాలని నిలదీశారు. పొద్దున్న లేస్తే తాడేపల్లి స్క్రిప్టు పట్టుకుని మొరిగే పేర్ని నాని.. ఇప్పుడు మాట్లాడాలి. సాక్షాత్తూ జగన్ రెడ్డి ఆదేశాలతో సీఎంఓ లెటర్ హెడ్ ద్వారా సత్యప్రసాద్‌ను నియమించిన అధికారిక పత్రాలతో మీ బట్టలు ఊడదీశాం. సత్యప్రసాద్ మానసిక రోగి అయితే, ఈ కీలక బాధ్యతలను సీఎం కార్యాలయం ఎందుకు అప్పగించింది? వెంటనే ప్రెస్ మీట్ పెట్టి దీనికి సూటిగా సమాధానం చెప్పాలి. ఈ భారీ కుంభకోణం పాపాలను కప్పిపుచ్చుకోవడానికే బందరు నుంచి పేర్ని నాని కొడుకును, విజయవాడ నుంచి గుణదల దేవినేని అవినాష్‌ను మద్యం తాగించిన రౌడీ మూకలతో టీచర్ల మీదికి ఉసిగొల్పారని మండిపడ్డారు. విద్య నేర్పిన గురువులపైనే బూతులు తిట్టిస్తూ, రాళ్లతో దాడులు చేయిస్తారా? మీరసలు చదువుసంధ్యలు నేర్చుకున్నారా? అని నిలదీశారు. రౌడీ మూకలను వెంటేసుకుని రోడ్లపై వీరంగం వేయడం కాదు.. అవినాష్‌కు అంత దమ్ము, ధైర్యం ఉంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయవాడ నగర మేయర్ అభ్యర్థిగా నామినేషన్ వేసి పోటీ చెయ్. ఎన్డీయే కూటమి తరపున నీకు డిపాజిట్ కూడా రాకుండా ప్రజలే బుద్ధి చెబుతారు. రౌడీషీటర్లు, గంజాయి ముఠాలను వెంటేసుకుని రోడ్లపై దౌర్జన్యాలు చేయడం కాదు.. జీవితంలో ఒక్క ఎన్నిక కూడా గెలవని నువ్వు నిజమైన నాయకుడివైతే ప్రజాక్షేత్రంలో తేల్చుకో. ఇప్పటికైనా రౌడీయిజం మానుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు.ఇప్పటికే ఓటములతో భయపడి ప్యాంటుల్లు తడుపుకుంటున్న అవినాష్.. రోడ్లపై టీచర్ల మీద పడి దాష్టీకాలు చేయడం సిగ్గుచేటని పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

## లిక్కర్ పాపం కప్పడానికే డీఎస్సీపై డైవర్షన్ డ్రామా

లిక్కర్ కుంభకోణం పాపాలు, జగన్ రెడ్డి పీఏ కేఎన్ఆర్ ఖాతాలోకి చేరిన రూ.20 కోట్ల అక్రమ సొమ్ము ఆధారాలు బట్టబయలవడంతోనే ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైఎస్సార్సీపీ ముఠా డీఎస్సీ అభ్యర్థులపై బురదజల్లుతోందని పట్టాభిరామ్ ధ్వజమెత్తారు. సెప్టెంబర్ 2025లోనే డీఎస్సీ ఫైనల్ జాబితా విడుదలైంది. దాదాపు తొమ్మిది నెలల పాటు, అంటే మే 2026 వరకు దీనిపై పల్లెత్తు మాట మాట్లాడని జగన్ బ్యాచ్.. ఇప్పుడే ఎందుకు రాద్ధాంతం చేస్తోంది? లిక్కర్ స్కామ్ మూలాలు, దర్యాప్తు వేళ్లు తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తుండటం, జగన్ వ్యక్తిగత సహాయకుడు (పీఏ) కేఎన్ఆర్ ఖాతాలోకి రూ.20 కోట్లు చేరిన సాక్ష్యాలు బయటపడటంతో భయపడి ప్రజల దృష్టి మళ్లించడానికే హటాత్తుగా డీఎస్సీ వివాదాన్ని తెరపైకి తెచ్చారు. కష్టపడి మెరిట్ సాధించి ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు, మహిళా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను స్క్రీన్ల ముందే బహిరంగంగా ప్రదర్శిస్తున్నారు. మేము మూడుసార్లు టెట్ రాశాం.. ఇవిగో మా మార్కుల పత్రాలు, స్పోర్ట్స్ సర్టిఫికెట్లు.. నీ వాట్సాప్ నెంబర్ ఇవ్వు జగన్ రెడ్డి, నీకే పంపిస్తామని ఓ ఆడబిడ్డ సూటిగా విసిరిన సవాల్‌కు జగన్ సమాధానం చెప్పగలడా? సర్టిఫికెట్లు అడిగితే 'నేను ఫోనే వాడను' అని తప్పించుకునే రకం జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. నిజాయితీగా పరీక్షలు రాసిన నిజమైన అభ్యర్థులు, క్రీడాకారులు ఒకవైపు ఉంటే.. వైఎస్సార్సీపీ పంపిన మద్యం మత్తులో ఉన్న రౌడీషీటర్లు, గంజాయి ముఠాలు వారిపై రాళ్లు, రాడ్లు, కోడిగుడ్లతో దాడికి దిగడం అత్యంత హేయం. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు నిరుద్యోగులకు డీఎస్సీ ద్వారా పారదర్శకంగా ఉద్యోగాలు కల్పించారన్న కడుపుమంటతోనే జగన్ ఈ కుట్రలకు తెరలేపారు. 11 సీట్లకు కుంచించుకుపోయి, అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేక రోడ్లపై రౌడీలను వదిలి వీరంగం వేయిస్తున్నారని మండిపడ్డారు.

## టీచర్లపై భౌతికదాడులు దారుణం

2024 జూన్‌లో ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరగానే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన మొట్టమొదటి సంతకాన్ని మెగా డీఎస్సీ ఫైలుపైనే చేశారు. చెప్పిన మాట ప్రకారం అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించి, సుమారు 16,000 మందికి పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించి పేదల ఇళ్లల్లో వెలుగులు నింపారు. రేయింబవళ్లు కష్టపడి చదివి, మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై, డీఎస్సీ ప్రక్రియపై వైఎస్సార్సీపీ నాయకులు పనిగట్టుకుని విషం చిమ్ముతున్నారు. విజయవాడలో నిరుద్యోగులను రెచ్చగొట్టి చేస్తున్న కుట్రలన్నీ లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే. తమ అవినీతి బండారం బయటపడుతుందన్న భయంతోనే అర్హులైన ఉపాధ్యాయులపై, ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ప్రజలు, నిరుద్యోగ యువత జగన్ రెడ్డి రాజకీయ ఎత్తుగడలను గమనిస్తున్నారని, తప్పు చేసిన మద్యం మాఫియా సూత్రధారులు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోలేరని పట్టాభిరామ్ స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ అధినేత జగన్ రెడ్డికి మొదటినుంచీ చదువుకున్న వారిపై, ముఖ్యంగా ఉపాధ్యాయులపై తీవ్రమైన అక్కసు ఉందని పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉపాధ్యాయులను అత్యంత హీనంగా చూశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డుకు మారువేషాల్లో చేరుకున్న ఉపాధ్యాయులపై అక్రమ ఆంక్షలు విధించి, లాఠీఛార్జీలు చేయించి కిరాతకంగా వ్యవహరించిన చరిత్ర ఆయనది. వేల కోట్ల లిక్కర్ దందా ఆగకూడదన్న దురాశతో, కరోనా విలయతాండవం చేస్తున్న సమయంలో కూడా ఉపాధ్యాయులను మద్యం షాపుల ముందు నిలబెట్టి క్యూలైన్లు మేనేజ్ చేయించిన దుర్మార్గమైన ఆలోచన జగన్ రెడ్డికే చెల్లింది. గురువులకు అటువంటి దుస్థితి కల్పించినందుకు ప్రపంచం మొత్తం నివ్వెరపోయింది. కష్టపడి ఉద్యోగాలు సాధించి, తమ సర్టిఫికెట్లను బహిరంగంగా చూపించి తమపై నిరాధార ఆరోపణలు చేయవద్దని వేడుకుంటున్న ఉపాధ్యాయులపై వైఎస్సార్సీపీ రౌడీలు, గంజాయి బ్యాచ్‌లతో దాడులు చేయించడం అత్యంత హేయం. రాళ్లు, కోడిగుడ్లు, ఇనుప రాడ్లతో ఉపాధ్యాయులపై దాడికి తెగబడిన ఈ "గొడ్డలి పార్టీ" ముఠా సమాజానికి ఏం సందేశం ఇస్తోంది? తల్లి, తండ్రి తర్వాత గురువును పూజించే సంస్కృతి మనది అయితే, గురువులపై భౌతిక దాడులకు తెగబడటమే మీ సంస్కారమా? తమ లిక్కర్ కుంభకోణం పాపాలు బట్టబయలవుతుంటే, ఆ విషయాన్ని పక్కదారి పట్టించేందుకే పథకం ప్రకారం ఉపాధ్యాయులపై దాడులు చేయిస్తున్నారు. మీ నాయకుడి అవినీతి బాగోతాలు బహిర్గతమవుతున్న నేపథ్యంలో, గొడ్డలి పార్టీ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తాడేపల్లి కొంపకు వెళ్లి జగన్ రెడ్డిని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై భౌతిక దాడులకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## లిక్కర్ దోపిడీదారులకు జైలు తప్పదు.. అక్టోబర్‌లో మరో డీఎస్సీ నిర్వహిస్తాం

లిక్కర్ కుంభకోణంలో ప్రజాధనాన్ని కొల్లగొట్టిన దోషులు ఎంతటి వారైనా సరే చట్టం ముందు దోషులుగా నిలబెట్టి జైలుకు పంపడం ఖాయమని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రంగా హెచ్చరించారు. తాడేపల్లి ప్యాలెస్ అధినేత జగన్ రెడ్డి అయినా, మరెవరైనా కటకటాలు లెక్కపెట్టాల్సిందేనని తేల్చిచెప్పారు. వైఎస్సార్సీపీ ఎన్ని కుట్రలు పన్నినా, ఎంత కడుపుమంటతో ఏడ్చినా యువతకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాబోయే అక్టోబర్ నెలలో ఖచ్చితంగా మరో మెగా డీఎస్సీని నిర్వహిస్తాం. అంతేకాకుండా భవిష్యత్తులో ఇంకో రెండు డీఎస్సీలను కూడా పూర్తి చేస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీని అమలు చేసేందుకు లోకేష్ పారదర్శకంగా, దృఢ సంకల్పంతో కృషి చేస్తుంటే ఓర్వలేక వైఎస్సార్సీపీ నేతలు కుళ్లు రాజకీయాలు చేస్తున్నారు. వాళ్లు ఏడుస్తూనే ఉంటారు.. మేము చేసే మంచి పనులతో ముందుకు వెళ్తూనే ఉంటాం. విజయవాడ నడిబొడ్డున గంజాయి మత్తులో, మద్యం తాగి మారణాయుధాలు, రాళ్లు, కోడిగుడ్లతో రోడ్లపై వీరంగం సృష్టించిన రౌడీషీటర్ల ఆగడాలన్నీ సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యాయి. ఎవరు ఎక్కడెక్కడ ఏమేం దౌర్జన్యాలు చేశారో పోలీసుల వద్ద పూర్తి ఆధారాలున్నాయి. చట్టపరమైన విచారణ, కఠిన చర్యలు మొదలవుతాయి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని విధ్వంసాలు సృష్టిస్తే ఉపేక్షించే ప్రసక్తి లేదని పట్టాభి స్పష్టం చేశారు.

# మద్యం స్కామ్‌కి 'మూలకారణం' మూలవిరాట్టేనా!

## - సిట్-ఈడీ విచారణలో బయటపట్ట పన్నాగాలు

గత ప్రభుత్వ హయాంలో స్వతంత్ర భారత చరిత్రలోనే ఎప్పుడూ ఎక్కడా కనీవినీ ఎరుగని స్థాయిలో సాగిన మద్యం కుంభకోణానికి సంబంధించి సిట్–ఈడీ దర్యాప్తులో ఎన్నో ఆధారాలు వెలుగు చూస్తున్నాయి. రాజకీయ అవినీతిని వ్యవస్థీకృతం చేసిన ప్రజాధనాన్ని కొల్లగొట్టడానికి, అలా దోచుకున్న సొమ్మును దాచుకోవడానికి ఎన్ని పాపాలకు, పన్నాగాలకు పాల్పడ్డారో సిట్–ఈడీ విచారణలో బయట పడ్డాయి. నకిలీ మద్యంతో తమ ఖజానాలను నింపుకోవడానికి ఎందరో అమాయక ఆడబిడ్డల తాళిబొట్లు తెంపేసిన చరిత్ర గత ప్రభుత్వానిది. జగన్ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం– ఆర్థిక నేరమే కాదు, ఎన్నో కుటుంబాలను ఛిద్రం చేసిన మహా పాతకం. మద్యం తయారీ మొదలు అమ్మకాల వరకు మొత్తం వ్యవస్థను చెరబట్టిన అందులో భాగస్వాములైన వాళ్ల ప్రతి ఒక్కరూ కఠిన దండనలకు అర్హులే. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారుతుంటాయి, విధానాలు మారుతుంటాయి. కానీ ప్రజల సంక్షేమం కోసం, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం కోసం రూపొందించాల్సిన పాలసీలు కొందరు స్వార్థపరుల చేతిలో పావులుగా మారితే వ్యవస్థలు ఎలా భ్రష్టుపడతాయో చెప్పడానికి జగన్ హయాంలో వెలుగు చూసిన మద్యం కుంభకోణమే ఒక ఉదాహరణ. రూ.3,500 కోట్ల నుంచి రూ.4,000 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినట్టు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్, కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ విచారణలో బట్టబయలైన అంశాలు విస్మయానికి గురిచేస్తున్నాయి. ఇదొక సాధారణ అవినీతి కాదు. అధికార బలంతో సాగిన ఒక వ్యవస్థీకృత ఆర్థిక నేరం.మద్యం కుంభకోణం అనేది కేవలం కొన్ని వందల కోట్ల రూపాయల ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. ఇది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, ప్రభుత్వ ఖజానాను లూటీ చేసి, వ్యవస్థలను భ్రష్టుపట్టించిన దుర్మార్గం. సిట్–ఈడీ చేస్తున్న లోతైన దర్యాప్తు ద్వారా ఈ కుంభకోణంలో తెర వెనుక ఉన్న అసలు సూత్రధారులు, పాత్రధారులు, అంతిమ లబ్ధిదారులు ఎవరనేది చట్టం ముందు నిలబెట్టడం అత్యంత ప్రధానమైనది. కావున భవిష్యత్తులో ఏ ప్రభుత్వమూ ఇలాంటి దుర్మార్గానికి, పాపాలకు పాల్పడకుండా ఉండేలా ఈ కేసు విచారణ ఒక కఠినమైన హెచ్చరికగా నిలవాలని... పారదర్శకత, బాధ్యత అనేవి కేవలం నినాదాలుగా కాకుండా పాలనలో ప్రాతిపదిక కావాలని ప్రజలు కోరుతున్నారు. మద్యం స్కామ్‌కి, మూలం ఎక్కడ? మద్యం పాలసీ ఎలా రూపొందింది? ఏ బ్రాండ్లకు ఆర్డర్లు వచ్చాయి? ఎలా వచ్చాయి? డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరికి చేరింది? నిర్ణయాలు ఎవరి కోసం తీసుకున్నారు? అనే ప్రశ్నల సమాహారానికి గత పాలకులు




సమాధానం చెప్పాల్సి వుంది.

**మద్యం మూలాలన్నీ ప్యాలెస్ మూలవిరాట్‌కి తెలుసు!**

జగన్ ప్రభుత్వ హయాంలో మద్యం దుకాణాలను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకుని అడ్డగోలుగా దోచుకున్న వైనం చూసి దర్యాప్తు అధికారులే నివ్వెరపోతున్నారు. సిట్, ఈడీ విచారణలో మద్యం మూలాలన్నీ తాడేపల్లి ప్యాలెస్ మూలవిరాట్‌కి తెలుసు అని, మూలవిరాట్ కేంద్రంగానే లిక్కర్ స్కామ్ జరిగిందని సిట్ తేల్చగా, విరాట్‌కి తెలిసే ఈ కుంభకోణం జరిగిందని ఈడీ విచారణలో తేలింది. అంతేకాదు మూలవిరాట్ దిశానిర్దేశంతోనే ఈ వ్యవహారం అంతా జరిగిందని ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారిగా పనిచేసిన దొడ్డా వెంకట సత్య ప్రసాద్ ఈడీ విచారణలో వెల్లడించారు. ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారిగా వున్న దొడ్డా వెంకట సత్య ప్రసాద్‌కు ఐఏఎస్‌గా పదోన్నతి కల్పిస్తామంటూ జగన్ ప్రభుత్వం హామీ ఇవ్వడంతో మద్యం కుంభకోణంలో తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలను ఆయన పాటించారు. లిక్కర్ స్కామ్ బయటకు వచ్చాక సత్యప్రసాద్‌ను సిట్ విచారించింది. అప్రూవర్‌గా మారిన సత్యప్రసాద్ అంతా జగన్ కనుసన్నల్లోనే లిక్కర్ కుంభకోణం జరిగిందని, స్కెచ్ అంతా తాడేపల్లి నివాసంలోనే అమలైందని ఈడీ ముందు సాక్ష్యమిచ్చారు. ఆయన మద్యం కుంభకోణంలో నిజాలు చెప్పడంతో మతిస్థిమితం లేని వ్యక్తిగా ముద్ర వేసి పదేళ్లుగా మందులు వాడుతున్నారని జగన్ ముఠా ఆరోపణలు చేయడం మొదలెట్టింది. పదేళ్లుగా మందులు వాడుతుంటే ఏపీఎస్‌బీసీఎల్‌లో ప్రధానమైన బాధ్యతలను ఎలా అప్పగించారన్న ప్రశ్నకు వారి దగ్గర సమాధానం లేదు.అదే ఇదే మద్యం స్కామ్‌లో మద్యం రవాణా కుంభకోణం బయటపడింది. మద్యం టెండర్లలో సరఫరా కాంట్రాక్టు ధరలను భారీగా పెంచేసి దాదాపు 190 కోట్లు దోచుకున్నట్టు సిట్ వెల్లడించింది. అంతేగాక ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బంది సొమ్మునూ దాదాపు 400కోట్లు దోచుకున్నట్టు మరో స్కామ్ బయటపడింది. మద్యం దుకాణాల్లో 9వేల మందిని నియమించి, అదనంగా 3 వేల మంది పనిచేస్తున్నట్టు ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకున్నట్టు సమాచారం.

**ప్రజా ధనం కొల్లగొట్టి, ఆ సొమ్మును స్థిరాస్తులు, బంగారం కొనుగోలుకు!**

ఆటోమేటెడ్ వ్యవస్థకు మంగళం, మాన్యువల్ చేతుల్లోకి అధికారం. అంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్వహణలో పూర్తిగా పారదర్శకంగా ఉన్న ఆటోమేటెడ్ సిస్టమ్‌ను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారు. దాని స్థానంలో మాన్యువల్ ఆర్డర్ ఆఫ్ సప్లై విధానాన్ని తెచ్చి, ఎక్సైజ్ అధికారులకు ఇష్టానుసారంగా డిస్క్రిషనరీ పవర్స్ విచక్షణాధికారాలు కట్టబెట్టడం ద్వారా ఈ కుంభకోణానికి తెరలేపారు. మార్కెట్లో ప్రజాదరణ ఉన్న ప్రముఖ బ్రాండ్లను పక్కన పెట్టి, ముడుపులు ముట్టజెప్పిన నిర్దిష్టమైన డిస్టిలరీల బ్రాండ్లకు పెద్దపీట వేశారు. డిమాండ్ ఉన్న బ్రాండ్లకు కావాలనే సృష్టి పలకడం ద్వారా సిండికేట్ రాజ్యమేలింది. డిస్టిలరీల నుంచి ఇన్వాయిస్ విలువలో 15% నుంచి 20% వరకు కిక్ బ్యాక్‌లుగా వసూలు చేసినట్లు తేలింది. అవినీతి సొమ్మును దారి మళ్లించడానికి సినిమాను తలపించే రీతిలో వందల సంఖ్యలో డొల్ల కంపెనీలు, బినామీ పేర్లతో సంస్థలు సృష్టించారు. నకిలీ ట్రాన్స్‌పోర్ట్ బిల్లులు, బోగస్ ఇన్‌వాయిస్‌ల ద్వారా ప్రభుత్వ డబ్బును కొల్లగొట్టి, ఆ తర్వాత ఆ సొమ్మును స్థిరాస్తుల కొనుగోలుకు, బంగారం నిల్వలకు, విదేశాలకు మళ్లించినట్టు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న వారిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. మరోవైపు ఈడీ రంగంలోకి దిగి ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద రూ.441 కోట్లకు పైగా విలువైన ఆస్తులను (స్థిర, చరాస్తులు, బ్యాంకు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు) అటాచ్ చేయడం సంచలనం సృష్టించింది. ఇటీవలి కాలంలో ఐటీ శాఖ కూడా ఈ మనీ ట్రయిల్‌పై దృష్టి పెట్టడం ఈ కేసు ప్రాముఖ్యతను మరింత పెంచింది.

**సంపూర్ణ మద్య నిషేధం విధిస్తామని నంగనాచి కబుర్లు!**

మద్యం విక్రయాల ద్వారా వేలకోట్ల రూపాయలు దండుకున్న జగన్ ముఠా–కాలకూట విషం వంటి మద్యాన్ని తాగబోయించి జనాన్ని రోగాలపాల్జేసింది. 2017లో తన తండ్రి సమాధి దగ్గరి నుంచి ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి మద్యపానాన్ని పూర్తిగా తొలగించాలన్న పట్టుదల నాలో ఉంది అంటూ ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్య నిషేధం విధి స్తామని నంగనాచి కబుర్లు ఎన్నో చెప్పి ఆ వాగ్దానాలన్నింటికీ మంగళం పాడి దేశంలో మరెక్కడా కనీవినీ ఎరగని స్థాయిలో మద్యం మహా కుంభకోణానికి పాల్పడ్డారు. జగన్మోసకారి మాటలతో అధికారంలోకి వచ్చి మద్యం మహమ్మారిని రాష్ట్రం మీదకు వదిలి ప్రజాధనాన్ని దోచేసి, ప్రజారోగ్యాలను పణంగా పెట్టారు. జగన్ ఏలుబడిలో ఎగబాకిన మద్యం అమ్మకాలు వాటి మూలంగా చుట్టుముట్టిన నానా రోగాలు, పడిపోయిన కుటుంబ ఆదాయాలు గడిచిన అయిదేళ్లలో రూ.3.50 లక్షల కోట్ల మేరకు ప్రజానీకానికి నష్టం వాటిల్లినట్టు సమాచారం. విషతుల్యమైన మద్యం కారణంగా ఎన్నో తాళిబొట్లు తెగిపోయాయి. ప్రభుత్వ మందు మాయల కారణంగా రూ.18వేల కోట్లకు పైగా రాష్ట్రాదా యాన్ని కోల్పోవాల్సి వచ్చిందని సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు. ఏది ఏమైనా మద్యం సరఫరా సంస్థల నుంచి వేల కోట్ల కమీషన్లు దండుకున్న జగన్ ముఠా దందాలను వెలికితీసి మద్యం కుంభకోణం సూత్రధారులు, పాత్రధారులను కటకటాల్లోకి పంపడమే కాదు వారు మేసిన ప్రతీ రూపాయినీ కక్కించాలని ప్రజలు కోరుతున్నారు.

- నీరుకొండ ప్రసాద్

# ఉపాధ్యాయులపై దాడులు వైసీపీ అరాచకానికి పరాకాష్ట



- **డీఎస్సీపై ఆరోపణలు తప్ప ఆధారాలు చూపలేకపోతున్నారు**
- **టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్**





తిరుపతి (చైతన్య రథం): శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ విమర్శించారు. తిరుపతిలోని తన నివాసం వద్ద సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులపై దాడి అంటే సమాజంపై దాడి చేయడమేనన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో మెగా డీఎస్సీ పేరుతో యువతను మోసం చేసిన జగన్‌రెడ్డి ఇప్పుడు డీఎస్సీపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీని పారదర్శకంగా పూర్తి చేసిందని పేర్కొన్నారు. శాప్ కార్యాలయం ముట్టడి సందర్భంగా ఉపాధ్యాయులపై రాళ్లు, రాడ్లు, వాటర్ బాటిళ్లతో దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఉపేక్షించకూడదని, ఇలాంటి ఘటనలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేస్తోందని నరసింహ యాదవ్ తెలిపారు. డీఎస్సీపై ఆరోపణలు చేసే ముందు ఆధారాలు చూపాలని, లేనిపక్షంలో నిరాధార ఆరోపణలకు స్వస్తి పలకాలన్నారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న ఆయన.. ఉపాధ్యాయులపై భౌతిక దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేమన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే విజయ్‌చంద్ర శ్రీకారం



పార్వతీపురం (చైతన్యరథం): దశలవారీగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు సమకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో దుకాణ సముదాయం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన (PM-AJAY) పథకం కింద రూ.కోటి వ్యయంతో నిర్మించిన ఈ భవన సముదాయం.. 25 మంది లబ్ధిదారులకు వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంతో పాటు ఎస్పీ, ఇతర శాఖల భవనాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. షెడ్యూల్ కులాల వారు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూత అందిస్తోందని ఎమ్మెల్యే వివరించారు.

# నిర్మాణ ప్రమాణాల మెరుగుదలకు CRRI సాంకేతిక సహకారం

**● జీవీఎంసీ కమిషనర్‌తో కలిసి సీఆర్ఆర్ఐ డైరెక్టర్‌తో ఎంపీ శ్రీభరత్ సమావేశం**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం నగరంలో రహదారుల నిర్మాణ నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రోడ్లను శాస్త్రీయంగా పర్యవేక్షించే విధానాలను అమలు చేయడంపై విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ దృష్టి సారించారు. ఈ మేరకు జీవీఎంసీ కమిషనర్‌తో కలిసి CSIR--Central Road Research Institute (CRRI) డైరెక్టర్ డా. చలుమూరి రవి శేఖర్‌తో ఎంపీ శ్రీభరత్ బీచ్ రోడ్ లోని జీవీఎంసీ--స్మార్ట్ సిటీ కార్యాలయంలో సమావేశమై విశాఖపట్నం రహదారుల అభివృద్ధి, నాణ్యతా ప్రమాణాలు, ఆధునిక రోడ్డు నిర్మాణ సాంకేతికతలపై చర్చించారు. నగరంలో ప్రతిపాదిత రహదారి పనులను చేపట్టే ముందు CRRI వంటి జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల నిపుణుల సూచనలు తీసుకుని టెండర్ స్పెసిఫికేషన్లు, నిర్మాణ ప్రమాణాలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. ప్రజాధనంతో చేపట్టే ప్రతి రహదారి పనిలో నాణ్యత, మన్నిక, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.

**రోడ్ల నాణ్యతపై ఆధునిక సాంకేతిక పర్యవేక్షణ**

రహదారుల నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ నాణ్యత, రోడ్డు మందం, నిర్మాణ ప్రమాణాలను ఆధునిక సాంకేతిక పద్ధతులతో నిరంతరం పర్యవేక్షించే విధానాలపై సమావేశంలో చర్చించారు. నెట్‌వర్క్ సర్వే వెహికల్స్, కెమెరాలు, డిజిటల్ డేటా ఆధారిత తనిఖీ వ్యవస్థలను వినియోగించడం ద్వారా రోడ్ల నాణ్యతను మరింత సమర్థవంతంగా అంచనా వేయవచ్చని పేర్కొన్నారు. రోడ్లపై ఏర్పడే రఫ్‌నెస్‌ను తగ్గించి, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేలా నిర్మాణ ప్రమాణాలను మెరుగుపరచాలని నిర్ణయించారు. రహదారులతో పాటు ఫుట్‌పాత్‌లు, డ్రైనేజీ, జంక్షన్లు, వీధి మౌలిక వసతులను సమగ్రంగా పరిగణనలోకి తీసుకునే 'ఇంటిగ్రేటెడ్ స్ట్రీట్ డిజైన్' విధానాన్ని అమలు చేయడంపై కూడా చర్చ జరిగింది.

**యుటిలిటీ పనుల అనంతరం రోడ్ల పునరుద్ధరణకు కఠిన ప్రమాణాలు**

విద్యుత్, నీటి సరఫరా, ఇతర యుటిలిటీ పనుల కోసం రోడ్లను తవ్విన అనంతరం వాటిని నాణ్యతా ప్రమాణాలతో తిరిగి పునరుద్ధరించేలా సమర్థవంతమైన విధానం రూపొందించాల్సిన అవసరాన్ని ఎంపీ శ్రీభరత్ ప్రస్తావించారు. ఏ శాఖ లేదా సంస్థ రహదారిని తవ్వినా, నిర్దేశిత ప్రమాణాల మేరకు రోడ్డును పునరుద్ధరించే బాధ్యత ఉండాలని ఆయన పేర్కొన్నారు.

# ఈ రెండేళ్లు ఎంతో మంచి చేశాం.... స్థానిక ఎన్నికల్లో గెలిపించండి ఇంతకు మించిన మంచి చేస్తాం

**●మీ భూమి - మీ హక్కు కార్యక్రమంలో టీడీపీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సియ్యారి దొన్ను దొర**



అరకు (చైతన్యరథం): ఈ రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నేటి వరకు గిరిజన ప్రాంతానికి, గిరిజన ప్రజలకు ఎంతో మేలు చేశామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ఇంతకు మించిన మేలు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలుగుదేశంపార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసి విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పేర్కొన్నారు. డుంబ్రిగూడ మండలం కొర్రాయి పంచాయతీ పెద్ద అంజోడ గ్రామంలో సోమవారం మీ భూమి మీ హక్కు కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దొన్నుదొర ముఖ్యఅతిథిగా హాజరై రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులను మోసం చేయాలన్న దురుద్దేశంతోనే ఆనాడు జగన్మోహన్‌రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్టును తీసుకొచ్చారన్నారు. ఈ చట్టంతో రైతులంతా భయపడిపోయారని అన్నదాతల ఆందోళన గమనించిన చంద్రబాబునాయుడు అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు చూడాలన్న ఉద్దేశంతో తాను అధికారంలోకి వస్తే జగన్ ఫోటోను పాస్ పుస్తకాల్లో తొలగించి రైతుల ఫోటోలతో రాజముద్రలతో అందజేస్తామని చెప్పిన మాటకు కట్టుబడి ఈరోజు అందిస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులే రైతుల కాళ్ల వద్దకు వచ్చి పాస్ పుస్తకాలు అందించే పరిస్థితి చరిత్రలో ఎప్పుడూ చూడలేదు అన్నారు. అది కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమైంది అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రజల సహకరించాలని అప్పుడే గ్రామాల్లో మరింత అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

# టీడీపీ కోసం పనిచేసిన కార్యకర్తలను ఎన్నటికీ మరచిపోం : ఎమ్మెల్యే బొండ ఉమా

విజయవాడ (చైతన్యరథం): టీడీపీ కోసం పనిచేసిన కార్యకర్తలను ఎన్నటికీ మరిచిపోమని ఎమ్మెల్యే బొండ ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. మంగళవారం టీడీపీ యువ నాయకులు బొండా సిద్ధార్థ కార్యకర్తల సహాయ నిధి ద్వారా 9 మంది తెలుగుదేశం పార్టీ క్రియాశీలకంగా ఉంటు మరణించిన కుటుంబాలకు ఒక్కొక్క రికి 1 లక్ష రూపాయలు 9 మందికి 9 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భాల్లో, పార్టీలో పనిచేసిన వారు మన మధ్య లేకపోయినా వారి కుటుంబ సభ్యులను గుర్తించి, వారసులు, భార్య లేదా తల్లికి ముఖ్యమంత్రి సహాయ నిధి మరియు కార్యకర్తల సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నాం, దీనివల్ల అనేక పేద కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలుగుతోందన్నారు. గత 26 నెలల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సుమారు రూ.9 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఈ నియోజకవర్గ ప్రజలకు సహాయం అందించడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# గురజాడ సాహిత్యం సమాజానికి స్ఫూర్తిదాయకం

**● రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



గాజువాక (చైతన్యరథం): గాజువాక నియోజకవర్గం గాజువాక శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గాజువాక పార్టీ కార్యాలయంలో ప్రముఖ సాహితీవేత్త గురజాడ వెంకట అప్పారావు 164వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, గాజువాక నియోజకవర్గ పరిశీలకులు కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురజాడ వెంకట అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... తెలుగు సాహిత్యానికి గురజాడ వెంకట అప్పారావు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తన రచనల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడిగా గురజాడకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. "దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అనే గురజాడ సందేశం నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. సామాజిక సంస్కరణలు, మానవతా విలువలు, సమాజ అభ్యున్నతి కోసం గురజాడ చేసిన కృషిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురజాడ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని గురజాడ అప్పారావుకు ఘన నివాళులు అర్పించారు.

# భీమిలికి తాటిపూడి నీరు... అపార్ట్మెంట్లకు బల్క్ కనెక్షన్లు : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



భీమిలి (చైతన్యరథం): భీమిలి తాగునీటి సమస్య పరిష్కారానికి తాటిపూడి నీటిని అందజేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. భీమిలిలో మీడియాతో మాట్లాడుతూ... ఇళ్ల పట్టాల పంపిణీ కోసం వచ్చిన సీఎం చంద్రబాబు దృష్టికి విశాఖ నీటి ఎద్దడి విషయం తీసుకు వెళ్లామని.. తాగునీరు అందించడానికి శాశ్వత ప్రణాళిక రూపొందించినట్టు ఆయన చెప్పారని వెల్లడించారు. నీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేయడానికి రూ. 1,845 కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. నిర్ణీత రుసుం చెల్లించిన అపార్ట్మెంట్ లకు బల్క్ వాటర్ కనెక్షన్లు ఇవ్వనున్నామని ప్రకటించారు. మురికివాడలు, సుదూర ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తాగునీటి సమస్యను తీవ్రంగా పరిగణించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కారాలు చేపడుతోందని వైసీపీ చేస్తున్న విమర్శలను కొట్టి పడేశారు. ఒక జీవిత కాల స్వప్నమైన సొంత ఇంటి పట్టా అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తుండగా.. ప్రభుత్వ షో చేస్తుందని వైసీపీ నాయకులు విమర్శ చేయడం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

# గురజాడ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

**● నివాళులర్పించిన మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే అతిది గజపతిరాజు**



విజయనగరం (చైతన్యరథం): మహాకవి గురజాడ వెంకట అప్పారావు 164వ జయంతి సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు విజయనగరం గురజాడ స్వగృహంలో గురజాడ చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గురజాడ స్వగృహం నుంచి ఆయన కాంస్య విగ్రహం వరకు గురజాడ గీతాలాపనతో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో మంత్రి కొండపల్లి ఎమ్మెల్యే అదితి పాల్గొన్నారు. ఆ విగ్రహానికి ప్రజలు ప్రజాప్రతినిధులు, సాహితీవేత్తలు, తెలుగు భాషాభిమానులు, అధికారులు, పూలమాలవేసి నివాళులర్పించారు. నేటి విద్యార్థులు, యువతరం గురజాడ అప్పారావు జీవిత చరిత్రను తప్పనిసరిగా చదవాలని, ఆయన ఆశయాలను మనందరం ఆచరణలో పెట్టాలని మంత్రి కొండపల్లి కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురజాడ జయంతిని రాష్ట్రవ్యాప్త పండుగగా గుర్తించారని వివరించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్. సేధు మాధవన్, గురజాడ అప్పారావు ముని మనవడు ప్రసాద్ రావు, ముని మనవరాలు ఇందిర, లోకసత్తా రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రంగాలి పోతున్న, ఆర్టీవో సనపాల సుధాసాగర్, తాసిల్దార్ కూర్మనాధరావు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడాకారుల అవసరాలకు అనుగుణంగా వసతులు

●నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలోని యువత, క్రీడాకారుల అవసరాలకు అనుగుణంగా క్రీడా మౌలిక వసతులను విస్తరిస్తూ నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 50వ డివిజన్‌లో గ్లో గార్డెన్ పక్కన రూ.34.83 లక్షలతో అభివృద్ధి చేసిన స్పోర్ట్స్ పార్కును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ నగరంలో పార్కుల అభివృద్ధిలో భాగంగా ప్యాకేజ్-3 కింద సుమారు ఏడు పార్కులను రూ.2 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 50వ డివిజన్‌లోని ప్రాంగణాన్ని స్పోర్ట్స్ పార్కుగా తీర్చిదిద్దామన్నారు. పార్కులోకి ప్రవేశించిన వెంటనే వాలీబాల్ కోర్టు, కబడ్డీ కోర్టు, బాస్కెట్‌బాల్ కోర్టులను ఏర్పాటు చేశామని, ఇప్పటికే ఉన్న ఓపెన్ జిమ్‌కు ఫేస్‌లిఫ్ట్ చేయడంతో పాటు వాకింగ్ ట్రాక్, సబ్‌మెర్సిబుల్ మోటార్లు, హైమాస్ట్ లైటింగ్ తదితర సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజమహేంద్రవరాన్ని క్రీడా హబ్‌గా అభివృద్ధి చేసేందుకు అనేక చర్యలు చేపట్టామన్నారు. వి ఎల్ పురం సమీపంలోని లారీ స్టాండ్ ప్రాంతంలో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అరేనా-2 నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, రూ.14 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టును 2027 ఫిబ్రవరిలో ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఒక్క స్పోర్ట్స్ కాంప్లెక్స్‌తో నగరంలోని అన్ని ప్రాంతాల క్రీడాకారుల అవసరాలను తీర్చడం సాధ్యం కాదని, అందుకే అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడక్కడా క్రీడా వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్‌కేవీటీ కళాశాలలో శాప్ డిపార్ట్‌మెంట్ నుంచి రూ.20 లక్షలతో బాస్కెట్‌బాల్ కోర్టు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించామని, త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ పార్కులో కబడ్డీ కోర్టును ప్రారంభించిన సందర్భంగా క్రీడాకారులు తమకు మ్యాట్లు అవసరమని కోరారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు మ్యాట్లపైనే జరుగుతున్నందున వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నామని చెప్పారు. ఎర్ర మట్టితో ఉన్న కబడ్డీ కోర్టును మ్యాట్ కోర్టుగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులను శాప్ చైర్మన్ రవినాయుడు ద్వారా మంజూరు చేయించే బాధ్యత తనదేనని తెలిపారు.

## దివాకర్ కుటుంబానికి ప్రమాద బీమా పత్రాలు అందజేత

● రూ.5 లక్షల చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం మల్లికార్జునపేట బుద్దా వెంకన్న కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 47 డివిజన్‌కి చెందిన అనసూరి దివాకర్ ప్రమాదవశాత్తు మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నందున పార్టీ అందిస్తున్న రూ.5 లక్షల ప్రమాద బీమాకు సంబంధించిన పత్రాలను ఆయన సతీమణి శివపార్వతికి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న అందజేశారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ... పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవడం తెలుగుదేశం పార్టీ బాధ్యత అని తెలిపారు. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ అందిస్తున్న ప్రమాద బీమా పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అనసూరి దివాకర్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని బుద్దా వెంకన్న భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు నాగోతి రామారావు, పి చిన్న సుబ్బయ్య, అమర మురళి, సాదరబోయిన ఏడుకొండలు, చందనసురేష్ (మామ) మైలుమూరి లావణ్య, భవాని ప్రసాద్, బొబ్బూరి శీను, ఈగల సాంబ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన డ్రెయిన్ల నిర్మాణం చేపట్టండి

గుంటూరు (చైతన్యరథం): వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గుంటూరు నగరంలో ప్రధాన డ్రెయిన్లు, కాలువలు, రోడ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ నగర కమిషనర్ మయూరి అశోక్‌ను కలిసి విన్నవించారు. సోమవారం రాత్రి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మయూర్ అశోక్ ను ప్రత్యేకంగా కలిశారు. కొన్ని రోజులుగా గుంటూరు నగరంలో కురుస్తున్న వర్షాలకు కొన్ని డ్రెయిన్లలో సిల్ట్ తీయకపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి ప్రవహిస్తున్నాయని తెలిపారు. వెంటనే డ్రెయిన్ల పూడికతీత యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. దీంతోపాటు పీకల వాగు, సుద్దపల్లి డొంక, కబడ్డీ గూడెం ప్రాంతాలలో నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్న రోడ్లు, కాలువల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. గత పరిస్థితుల దృష్ట్యా భారీ వర్షాలు కురిసినప్పుడు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అనేక ప్రాంతాలు జలమయం అవుతున్నాయని, ఈ కారణంగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు వార్డుల పర్యటన సందర్భంగా శానిటేషన్‌పై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అధికారుల అశ్రద్ధ వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

# సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి పాలన

●బలహీన వర్గాలకు రాజకీయ, సామాజిక అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీది

●ఎన్డీఏ ఐక్యతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



ఎచ్చెర్ల (చైతన్యరథం): సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నిలబెట్టడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో లావేరు మండల కేంద్రంలో కొత్తగా మంజూరైన మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో తాత్కాలిక భవనంలో తరగతి గదులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శాసనసభ్యులు ఈశ్వరరావు కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బడుగు, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 1982లో నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత బలహీన వర్గాలకు రాజకీయంగా కొత్త అవకాశాలు లభించాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విద్య ద్వారానే పేద కుటుంబాల జీవితాల్లో శాశ్వతమైన మార్పు సాధ్యమనే లక్ష్యంతో విద్యా రంగానికి ఎన్టీఆర్ అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థ ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తెలుగుదేశం ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎన్టీఆర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే ఈశ్వరరావు నాయకత్వానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ఎచ్చెర్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.

### 164 స్థానాల తీర్పు బాధ్యతను మరింత పెంచింది

2024 ఎన్నికల్లో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధితో కూడిన సుపరిపాలన అందిస్తామని ఇచ్చిన హామీకి ప్రజలు విశేషమైన మద్దతు ఇచ్చారని అచ్చెన్నాయుడు అన్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 175 అసెంబ్లీ స్థానాల్లో 164 స్థానాలను గెలుచుకోగా, లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ 25 స్థానాల్లో 21 స్థానాలు సాధించింది. గత ప్రభుత్వ కాలం నుంచి ఎదురైన ఆర్థిక, పరిపాలనా సవాళ్ల మధ్యే తమ ప్రభుత్వం పాలన ప్రారంభించిందని మంత్రి పేర్కొన్నారు.

### సంక్షేమం ఆపలేదు.. అభివృద్ధిని వదల్లేదు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని అచ్చెన్నాయుడు అన్నారు. పింఛన్లు, గృహ నిర్మాణం వంటి అంశాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హుల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

# గురజాడ ఆశయాలు సమాజ మార్పుకు నేటికీ స్ఫూర్తిదాయకం

●తెలుగు భాషా సాహిత్య పరిరక్షణకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాల కృషి చిరస్మరణీయం

●ఎన్టీఆర్ ఆత్మగౌరవ స్ఫూర్తి.. చంద్రబాబు దార్శనికత.. లోకేష్ యువ నాయకత్వం: బుచ్చి రామ్ ప్రసాద్



గొల్లపూడి (చైతన్యరథం): మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా గొల్లపూడిలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ కార్యాలయంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కే. బుచ్చి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ... గురజాడ అప్పారావు కేవలం మహాకవి మాత్రమే కాదని, సాహిత్యాన్ని సామాజిక మార్పుకు ఆయుధంగా మలిచిన మహోన్నత సంస్కర్త అని కొనియాడారు. గురజాడ తన కాలంలో ఉన్న కన్యాశుల్కం, బాల్యవివాహాలు, స్త్రీలపై వివక్ష, మూఢనమ్మకాలు, సామాజిక అసమానతలు వంటి సమస్యలను తన రచనల ద్వారా ప్రశ్నించారని తెలిపారు. కన్యాశుల్కం వంటి రచనల ద్వారా సమాజంలోని దురాచారాలను ఎండగట్టి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు. గురజాడ స్త్రీల హక్కులు, వితంతు పునర్వివాహం వంటి సామాజిక సంస్కరణలకు మద్దతు ఇచ్చినట్లు భారత ప్రభుత్వ సాంస్కృతిక రికార్డులు కూడా పేర్కొంటున్నాయని తెలిపారు

### వాడుక భాష కోసం గురజాడ పోరాటం చారిత్రాత్మకం

తెలుగు భాషను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి గురజాడ అప్పారావు వ్యావహారిక భాష కోసం ఉద్యమించారని బుచ్చి రామ్ ప్రసాద్ గుర్తుచేశారు. ప్రజలు మాట్లాడే భాషలోనే సాహిత్యం ఉండాలని, భాష ప్రజల జీవితాలకు దగ్గరగా ఉండాలని గురజాడ చేసిన కృషి తెలుగు సాహిత్య చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందన్నారు. "దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అనే గురజాడ సందేశం దేశభక్తిని మానవతా దృక్పథంతో అనుసంధానించిందని, ఆయన ఆలోచనలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాసంగికమని అన్నారు.

### తెలుగు వారి ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ బాట

తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు జాతి ఆత్మగౌరవానికి విశేష ప్రాధాన్యత ఇచ్చిన నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పారని బుచ్చి రామ్ ప్రసాద్ అన్నారు. గురజాడ వంటి మహనీయులు సాహిత్యం ద్వారా తెలుగు సమాజంలో చైతన్యం తీసుకువస్తే.. ఎన్టీఆర్ రాజకీయ రంగంలో తెలుగు జాతి ఆత్మగౌరవానికి స్వరం ఇచ్చారని పేర్కొన్నారు.

### చంద్రబాబు నాయకత్వంలో తెలుగు వారసత్వానికి ప్రాధాన్యత

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, చారిత్రక వారసత్వ పరిరక్షణకు ప్రాధాన్యత కొనసాగుతోందని చైర్మన్ తెలిపారు. తెలుగు సాహిత్య మహనీయుల సేవలను భావితరాలకు అందించేందుకు పరిశోధన, డిజిటలైజేషన్, వారసత్వ కట్టడాల పరిరక్షణ వంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు. మంత్రి నారా లోకేష్ యువ నాయకత్వంతో ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని తెలుగు సాహిత్యాన్ని నేటి యువతకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని బుచ్చి రామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ భాషలు, సంస్కృతి, చారిత్రక వారసత్వానికి జాతీయ స్థాయిలో ప్రాధాన్యత లభిస్తోందని అన్నారు.

### గురజాడ కుటుంబానికి గౌరవం

గురజాడ అప్పారావు వారసత్వాన్ని కాపాడుతూ వస్తున్న కుటుంబ సభ్యులను గౌరవించడం కూడా మన బాధ్యత అని చైర్మన్ తెలిపారు. గురజాడ అప్పారావు మునిమనవడు ప్రసాద్‌కి ప్రతి నెలా రూ.30 వేల గౌరవ వేతనం అందించడం ఆయన సాహిత్య వారసత్వానికి ఇచ్చే గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ ఆజాద్, సీఈఓ నాగసాయి, ఈమని సూర్యనారాయణ, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహాకవి గురజాడ అప్పారావుకి ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవ స్ఫూర్తి.. చంద్రబాబు దార్శనిక నాయకత్వం.. నారా లోకేష్ యువ శక్తి.. కూటమి ప్రభుత్వ కృషితో తెలుగు భాషా సాహిత్య వైభవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నిందలేయడం.. పారిపోవడం, బురదజల్లడం.. ముఖం చాటేయడం జగన్‌కు అలవాటే

**●2019లో ప్రజలు అనర్హుడిని ముఖ్యమంత్రిని చేసి అనర్థాలు కొని తెచ్చుకున్నారు : ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): "ప్రజాస్వామ్యంలో నిరాధార ఆరోపణలు..నిందలకు ప్రాధాన్యత ఉండదని, అవి ఎప్పటికీ ప్రజలకు చేరువ కావనే వాస్తవాన్ని జగన్ గ్రహించాలి. డీఎస్సీ అక్రమాలంటూ పదేపదే ప్రభుత్వంపై నిందలేస్తున్న జగన్.. వైసీపీనేతలు, మెగా డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థుల ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారు. రాజకీయాల్లో ప్రతిసారి తన విశ్వసనీయతను తానే ప్రశ్నార్థకంగా మార్చుకోవడంలో జగన్ ఎప్పుడూ పైచేయి సాధిస్తూనే ఉన్నాడు. తన ప్రభుత్వంలో మంజూరైన స్పోర్ట్స్ సర్టిఫికెట్లను తానే తప్పుపట్టడం ద్వారా జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నాడు. మంత్రి లోకేశ్‌ను ఏదో రకంగా ప్రజల్లో అప్రతిష్ట పాలు చేయాలన్న దురాలోచనతోనే జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నాడని ప్రజలకు పూర్తిగా అర్థమైంది.

మద్యం కుంభకోణమనే విషవృక్ష తల్లివేరు జగన్.. అధికారులు, నాయకులు పిల్లవేర్లు. కూకటివేళ్లతో సహా జగన్ అవినీతిని పెకిలిస్తేనే కల్తీమద్యం మృతులకు ఆత్మశాంతి.. వారి కుటుంబాలకు నిజమైన సంతోషం కలుగుతాయి రూ.3,500 మద్యం స్కామ్ కింగ్ పిన్, లేని డీఎస్సీ అక్రమాలపై ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తూండటం విచారకరం. తన ఐదేళ్ల అక్రమార్జన, అవినీతి వ్యవహారాల లోగుట్టు ఒక్కొక్కటిగా బయట పడుతున్న తరుణంలో, వాటిపై ప్రజల్లో చర్చ జరగకూడదనే జగన్ డీఎస్సీ క్రీడా కోటా అంశాన్ని తెరపైకి తెచ్చి, కష్టపడి ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల్ని రోడ్డుకీడుస్తున్నాడు. అభ్యర్థులు బహిరంగంగా రోడ్లపైకి వచ్చి తమ నిజాయితీని నిరూపిస్తాం.. తమను తప్పుపట్టిన వారు బయటకు రావాలంటుంటే జగన్ ముఖం చాటేశాడు. అది చాలదన్నట్టు వైసీపీ గూండాలు, రౌడీ మూకల్ని ఉన్నతులైన ఉపాధ్యాయుల పైకి పంపి ఉన్మాద చర్యలకు పాల్పడ్డాడు. నిన్నటివరకు డీఎస్సీ అభ్యర్థులపై నిందలేసిన జగన్, నేడు వారిపై గూండాగిరి చేయించడం ఆయనలోని భయాన్ని అభద్రతాభావాన్ని బహిర్గతం చేసింది.

గతంలో కర్నూలు, విజయవాడలో డీఎస్సీ ఉపాధ్యాయులు గొంతెత్తగానే... జగన్, వైసీపీ నేతలు తోకముడిచారు. నేడు డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు ఆధారాలతో సహా నిలదీస్తుంటే.. వారిపైకి రౌడీషీటర్లను ఉసిగొల్పి, జగన్ ముఖం చాటేశాడు. వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన క్రీడా సర్టిఫికెట్లను జగనే తప్పుపట్టడం.. ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. నిందలేయడం.. పారిపోవడం, బురద జల్లడం... జారుకోవడం జగన్‌కు అలవాటుగా మారింది.. 2019లో ప్రజలు అనర్హుడిని ముఖ్యమంత్రిని చేసి అనర్థాలు కొని తెచ్చుకున్నారు. కానీ మెగా డీఎస్సీ 2025కి ఎంపికైన వారంతా అర్హులు..సమర్థులే. ఈ సత్యాన్ని గ్రహించనంత కాలం, జగన్ ప్రజల దృష్టిలో రాజకీయ అసమర్థుడిగానే మిగిలిపోతాడు. జగన్ ఎన్ని అభాండాలు వేసినా, ఆరోపణలు చేసినా లోకేశ్ ఛరిష్మాను తగ్గించలేడు. ఆయన పనితీరు, సమర్థతకు ఏ మాత్రం సరితూగలేడు. అర్థం పర్థం లేని ఆరోపణలతో ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ..రాష్ట్రంలో ఉద్రిక్తతలు రేపాలన్నదే జగన్ కుయుక్తి." అని ప్రత్తిపాటి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# చెత్త, వెంట్రుకలు సేకరించే వారికి జీవనోపాధి ఉపకరణాల పంపిణీ

**● స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



విజయవాడ (చైతన్యరథం): దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్సీ) సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రోడ్ల వెంట చెత్త ఏరుకునేవారి(వేస్ట్ పికర్స్)కి, ఇంటింటికి తిరిగి వెంట్రుకలు సేకరించేవారి(హెయిర్ పికర్స్)కి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తోపుడు బళ్లు, తోపుడు బుట్టలు, ఇతర జీవనోపాధి ఉపకరణాలు పంపిణీ చేశారు. వారి జీవనోపాధి మెరుగుపడటం కోసం డీబీఆర్సీ ఆధ్వర్యంలో దాదాపు రూ.3.20 లక్షల విలువైన ఉపకరణాలు 40 మందికి అందజేశారు. పంపిణీ చేసినవాటిలో నాలుగు చక్రాల పుష్ కార్టులు, అల్యూమినియం పాత్రలు, చీరల విక్రయానికి అవసరమైన సామగ్రి, మసాలా విక్రయ వాహనాలు ఉన్నాయి. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ... జీవనోపాధి ఉపకరణాలు లబ్ధిదారులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పిస్తాయన్నారు. ఈ ఉపకరణాలను సమర్థవంతంగా వినియోగించుకొని తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. వేస్ట్ పికర్స్, హెయిర్ పికర్స్ సంక్షేమం కోసం ప్రభుత్వం, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, నగరాలు, గ్రామాల పరిశుభ్రతలో వేస్ట్ పికర్స్, హెయిర్ పికర్స్ అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవన్నారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో వారి పాత్ర కీలకమని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని వారికి సూచించారు. ఈవర్గాల సాధికారత కోసం డీబీఆర్సీ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. పట్టాభిరామ్, లక్ష్మీశ లబ్ధిదారులతో మాట్లాడి వారి జీవన పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ అవసరాల గురించి తెలుసుకున్నారు. తమ జీవనోపాధిని మరింత బలోపేతం చేసుకునేందుకు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డీబీఆర్సీ అందించిన సహాయానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. డీబీఆర్సీ డిప్యూటీ డైరెక్టర్(ప్రోగ్రామ్స్) శామ్యూల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, తమ సంస్థ గత అనేక సంవత్సరాలుగా వేస్ట్ పికర్స్, హెయిర్ పికర్స్, ఇతర అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు అందించిన ఉపకరణాలను సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని కోరారు.

# గురువులపై రాళ్లు రువ్విన గొడ్డలి పార్టీ తీరు అత్యంత బాధాకరం

**●నిజాలను ఎదుర్కోలేక గురువులపై దాడులా? : కృష్ణ జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి**

మచిలీపట్నం (చైతన్యరథం): విద్యాబుద్ధులు నేర్పే గురువులపై రాళ్లు రువ్విన ఘటన మనసును కలచివేసిందని వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. గురువు అంటే సమాజానికి దిశానిర్దేశం చేసే వ్యక్తి అని, అలాంటి గురువులపై దాడికి పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూసిన నిరుద్యోగులకు గత ప్రభుత్వ హయాంలో మెగా డీఎస్సీ నిర్వహించలేదని, కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా ఋజు ద్వారా ఉద్యోగాలు సాధించిన వారికి అభినందనలు చెప్పాల్సింది పోయి వారిని అవమానించేలా గొడ్డలి పార్టీ నేతలు దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని విమర్శించారు. డీఎస్సీపై వచ్చిన ఆరోపణలకు అధికారులు అధికారిక వివరాలతో సమాధానాలు ఇచ్చారని, అయినప్పటికీ దుష్ప్రచారం కొనసాగిస్తూ ఉద్యోగాలు సాధించిన యువతను, ఉపాధ్యాయులను రాజకీయంగా లక్ష్యంగా చేసుకోవడం సరికాదన్నారు. అధికారికంగా ఉపాధ్యాయ నియామకాలు, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్లు, ఫలితాలు ప్రభుత్వ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. "ఉద్యోగం సాధించిన ఒక యువకుడి చేతిలోని అపాయింట్‌మెంట్ ఆర్డర్ అతని కుటుంబం ఎన్నో ఏళ్ల కల. ఆ కలను గౌరవించాల్సింది పోయి గురువులపై రాళ్లు రువ్వడం అత్యంత బాధాకరం. గురువుల తలపై పడాల్సింది పూలు.. రాళ్లు కాదు" అని గురుమూర్తి అన్నారు. నిజమైన ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన ప్రతి ఉపాధ్యాయుడి గౌరవానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయ దుష్ప్రచారం కోసం గురువులను అవమానించే చర్యలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఏపీపీఎస్సీ వ్యవహారంపై మాట్లాడుతూ... గతంలో జరిగిన ఆరోపణలు, విచారణలకు సంబంధించిన అంశాలను పక్కదారి పట్టించేందుకే 'మెగా DSC స్కాం'



అంటూ కొత్త నాటకానికి తెరలేపుతున్నారని గురుమూర్తి విమర్శించారు. "APPSC¿i, DSCకి తేడా తెలియని వాళ్లు ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించారంటేనే ప్రపంచం నవ్వుకుంటుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం APPSC అధికారిక వెబ్‌సైట్‌లో 2026లోనూ పలు నియామకాలకు సంబంధించిన ఎంపిక, ఫలితాల ప్రకటనలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోస్తా మురళీకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# విలేజ్ హెల్త్ క్లినిక్‌ను తనిఖీ చేసిన చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గం నూజెండ్ల మండలం తలార్లపల్లి గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను తిరుగుతూ వైద్య సేవలు, పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మందుల నిల్వలను, హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. మండలంలో ఈ హెల్త్ క్లినిక్ ఏ ర్యాంకులో ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరిస్తూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్క రోగికి, ప్రజలకు జవాబుదారీతనంతో సమాధానం చెప్పాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందనే విషయాన్ని స్పష్టం చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గం



విజయవాడ (చైతన్యరథం): మెరిట్‌తో ఉద్యోగాలు సాధించిన డీఎస్సీ ఉపాధ్యాయులపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడిలోని తన కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. గురువులపై రాళ్లు, రాడ్లు, కర్రలతో దాడులను తీవ్రంగా ఖండించారు. ఏ బ్రాండ్ ఎక్కువ తాగుతున్నారో చెప్పాలంటూ మందు షాపుల దగ్గర టీచర్లను కాపలా పెట్టిన నీచ సంస్కృతి గొడ్డలి పార్టీదని సమాజంలో అశాంతి రేపాలనే కుట్రతో సజ్జల ఆదేశాలతోనే బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లతో భౌతిక దాడులకు పాల్పడ్డారని మండిపడ్డారు. విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్న గొడ్డలి పార్టీ అధ్యక్షుడు సిబిఐ విచారణ అంటూ మాట్లాడడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. మైదానాల్లో ఏళ్ల తరబడి శ్రమించి సాధించిన సర్టిఫికెట్లతో మెరిట్‌తో ఉద్యోగాలు పొందిన టీచర్లను మానసికంగా వేధించడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఉమా విమర్శించారు. జాతీయ స్థాయిలో రాణించి, రాష్ట్రానికి పేరు తీసుకొచ్చిన క్రీడాకారుల ప్రతిభను 'ఫేక్' అంటూ అవమానించడం వారి కష్టాన్ని అవమానించడమేనన్నారు. డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ప్రచారానికి అభ్యర్థులు ఆధారాలతో తమ వద్ద ఉన్న ఒరిజినల్ సర్టిఫికెట్లు, క్రీడా విజయాలకు సంబంధించిన ఆధారాలను చూపి సమాధానం చెప్పినా, దుష్ప్రచారం కొనసాగించడం వారి అహంకారానికి నిదర్శనం అన్నారు. గతంలో ప్రభుత్వమే జారీ చేసిన సర్టిఫికెట్లను ఇప్పుడు ఫేక్ అంటూ ఆరోపణలు చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.

# దూండి గణేష్‌ని దర్శించుకున్న విజయవాడ ఎమ్మెల్యేలు

విజయవాడ (చైతన్యరథం): దూండి గణేష్ వినాయకుడిని రాష్ట్ర ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సితార గ్రౌండ్‌లోని దూండి గణేష్ మహా వినాయకుడిని రాష్ట్ర ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి, ఘనంగా సత్కరించారు. దూండి గణనాధుని వద్దకు తాళ్లాయపాలెం శైవక్షేత్రం నుంచి పాదరవ్ శివలింగాన్ని తీసుకొచ్చి ఉదయం నుంచి పూజలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దూండి సేవా సమితి మహిళా కమిటీ ఆధ్వర్యంలో రాత్రి 7 గం.ల నుండి సుమారు 500 మంది మహిళలచే 11 సార్లు లింగాష్టకం పారాయణం, మరియు లలిత సహస్రనామ స్తోత్ర పారాయణ ఎంతో గొప్పగా జరిగాయి. మహిళలందరికీ పూజా సామాగ్రిని గౌరీపరమేశ్వరుల ప్రతిమలను ఉచితంగా అందజేశారు. నగరంలోని వివిధ స్కూలు యాజమాన్యాలవారు విద్యార్థులను తమ స్వంత బస్సులు, వేన్లతో ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుంచి వినాయకుడిని దర్శించుకుందానికి విద్యార్థులను పంపిస్తున్నారని తెలిపారు.

# నెల్లూరు ఐటీడీఏను షెడ్యూల్డ్ జాబితాలోకి చేర్చాలి

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజ్ఞప్తి



నెల్లూరు (చైతన్యరథం): ఐటీడీఏ ప్రాజెక్టు పరిధిలోని 92 గురుకుల పాఠశాలల్లో 100 శాతం అడ్మిషన్లు జరగడం శుభపరిణామమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గత విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించడం సంతోషదాయకమన్నారు. గిరిజన బిడ్డలు స్కూలుకు వెళ్లడమే గొప్ప, అలాంటి పరిస్థితుల్లో 100 శాతం అడ్మిషన్లు జరగడం, పదో తరగతిలో 97 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషమన్నారు. ఉన్నత చదువుల కోసం ప్రత్యేక శిక్షణ పొందిన వారిలో 259 మంది ఐఐటీ, ట్రిపుల్ ఐటీ, జేఈఈ మెయిన్స్ లో అర్హత సాధించడం ఆనందదాయకమన్నారు. వచ్చే ఐదు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి గిరిజనుల విద్య, విద్యం, సామాజిక అభివృద్ధి కోసం రూ.750 కోట్లు నిధులు మంజూరు చేయమని తీర్మానించామన్నారు. గురుకుల పాఠశాలల్లో వసతుల కల్పనకు రూ.20 లక్షలు, ఇళ్ల నిర్మాణానికి రూ.2 కోట్లు, సోలార్ ప్యానెల్ టెక్నీషియన్ల శిక్షణకు రూ.1 కోటి అవసరమని ప్రతిపాదించారన్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం ఆయా ప్రాంతాల్లోని పారిశ్రామికవేత్తలను అధికారులను కలిసి సీఎస్ఆర్ ఫండ్ కోరాలని సూచించారు. పేద గిరిజనులను కొందరు మోసం చేసి వారి ఆస్తులను కొట్టేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఫ్రీహోల్డ్ చేస్తున్న క్రమంలో గిరిజనులకు చెందిన ఎంతో విలువైన భూములను అన్యాక్రాంతం కాకుండా అధికారులు చూడాలన్నారు. గిరిజనుల భూముల విషయంలో కలెక్టర్ స్థాయిలో ప్రత్యేకంగా విచారణ జరిపిన తర్వాతే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు, ఆదివాసీల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. మైదాన ప్రాంతాల్లోని చల్లా యానాదులు అత్యంత దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో అమలవుతున్న పథకాలను నెల్లూరు లాంటి మైదాన ప్రాంతాల్లోనూ అమలు చేయాలని ఇటీవల నేషనల్ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కూడా కోరామన్నారు. వచ్చే పార్లమెంటు సమావేశాల సమయంలో జిల్లా ఎంపీలు, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులతో కలిసి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని కలిసి నెల్లూరు ఐటీడీఏను షెడ్యూల్డ్ జాబితాలోకి చేర్చాలని కోరబోతున్నామని వెల్లడించారు. ఇప్పటికీ ఆధార్ కార్డులు లేని వారిలో కూడా ఎక్కువ మంది గిరిజనులే ఉండటం బాధాకరం.. మా సర్వేపల్లిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 3500 మందికి పైగా గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించామని గుర్తు చేశారు. రిజర్వాయర్లు, చెరువుల్లో చేపల వేటకు సంబంధించి లీజు విధానంలో కాకుండా లైసెన్స్ విధానంలో అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరాం వైసీపీ ఐదేళ్ల పాలనలో ఐటీడీఏ జనరల్ బాడీ సమావేశాలను విస్మరించారన్నారు. ఇకపై ప్రతి ఆర్నెల్లకు ఒక సారి సమావేశాలు నిర్వహించాలని కోరారు.



టిడ్కో కాలనీలలో మొట్టమొదటగా నిర్మించిన శ్రీవారి ఆలయాన్ని ఆత్మకూరులో అంగరంగ వైభవంగా ప్రారంభించిన మంత్రులు

# వైసీపీ ముష్కరుల గోబెల్స్ ప్రచారం

మార్కాపురం (చైతన్యరథం): పట్టణంలోని 10,11, 12 వార్డులలో తెలుగుదేశం నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ప్రజలను అడిగి సమస్యలు ఏమున్నాయో అని వాకాబు చేసి అప్పటికప్పుడు కొన్ని సమస్యలకు పరిష్కారం చూపారు.

వార్డుల్లో అప్పటికప్పుడు 15వ ఫైనాన్స్ నిధులతో కొన్ని సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ 10, 11,12 వ వార్డుల్లో పర్యటించానని ఈ సందర్భంగా ప్రజలు మార్కాపురం ప్రత్యేక జిల్లాతో తమ ఆస్తుల విలువ కొన్ని రేట్లు పెరిగాయని, వెలుగొండ ప్రాజెక్టు నుండి నీటి విడుదలతో తామంతా సంతోషంగా ఉన్నామని సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయని ప్రజలు తెలిపారు అని అన్నారు. పోయిన వైసీపీ పాలనలో ఈ క్షణం ఏం జరుగుతుందో తెలియక వైసీపీ పాలనలో దౌర్జన్యాలు, ఆస్తులు లాక్కోవడం, నిరుద్యోగ యువతకు మొండి చేయి, అప్పుల ఊభి లోకి వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని నెట్టారు అని ఇప్పుడు ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు. వైసీపీ నాయకుల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, ఆయా వార్డు తెలుగుదేశం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# జెన్‌జీతో ఎమ్మెల్యే కోటంరెడ్డి సంచలన నిర్ణయం



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): కార్పొరేషన్ ఎన్నికలకు మరో నెల రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ ఉన్న నేపథ్యంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు ఆయన జెన్ జీ పేరుతో వేలాది మంది యువతతో మమేకమైన సంగతి తెలిసిందే. తాజాగా నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో ..జెన్ జీ యువతరానికి రూరల్ కు సంబంధించిన మొత్తం 36 సీట్లలో సమర్థవంతమైన జెన్ జీ యువత దొరికితే నాలుగు సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. కోటంరెడ్డి నిర్ణయం తీసుకున్న వెంటనే ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉన్న వారు 36 డివిజన్ లలో జెన్ జీ యువ అభ్యర్థులను వడపోత కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రజల కోసం పని చేయాలన్న తపన, రాజకీయ ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, కష్టపడి పనిచేసే మనస్తత్వం, అనర్గళంగా మాట్లాడే వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. నెల్లూరు రూరల్ లో కనీసం నాలుగు సీట్లు జెన్ జీ యువతకు ఇవ్వాలన్న నిర్ణయంతో ఏ డివిజన్ నాయకుల ఆశలకు గండి పడుతుందో తెలియని పరిస్థితి. యువతరంలో చురుగ్గా రాజకీయ సమీకరణాల్లో అన్ని అర్హతలు ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేయనున్నారు. ఈ నాలుగు సీట్లకు సంబంధించి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కనీస పార్టీ ఎన్నికల ఖర్చును ఆయన స్వయంగా భరించనున్నారు.


# సుందరనగరంగా దర్శి

## తీర్చిదిద్దుతానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి

దర్శి (చైతన్యరథం): పట్టణంలోని కురిచేడు రోడ్‌లో 2 కోట్ల రూపాయలతో చేపట్టిన నారపుశెట్టి శ్రీరాములు పురపాలక సంఘం నూతన భవన నిర్మాణానికి దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శంకుస్థాపన చేశారు. మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, కౌన్సిలర్ నారపుశెట్టి ధనలక్ష్మి, దర్శి మున్సిపల్ కమిషనర్ కె. అర్జున్ రావు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ దర్శి నగరపాలక పంచాయతీని మున్సిపాలిటీగా చేసుకొని దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళు తున్నామన్నారు. మినీ స్టేడియం, క్రికెట్ గ్రౌండ్, టీటీడీ కళ్యాణ మండపం, అన్నా క్యాంటీన్ నిర్మించుకున్నామన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, అమృత్ 2.0 స్కీమ్ ద్వారా ఇంటింటికీ మంచినీటి సరఫరా కార్యక్రమం చేపట్టామన్నారు. దర్శి మున్సిపాలిటీలో ఇప్పటివరకు దాదాపు 10 కోట్ల రూపాయలతో రోడ్లు డ్రెయిన్లు, పలు అభివృద్ధి పనులను పూర్తి చేస్తూ... ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం లో దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మేదగం వెంకటేశ్వర్ రెడ్డి, పిడతల నెమలియ్య, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్లు తలారి కోటయ్య, గర్నిపూడి స్టీవెన్, కౌన్సిలర్లు నక్క రంగా చంద్ర, పసుపులేటి శేషమ్మ దత్తాత్రేయ, కనకం మల్లేశ్వరి శ్రీను, పానెం వలిబాబు, ఇత్తడి సునీత దినకర్, విసి రెడ్డి, రాంగిరి, కోప్ షన్ నెంబర్లు ఒగ్గు పవన్, దేవతి మహానంది, అల్లా బక్షు, పఠాన్ సుభాని, బాలయ్య, కర్నా శ్రీను, సానే సుబ్బయ్య, బెల్లా శ్రీను, జూపల్లి కోటేశ్వరరావు, క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జ్లు, వార్డ్ అధ్యక్షులు, బూత్ ఇంచార్జ్లు, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



# డీఎస్సీ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు



తిరుపతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్ తిరుపతిలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూశ్యాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై వైసీపీ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని ఖండించారు. ఓడిపోయినా ఆ పార్టీ నేతల అహంభావం, అరాచక పోకడలు మారలేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఉపాధ్యాయులకు భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే గురువులపై దాడి అంటే సమాజంపై దాడితో సమానమన్నారు. తెలుగుదేశం పార్టీ బాధితులకు పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే ఎవరినైనా ఉపేక్షించేది లేదన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు మెగా డీఎస్సీ పేరుతో యువతను దగా చేసిన జగన్ రెడ్డి, ఇప్పుడు ఉపాధ్యాయులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడడం దుర్మార్గమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా పూర్తి చేసిందన్నారు. అలాంటి డీఎస్సీపై వైసీపీ నాయకులు లేనిపోని ఆరోపణలుచేస్తూ, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ దాడులకు తెగబడుతున్నారన్నారు. శాప్ కార్యాలయం ముట్టడి పేరుతో ఉపాధ్యాయులపై రాళ్లు, రాడ్లు, వాటర్ బాటిల్లతో దాడికి తెగబడ్డారు. శాప్ కార్యాలయంపై మూకుమ్మడి దాడికి తెగబడి వైసీపీ నాయకుల పైశాచికత్వాన్ని చాటుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తూ.. వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలకు సిద్ధమయ్యేలా ప్రోత్సహిస్తుంటే.. జగన్ రెడ్డి మాత్రం క్రీడాకారుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా డీఎస్సీపై అభాండాలు, ఆరోపణలు చేయడం మానుకోవాలని అలా కాకుండా.. ఉపాధ్యాయుల ఆత్మగౌరవంతో ఆడుకుంటాం, దాడులు చేస్తామంటే తగిన చర్యలు తప్పవని గొల్ల నరసింహ యాదవ్ హెచ్చరించారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దే గురువులకే ఈ రాష్ట్రంలో రక్షణ లేకపోతే ఎలా? ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా, వైసీపీ నాయకుల తీరులో ఏమాత్రం మార్పు రాలేదు. నిన్నటి వరకు అధికారంలో ఉండి చేసిన అరాచకాలు చాలవన్నట్లు, ఇప్పుడు రోడ్లెక్కి ఉపాధ్యాయులపై భౌతిక దాడికి దిగడం వారి రాక్షస మనస్తత్వానికి అద్దం పడుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ఉపాధ్యాయుల వెంటే ఉంటుందని భరోసా ఇచ్చారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# మంత్రి నారా లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం



**రాప్తాడు నియోజకవర్గమంతా పసుపుమయం, నేడు ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాల ఆవిష్కరణ, కార్యకర్తల సమావేశం, పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన శ్రీనివాస్ రెడ్డి, పరిటాల సునీత, పార్థసారథి, రాజు, శ్రీరామ్, రాప్తాడులో పరిటాల శ్రీరామ్ భారీ బైక్ ర్యాలీ**





రాప్తాడు (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాప్తాడు పర్యటనకు ఏర్పాట్లన్నీ సిద్ధమయ్యాయి. మంగళవారం రోజు మంత్రి నారా లోకేష్ రాప్తాడుకు రానున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు భారీ స్థాయిలో నిర్వహించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో గత వారం రోజులపాటు ఎంతో శ్రమించి ఏర్పాట్లను పూర్తి చేశారు. మంగళవారం ఉదయం ముందుగా నారా లోకేష్ రాప్తాడుకు చేరుకోగానే వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రూపకర్త విశ్వవిఖ్యాత ఎన్టీఆర్ విగ్రహంతో పాటు మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాలను ఆవిష్కరించనున్నారు. ఆ తర్వాత నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం కానున్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రం మొత్తం పసుపు మయంగా మారింది. లోకేష్ పర్యటన ఏర్పాట్లను ఉమ్మడి అనంతపురం జిల్లా జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, ఎమ్మెల్యే పరిటాల సునీత, హిందూపురం ఎంపీ పార్థసారథి, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన స్థలాన్ని, కార్యకర్తల సమావేశ స్థలాన్ని, భోజన ఏర్పాట్లు, పార్కింగ్ వంటి అన్ని అంశాలను వారు పరిశీలించారు. సోమవారం సాయంత్రం పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో రాప్తాడులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జై నారా లోకేష్, జై తెలుగుదేశం అన్న నినాదాలతో రాప్తాడు మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రాక కోసం నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త ఎదురుచూస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ పరిటాల రవి విగ్రహాల ఆవిష్కరణకు హాజరు కావాలని ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఇప్పటికే ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని ముందుగా ర్యాలీ నిర్వహిస్తారని ఆ తర్వాత విగ్రహాల ఆవిష్కరణ ఉంటుందని చెప్పారు. కార్యకర్తలతో కూడా సమావేశమై వారిని ఉద్దేశించి మాట్లాడుతారని అన్నారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అద్భుతంగా పనిచేస్తోందని అన్నారు. ఆయన ఆధ్వర్యంలో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తొలిసారిగా ఆయన రాప్తాడు రానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఇది ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని చెప్పారు. జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి రాప్తాడుకు వస్తున్నారని చెప్పారు. ఈయన పర్యటనకు సంబంధించి ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% విజయం సాధించే విధంగా మంత్రి నారా లోకేష్ దిశా నిర్దేశం చేయనున్నారని చెప్పారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఈ విగ్రహాల ఆవిష్కరణకు మంత్రి నారా లోకేష్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఈ విగ్రహాల ఏర్పాటు జరుగుతుందన్నారు. ఇది నా కార్యక్రమంగా ప్రతి ఒక్క కార్యకర్త భావిస్తున్నారని.. వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని చెప్పారు.

## అనంత సర్వజనాస్పత్రిలో ఆకస్మిక తనిఖీ

**ఓపి సేవల్లో హెచ్ఓడీలు లేకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి**



అనంతపురం (చైతన్యరథం): సర్వజనాస్పత్రిలో ఓపి సేవల్లో హెచ్ఓడీలు లేకపోవడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే అంశంపై సూపరింటెండెంట్ ను వివరణ కోరారు. గతం కంటే ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి కితాబిచ్చారు. 560 పడకల ఆసుపత్రిగా మాత్రమే ఇక్కడ ఉన్న నేపథ్యంలో ఇన్ పేషెంట్లు 1200 మంది వరకు ఉంటున్నారన్నారు. అవుట్ పేషెంట్లు 2000 నుంచి 2300 వరకు ఉన్నారని వివరించారు. అందుకు అనుగుణంగా వైద్య సౌకర్యాలు వైద్యులు సిబ్బంది కావాలన్నారు. ఇది అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం పై తరచుగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. సిబ్బంది కొరత వల్ల ఇలాంటి పరిస్థితి వస్తోందని చెబుతున్నారన్నారు. ఈ సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ ఆసుపత్రిని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మేము వచ్చాక ప్రభుత్వ నిధులతో పాటు సిఎస్ఆర్ ఫండ్ తో అనేక కార్యక్రమాలు చేశామన్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన మదర్ మిల్క్ బ్యాంక్ రాష్ట్రంలోని అగ్రగామిగా ఉంది త్వరలోనే ఇక్కడ అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## మడకశిరలో అభివృద్ధి పనుల జాతర

**2.5 కోట్లతో ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి**

మడకశిర (చైతన్యరథం): మున్సిపల్ పరిధిలో దాదాపు 2.5 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదవ కాలనీ సీసీ రోడ్, శివపురం సీసీ రోడ్,, మారుతి నగర్, సీసీ రోడ్ తాజ్ క్లినిక్ సమీపంలో సిసి రోడ్, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద సీసీ రోడ్ బాలాజీ నగర్‌లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను వారు జాతికి అంకితం చేశారు. అలాగే రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద సీసీ రోడ్, నూతనంగా ఏర్పాటు చేయనున్న రైతు బజార్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన సులభ్ కాంప్లెక్స్‌ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. అంతకుముందు, దాదాపు 2000 ద్విచక్ర వాహనాలతో కూటమి నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్న భారీ బైక్ ర్యాలీ పట్టణంలో కోలాహలంగా సాగింది. మడకశిర నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, గుండుమల రాధాకృష్ణ, గుండుమల చంద్రప్ప, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గురుమూర్తి, మాజీ కౌన్సిలర్ నరసింహ, రాజా డైరెక్టర్ రామకృష్ణ, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తార్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, తాలూకా కమిటీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, క్లస్టర్లు, కో-క్లస్టర్లు, బూత్ కన్వీనర్లు, అనుబంధ కమిటీ సభ్యులు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎన్‌డిఎ కూటమి కుటుంబ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## పెనుకొండ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : మంత్రి సవిత





పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ పురపాలక సంఘం పరిధిలో పట్టణ అభివృద్ధి, వ్యాపారస్తుల సంక్షేమానికి సంబంధించి వ్యాపారస్తులతో రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులతో ముఖాముఖిగా మాట్లాడారు. వ్యాపారస్తులు పలు సమస్యలు, సూచనలను మంత్రి సవిత దృష్టికి తీసుకురాగా, ఆమె వాటిని శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణ అభివృద్ధికి సంబంధించి వ్యాపారస్తులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 26 నెలల కాలంలో పెనుకొండ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. పెనుకొండ పట్టణ అభివృద్ధిలో వ్యాపారస్తులు, ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని మంత్రి సవిత పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలను తెలుసుకుని వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.




# ఛార్లెట్‌లో తానా 5కే రన్‌కు భారీ స్పందన

**ఛార్లెట్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో నార్త్ కరోలినాలోని ఛార్లెట్‌లో తానా టీమ్ స్క్వేర్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్‌కు భారీ స్పందన లభించింది. ఫ్రాంక్ లిస్కే పార్క్‌లో జరిగిన కార్యక్రమానికి తానా నాయకులతో పాటు దాదాపు 400 మందికి పైగా పిల్లలు, పెద్దలు హాజరయ్యారు. వారందరికీ రుచికరమైన దక్షిణ భారత అల్పాహారం అందించారు. ఉచిత టీ షర్టులు, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, జాయింట్ ట్రెజరర్ రాజేష్ యార్లగడ్డ, ఫౌండేషన్ ట్రస్టీ మధుకర్ యార్లగడ్డ, సౌత్ ఈస్ట్ ప్రాంతీయ ప్రతినిధి శేఖర్ కొల్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తానా నాయకులు మాట్లాడుతూ... తానా టీమ్ స్క్వేర్ నిధుల సేకరణలో భాగంగా మొదటి కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించామని, ఇదే విధంగా ఇతర నగరాల్లో కూడా నిర్వహిస్తామన్నారు. తానా టీమ్ స్క్వేర్ ద్వారా చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి సౌమ్యశ్రీ తలంకి యాంకర్‌గా వ్యవహరించగా జూంబా ఇన్‌స్ట్రక్టర్ మౌనిక కావలి పాల్గొన్నారు. జాతీయ స్థాయి స్పాన్సర్‌గా Xpat వ్యవహరించింది. మారథాన్ రన్నర్, తానా కమ్యూనిటీ సర్వీస్ అవార్డు గ్రహీత అయిన నవీన్ అప్పలనేని మార్గదర్శకుడిగా వ్యవహరించారు. తానా టీమ్ స్క్వేర్ చైర్మన్ కిరణ్ కొత్తపల్లి, తానా అప్పలాచియాన్ ప్రాంతీయ ప్రతినిధి రవి (నాని) వడ్లమూడి, స్పెషల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ నాగ పంచుమర్తి, హెల్త్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ మాధురి ఏలూరి, ఫౌండేషన్ ట్రస్టీ ఠాగూర్ మల్లినేని, పట్టాభి కంఠంనేని కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు. రన్ తర్వాత జరిగిన సమావేశంలో పలువురు నాయకులు తానా టీమ్ స్క్వేర్ ద్వారా చేస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి, వాలంటీర్లకు, స్పాన్సర్లకు తానా నాయకులు ధన్యవాదాలు తెలిపారు.




# ‘ఓపెన్ ఏఐ’ని హ్యాక్ చేసిన టెకీ బృందం

**‘బగ్ బౌంటీ’ ప్రోగ్రామ్‌లో లోపాలను గుర్తించిన ముగ్గురు పరిశోధకులు**

**కీలక పాత్ర పోషించిన తెలుగు ప్రముఖుడు మోహన్ పెదపాటి**



**క్యాలిఫోర్నియా:** సాంకేతిక విప్లవం రోజురోజుకూ ఊహించని రీతిలో విస్తరిస్తున్న వేళ కృత్రిమ మేధ టూల్స్‌కు సంబంధించి ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ముగ్గురు టెక్ పరిశోధకులు ప్రముఖ ‘ఓపెన్ ఏఐ’ వ్యవస్థలను హ్యాక్ చేసి సంచలనం సృష్టించారు. అయితే ఆ సంస్థ అధికారికంగా నిర్వహించిన ‘బగ్ బౌంటీ’ ప్రోగ్రామ్‌లో భాగంగానే దీనిని నిర్వహించారు. ఈ ముగ్గురు టెకీల బృందంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఉండటం విశేషం. సైబర్ సెక్యూరిటీ స్టార్టప్ ‘హ్యాక్‌ట్రాన్ ఏఐ’ సహ వ్యవస్థాపకుడు హర్ష్ జైశ్వాల్ నేతృత్వంలో సైబర్ భద్రతా పరిశోధకులు మోహన్ పెదపాటి, రాహుల్ మైనీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంత్రోపిక్‌కు చెందిన ‘క్లాడ్’ టూల్స్‌ను ఉపయోగించి కేవలం 72 గంటల వ్యవధిలోనే ఓపెన్ ఏఐ ప్రైవేటు రిపాజిటరీలోని లోపాన్ని గుర్తించి దానికి యాక్సెస్ సాధించారు. ఈ లోపాలకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ఓపెన్ ఏఐ సంస్థకు తెలియజేయగా... వారు పరిశీలించి లోపాన్ని సరిదిద్దుకున్నారు. ఇందుకు గాను సదరు బృందానికి 6,500 డాలర్లు (సుమారు రూ.6.23 లక్షలు) నగదు బహుమతిగా అందించినట్టు హ్యాక్‌ట్రాన్ ధ్రువీకరించింది.

ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన హ్యాక్‌ట్రాన్ ఏఐ సహ వ్యవస్థాపకుడు, సీటీవో మోహన్ పెదపాటి ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరానికి చెందినవారు. రాజానగరం మండలం సంపత్‌నగరంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన ఆయన నూజివీడు ఆర్‌జీయూకేటీలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు.

# ఉత్తర అమెరికాలో తెలుగు వెలుగు

## 20వ ఏట అడుగిడిన ‘సిలికానాంధ్ర మన బడి’

**ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైన నూతన విద్యా సంవత్సరం**



**యూఎస్ఏ:** ఉత్తర అమెరికా వ్యాప్తంగా తెలుగు భాష వికాసానికి, సాంస్కృతిక పరిరక్షణకు కృషి చేస్తున్న ‘సిలికానాంధ్ర మన బడి’ విజయవంతంగా 20వ విద్యా సంవత్సరంలోకి అడుగు పెట్టింది. అమెరికా, కెనడాల్లోని దాదాపు 250 నగరాలకు విస్తరించిన మన బడి కేంద్రాల్లో నూతన విద్యా సంవత్సరం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది. ఈ ఏడాది నూతనంగా సుమారు 12,200 మంది విద్యార్థులు మన బడిలో చేరగా... విద్యా సంవత్సరం తొలిరోజే దాదాపు 20వేల మంది తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తమ పిల్లలతో కలిసి కేంద్రాలకు హాజరయ్యారు. ఈ విద్యా సంవత్సరాన్ని సాఫీగా నిర్వహించేందుకు దాదాపు 2,500 మంది స్వచ్ఛంద సేవకులు, ఉపాధ్యాయులు, కేంద్ర సమన్వయకర్తలు సేవలందించేందుకు సిద్ధమయ్యారు.

రెండు దశాబ్దాల క్రితం కేవలం 150 మంది విద్యార్థులతో ప్రారంభమైన ‘మన బడి’... నేడు భారతదేశం వెలుపల కొనసాగుతున్న అత్యంత పెద్ద తెలుగు భాషాభ్యాస ఉద్యమాల్లో ఒకటిగా రూపుదిద్దుకుంది. తొలి బ్యాచ్‌ల్లో చదువుకున్న విద్యార్థులు నేడు తల్లిదండ్రులుగా మారి, తమ పిల్లలకు తెలుగు నేర్పించేందుకు మన బడికి తీసుకురావడం విశేషం. ఇలా ఒక తరం నుంచి మరో తరానికి తెలుగు భాషా వారసత్వాన్ని అందిస్తున్న ఏకైక వేదికగా ఇది నిలిచింది. సెప్టెంబరు చివరి వరకు నూతన ప్రవేశాలు (అడ్మిషన్లు) అందుబాటులో ఉంటాయని, సమీపంలోని మన బడి కేంద్రాలను సందర్శించి పిల్లలను చేర్పించాలని కోరారు.

“మీ మద్దతే మన సమాజం అభివృద్ధి చెందడానికి ఉత్తమ మార్గం. మీ స్నేహితులు తమ పిల్లలను మన బడిని ప్రత్యక్షంగా అనుభవించేలా ప్రోత్సహించండి. మరో కుటుంబాన్ని మన బడికి అనుసంధానించి, వారి పిల్లలను ఈరోజే మనబడిలో నమోదు చేయమని ప్రోత్సహించండి” అని సిలికానాంధ్ర మన బడి అధ్యక్షుడు, డీన్ చమర్తి రాజు పిలుపునిచ్చారు.



# మెరిసి... మురిసి...

**అట్లాంటాలో ‘80ల నాటి రీట్రో హంగామా**

**స్వాతి చెన్నూరి బర్త్‌డే వేడుకలో మహిళల సందడి**

**అట్లాంటా (జార్జియా):** అట్లాంటా నగరం 1980ల నాటి వర్ణరంజిత శోభ, మధురమైన సంగీతం, అప్పటి ఫ్యాషన్, జ్ఞాపకాలతో మురిసింది. ప్రముఖ అట్లాంటా నివాసి స్వాతి చెన్నూరి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆ ప్రాంతానికి చెందిన మహిళలంతా కలిసి అత్యంత ఉత్సాహంగా ‘రీట్రో 80S’ థీమ్‌తో ప్రత్యేక వేడుక నిర్వహించారు. స్నేహం, ఆనందం, చిరునవ్వులు, సంగీతం... కలనేతగా సాగిన ఉత్సవం అతిథులందరినీ విశేషంగా ఆకట్టుకుంది. వేడుకకు విచ్చేసిన మహిళలు ‘80ల నాటి శైలిని ప్రతిబింబించే వర్ణ రంజితమైన దుస్తులు, నాటి క్లాసిక్ హెయిర్‌స్టైల్స్, మెరిసే ఆభరణాలు ధరించి నాటి జ్ఞాపకాలను పునరావృతం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సరదా ఆటలు, సంగీతం, డాన్సులు, రుచికరమైన విందు అతిథులకు ఎనలేని ఉత్సాహాన్ని అందించాయి. ఆనాటి క్లాసిక్ పాటలకు అందరూ ఉత్సాహంగా అడుగులేస్తూ వేడుకను ప్రత్యేకంగా మార్చారు. కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు, అతిథులు స్వాతి చెన్నూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషం ఉండాలని ఆకాంక్షించారు.





# గణపతి బప్పా మోరియా





## లండన్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా వినాయక చవితి

**లండన్:** లండన్‌లోని సుట్టన్, క్రోయ్‌డాన్ ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు లండన్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తెలుగు కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేకంగా ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుడికి వేదమంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. చిన్నారులు, పెద్దలు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులందరికీ ఉచిత అన్నదానం చేశారు. తెలుగు కుటుంబాలన్నీ ఒకేచోట చేరడంతో వేడుకల ప్రాంగణం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంతో శోభాయమానంగా మారింది. పూజల అనంతరం మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో పాటు భక్తులు కోలాటాల నడుమ గణనాథుని ఊరేగింపుగా బెడ్డింగ్‌టన్ పార్కు వద్దకు తీసుకెళ్లారు. గణపతి బప్పా మోరియా అంటూ గణేశుడిని నదిలో నిమజ్జనం చేశారు. 'గణపతికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాం. సామూహిక భాగస్వామ్యం, సాంస్కృతిక ప్రదర్శనలతో వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా జరిగాయి. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు ఇటువంటి ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయి" అని లండన్ ఉత్సవ సమితి ప్రతినిధి భాస్కర్‌రావు అమ్మినేని చెప్పారు. కార్యక్రమంలో మురళీకృష్ణ చెరుకూరి, వెంకట్ కంతేటి, మురళీ మైనేనిలతో పాటు లండన్ ఉత్సవ కమిటీ నిర్వాహక సభ్యులు పాల్గొన్నారు. నిర్వహణకు సహకరించిన వాలంటీర్లు, అన్నదానానికి సహకరించిన దాతలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్న చిన్నారులు, వారి తల్లిదండ్రులు, వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికీ లండన్ ఉత్సవ సమితి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.





## టోక్యోలో 'తాజ్' ఆధ్వర్యంలో ఉత్సాహంగా వేడుక

**ఓజిమా (టోక్యో):** జపాన్‌లోని తెలుగు సమాజానికి అండగా నిలుస్తున్న TAJ (Telugu Association of Japan) ఆధ్వర్యంలో వినాయక చవితిని ఘనంగా నిర్వహించారు. టోక్యోలోని ఓజిమా ప్రాంతంలో భక్తి శ్రద్ధలతో, భారతీయ సంస్కృతి సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబించేలా జరిపిన వేడుకలను జపనీయులు ఆసక్తిగా వీక్షించారు. భారతీయులు, జపాన్ ప్రజలు కలిసి పాల్గొనడం రెండు దేశాల మధ్య స్నేహం, సాంస్కృతిక పరస్పర అవగాహనకు ప్రతీకగా నిలిచింది. వినాయకుడికి ప్రత్యేక పూజలు, భక్తి, సాంస్కృతిక ప్రదర్శనలు జరిపారు. చిన్నారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. "ఎక్కడ ఉన్నా మన సంస్కృతి మనతోనే" అనే భావనతో.. జపాన్‌లోని తెలుగు కుటుంబాలు తమ పిల్లలకు భారతీయ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను పరిచయం చేశారు. ఉత్సవంలో పాల్గొన్న కుటుంబాలు, చిన్నారులు, తాజ్ సభ్యులు, స్థానిక జపనీయులు పరస్పరం వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. జపాన్‌లో భారతీయ, తెలుగు సంస్కృతిని కొనసాగిస్తూ జపాన్ సమాజంతో స్నేహపూర్వక సాంస్కృతిక వారధి నిర్మించడంలో తాజ్ కీలక పాత్ర పోషిస్తోందని నిర్వాహకులు చెప్పారు.




## గల్ఫ్ దేశాల్లో ప్రవాసీయుల భక్తి పారవశ్యం

**గల్ఫ్:** సౌదీ అరేబియాలోని దమ్మామ్‌లో తెలుగు ప్రవాసీ ప్రముఖుడు తేజ ఆధ్వర్యంలో జరిగిన చవితి వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు. రియాద్‌లో రంజీత్ చెట్లూరి నేతృత్వంలో తెలుగు కుటుంబాలు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశాయి.

**దుబాయ్:** వివిధ లేబర్ క్యాంపులు, అపార్ట్‌మెంట్లలో ప్రతిష్ఠించిన గణనాథులకు పూజల అనంతరం అన్నదానం జరిపి నిమజ్జనం చేశారు. రాస్ అల్ ఖైమాలోని మైత్రీఫామ్ (కేసరి)లో గణేశుడికి నిమజ్జనం జరిపారు. జబల్ అలీలోని హిందూ మందిరంలో విశిష్ఠ పూజలు నిరర్వహించారు.

**ఒమన్:** మస్కట్‌లోని శ్రీకృష్ణ, శివ మందిరాల్లో గుజరాతీలు, కన్నడిగులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నవరాత్రి ఉత్సవాల్లో తెలుగు ప్రవాసీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. బర్కా, వాదీ కబీర్, మౌబిల్లా, అజైబా, మిస్ఫా మున్సిపాలిటీల్లో పనిచేసే తెలుగు కార్మికులు తమ క్యాంపుల్లో ఉత్సవాలు జరుపుకున్నారు.

**బహ్రెయిన్:** ఇక్కడ చవితి ఉత్సవాలు గతంలో కంటే రెట్టింపు ఉత్సాహంతో జరిగాయి. తెలుగు కళా సమితి, పద్మశాలీ సంఘాలతో పాటు అహ్మద్ మన్సూర్, అబ్దుల్లా నాస్, పెప్సీ, ఎంపీసీ గ్రూప్, మ్యాజిక్ షైన్, స్టార్ గ్రూప్ క్యాంపుల్లో తెలుగువారు వేడుకలను వైభవంగా నిర్వహించారు.

స్థానిక పరిస్థితుల దృష్ట్యా ఈసారి కువైట్, ఖతార్ దేశాల్లో చవితి ఉత్సవాల ఆర్భాటం కొంత తగ్గింది.




## ఎడారి నేలపై విరిసిన 'తెలుగు'తనం

### రియాద్‌లో పండుగలా తెలుగు భాషా దినోత్సవం




**రియాద్:** ఎడారి నాట ఉపాధి కోసం వెళ్లిన తెలుగు ప్రవాసీయులు సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్-సాటా (ఎం) ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. రియాద్ నగరంలో సాటా (ఎం) వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లేషన్ నేతృత్వంలో రియాద్ శాఖ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్, మహిళా విభాగం నాయకురాలు శర్వాణి విద్యాధరణి నిర్వహించిన కార్యక్రమానికి భారతీయ ఎంబసీ దౌత్యవేత్త ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వదేశానికి దూరంగా ఉన్నా తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు 'సాటా' చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఏ దేశమేగినా ఎందు కాలిడినా అంటూ... ప్రపంచంలో ఏ మూలన ఉన్నా తెలుగు ప్రజలు తమ భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మల్లేషన్ ఉద్బోధించారు. వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగు ప్రజలు ఒకే వేదికపైకి వచ్చి తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం ముదావహమని రియాద్ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. తెలుగు భాషా దినోత్సవం తెలుగు ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడానికి ఉపకరిస్తుందని ఉపాధ్యక్షుడు నూర్‌ఉద్దీన్ అన్నారు. విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు పరస్పరం సహకరించుకోవాలని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవాలని, ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ప్రతి వ్యవస్థలో మహిళా శక్తి కీలకమని, తెలుగు భాషా దినోత్సవ నిర్వహణలో కూడా మహిళల పాత్ర ప్రముఖమని మహిళా అధ్యక్షురాలు శర్వాణి విద్యాధరిణి తన ప్రసంగంలో పేర్కొన్నారు. పరాయి గడ్డపై తెలుగుతనం తన్మయత్వం వర్ణనాతీతమని సంఘం ప్రముఖులు కోకిల ఒత్లూరి, లోకేష్ చెప్పారు. ఖాజా ముజ్మమీలోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. చిన్నారుల ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి. సౌదీలో ప్రముఖ తెలుగు గాయకుడు అంజద్ హుస్సేన్ ఆలపించిన పాటలు అందరి మనస్సులను దోచుకున్నాయి. కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన వీరవల్లి యోగేశ్వరరావు, సింగు నరేశ్, షహబాజ్, మిధున సురేశ్, ముదికొండ శంకర్, బూసి మురళీకృష్ణ, శ్రీచరణ్, పడాల శేఖర్, అస్లాం రోజదార్, రాం రేలంగి, జెద్దా అధ్యక్షుడు షౌకత్ అలీ, నిహారికలను మల్లేషన్ అభినందించారు.



# కేరళంలో భారీ వర్షాల బీభత్సం





## ఐదుగురి దుర్మరణం

కేరళంలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటం, బురద ప్రవాహాలు, ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందగా.. పలువురు గల్లంతయ్యారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. భారీ వర్షాలకు మలప్పురం జిల్లాలోని కొట్టపుళ నదికి వరదనీరు పోటెత్తింది. అయితే, ఆదివారం సాయంత్రం వాందూర్‌కు చెందిన ఐదుగురు స్నానం చేసేందుకు నదిలోకి దిగారు. ఒక్కసారిగా ఆకస్మిక వరద రావడంతో ఐదుగురూ కొట్టుకుపోయారు. వారిలో ఇద్దరు మృతి చెందగా.. మరో ఇద్దరు గల్లంతయ్యారు. ఒకరిని స్థానికులు ప్రాణాలతో కాపాడారు. సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని గల్లంతైన వారి కోసం గాలిస్తున్నాయి. మరోవైపు, కొట్టాయం జిల్లా వేలతుస్సేరి వద్ద ఆదివారం సాయంత్రం కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న తమిళనాడుకు చెందిన సంగీత అరుల్ లాల్ (35) అనే మహిళ మృతి చెందగా.. ఆమె స్నేహితురాలు తీవ్రంగా గాయపడింది. అలాగే, ఇడుక్కి జిల్లా కొట్టకంబూర్‌లో వర్షం కారణంగా నిన్న మధ్యాహ్నం ఓ షెడ్డులో తలదాచుకున్న ముగ్గురిపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. ఓ మహిళ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతోంది. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులకు కేరళం ముఖ్యమంత్రి వి.డి.సతీసన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాల్లో చిక్కుకున్న వారికి సహాయం అందించాలని ఆదేశించారు. ఈ మేరకు పరిస్థితిని అంచనా వేయడానికి విపత్తు నిర్వహణ అథారిటీ కమిషనర్ విఘ్నేశ్వరి.. ఇడుక్కి, కొట్టాయం జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఇడుక్కి, కొట్టాయం జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు, మరికొన్ని గంటల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.



# బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు యూపీలో బుల్డోజర్లతో ఘనస్వాగతం

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం బుల్డోజర్లతో ఘన స్వాగతం పలికింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన యూపీకి వెళ్లిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 21, 22 తేదీల్లో (సోమ, మంగళవారాల్లో) నితిన్ నబీన్ పర్యటన సాగనుంది. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి విచ్చేసిన బీజేపీ జాతీయ అధ్యక్షుడిని యూపీ సర్కార్ వినూత్నంగా స్వాగతించింది. మీరట్ టోల్ ప్లాజీ వద్ద బుల్డోజర్లతో వెల్‌కమ్ చెప్పింది. ఆ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో బీజేపీ ప్రత్యేక కసరత్తులు చేస్తోంది. పశ్చిమ యూపీపై దృష్టి సారించిన ఆ పార్టీ.. ఎన్నికల వ్యూహాల రచనలో పడింది. ఇందుకోసమే నితిన్ నబీన్ పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన ఈ రోజు మేరఠ్‌లోని ఐఎన్ఏ అమరవీరుల స్మారక చిహ్నానికి నివాళులర్పించనున్నారు. అలాగే సుభార్తి యూనివర్సిటీలో 'యువ సమ్మేళనం', 'శక్తి కేంద్ర సమ్మేళనం' కార్యక్రమాల్లో మాట్లాడనున్నారు. అనంతరం మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, క్షేత్రస్థాయి కార్యకర్తలతో నితిన్ నబీన్ భేటీ కానున్నారు. రేపటి పర్యటనలో ఆయన చారిత్రక ఔఘర్‌నాథ్, శాకంబరీ దేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

# ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా గాంధీకి చుక్కెదురు




ఢిల్లీ సెషన్స్ కోర్టులో కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి చుక్కెదురైంది. ఆమె ఓటరు నమోదు వివాదంలో ఢిల్లీ సెషన్స్ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ దాఖలైన ఫిర్యాదును కొట్టివేస్తూ మేజిస్ట్రేట్ కోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులను ప్రత్యేక న్యాయస్థానం రద్దు చేసింది. ఆ ఉత్తర్వులో తగిన కారణాలు లేవని పేర్కొంటూ.. ఫిర్యాదును చట్ట ప్రకారం.. మరోసారి పరిశీలించి, సరైన కారణాలతో కూడిన ఉత్తర్వులివ్వాలని మేజిస్ట్రేట్ కోర్టును ఆదేశించింది. సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటరు జాబితాలో ఆమె పేరు నమోదైందని న్యాయవాది వికాస్ త్రిపాఠి తన పిటిషన్‌లో ఆరోపించారు. ఆమె పేరు 1980లోనే ఢిల్లీ ఓటరు లిస్టులో ఉందని పేర్కొన్న ఆయన.. ఆ తర్వాత 1982లో పేరు తొలగించారని, 1983లో మరలా నమోదైందని వాదించారు. కానీ వాస్తవానికి ఆమె.. 1983లో భారత పౌరసత్వం పొందారని పేర్కొన్నారు. కాగా.. ఈ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు గతంలో తిరస్కరించింది. దీంతో ఆయన సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే.. దిగువ కోర్టు ఉత్తర్వులో ఫిర్యాదులోని ఆరోపణలకు అనుగుణంగా తగిన కారణాలేవీ నమోదవలేదని పేర్కొన్నారు. వీటిపై ఢిల్లీ పోలీసుల నుంచి స్టేటస్ రిపోర్ట్ కోరేందుకు తగిన అవకాశం ఇవ్వకుండానే మేజిస్ట్రేట్ తిరస్కరించిందన్నారు. దీంతో దర్యాప్తు అధికారి స్పందనను పూర్తిగా పరిశీలించకుండానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు న్యాయస్థానం అభిప్రాయపడింది. అందువల్ల ఫిర్యాదును తిరిగి మేజిస్ట్రేట్ కోర్టుకే పంపిస్తూ, ఈ అంశాన్ని కొత్తగా పరిశీలించాలని ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 29కు వాయిదా వేసింది.

# బీహార్‌లో బాలికపై లైంగిక దాడి

## ముగ్గురి అరెస్టు
## పోక్సో చట్టం కింద కేసు నమోదు

బీహార్‌లోని జాముయ్‌లో టెన్త్ క్లాస్ చదువుతున్న బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. పోక్సో చట్టం కింద వారిపై కేసు నమోదు చేశారు. బాలికతో పాటు ఆమె స్నేహితుడిని కూడా దుండగులు వేధించారు. శనివారం రాత్రి 7 గంటలకు జరిగిన ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియో చూసిన నెటిజన్లు.. దుండగులను వెంటనే అరెస్టు చేయాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోచింగ్ క్లాస్ నుంచి బాలిక, ఆమె స్నేహితుడు తమ ఇళ్లకు వెళ్తుండగా నిందితులు అడ్డుకున్నారు. తర్వాత బాలికను లైంగికంగా వేధించడం మొదలుపెట్టారు. ఆమెను అసభ్యంగా తాకారు. బాధితురాలు ఎంత ప్రాధేయపడినా వారు వదలలేదు. ఆమె తప్పించుకునేందుకు యత్నించగా.. ముఖానికి ముసుగు వేసుకున్న ఒకడు ఆమెను వెనుక నుంచి పట్టుకుని తీసుకెళ్లాడు. ఆమెను కాపాడేందుకు తన స్నేహితుడు ప్రయత్నించగా అతడిపైనా నిందితులు దాడి చేశారు. తర్వాత బాధితురాలిని బైక్‌పై ఎక్కించుకుని తీసుకునిపోయారు.



# మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి అడ్డుకట్ట

## నేడు ఢిల్లీలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ చీఫ్‌ల 3వ జాతీయ సదస్సు, ప్రారంభించనున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా

దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి అడ్డుకట్ట వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ చీఫ్‌ల 3వ జాతీయ సదస్సును మంగళవారం ఢిల్లీలో నిర్వహిస్తోంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. దేశంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తారు. ఇందులో భాగంగా 'డ్రగ్ ఫ్రీ ఇండియా' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయనున్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి 2026–29 నార్కోటిక్స్ కంట్రోల్ విజన్ డాక్యుమెంట్‌లో నిర్దేశించిన లక్ష్యాలపై సదస్సులో చర్చ జరగనుంది. రాష్ట్రాల్లో అమలవుతున్న చర్యలు, ఎదురవుతున్న సవాళ్లు, సమాచార మార్పిడి, దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పనిచేస్తున్న డ్రగ్ కార్టెల్స్‌ను గుర్తించి, వాటిని ఛేదించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ముఖ్యంగా కొత్త రకాల సింథటిక్ డ్రగ్స్, వాటి తయారీకి ఉపయోగించే సీక్రెట్ ల్యాబొరేటరీస్, అక్రమ సరఫరా నెట్‌వర్క్‌లను గుర్తించి అడ్డుకోవడంపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని జరుగుతున్న మాదకద్రవ్యాల అక్రమ రవాణా కూడా సదస్సులో కీలకం కానుంది. డార్క్‌నెట్ ద్వారా జరుగుతున్న డ్రగ్స్ విక్రయాలు, క్రిప్టోకరెన్సీ ఆధారిత లావాదేవీల వంటి నేరాలను గుర్తించడం, వాటిపై సమర్థంగా దర్యాప్తు చేయడం, నిందితుల ఆర్థిక నెట్‌వర్క్‌లను ఛేదించడం వంటివి ఇందులో ఉన్నాయి. 'యునైటెడ్ రిజాల్వ్ – షేర్డ్ రెస్పాన్సిబిలిటీ' అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ సదస్సు.. మాదకద్రవ్యాల నియంత్రణలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సంస్థలు సమష్టిగా పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది. హోంమంత్రి అమిత్ షా.. ఈ సదస్సుతో పాటు లఖ్‌నవూ, డెహ్రాడూన్‌లో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో జోనల్ కాంప్లెక్స్‌లకూ శంకుస్థాపన చేస్తారు. మాదకద్రవ్యాలపై నిఘా, దర్యాప్తు, వివిధ సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ మౌలిక వసతులు కీలక పాత్ర పోషించనున్నాయి. అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఏఎన్‌టీఎఫ్‌కు అవార్డు అందిస్తారు. పునరుద్ధరించిన ఎన్‌సీబీ వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించనున్నారు. ప్రజలకు నార్కోటిక్స్ నియంత్రణ సంబంధిత సమాచారాన్ని మరింత సమర్థంగా అందించేందుకు ఈ వెబ్‌సైట్ ఉపయోగపడనుంది.

# యునైటెడ్ రష్యా పార్టీ ఘనవిజయం

రష్యా: దిగువ సభకు (స్టేట్ దుమా) జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు పుతిన్ అనుకూల యునైటెడ్ రష్యా పార్టీ ఘన విజయం సాధించింది. చెప్పుకోదగిన ప్రతిపక్ష పార్టీలు లేకపోవడంతో పుతిన్ పార్టీ విజయం నల్లేరు మీద నడకలా మారింది. ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక రష్యాలో ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. రష్యా దిగువ సభలో మొత్తం 450 సీట్లు ఉంటాయి. వీటిలోని సగం సీట్లల్లో పార్టీలు అభ్యర్థులను పోటీలోకి దింపుతాయి. మిగిలిన సగం సీట్లలో (పార్టీ లిస్టు) ప్రజలు నేరుగా పార్టీలనే ఎంచుకుంటారు. పార్టీలకు వచ్చిన ఓట్ల ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుంది. 5 శాతానికి దిగువ ఓట్లు సాధించిన పార్టీలకు ఎలాంటి సీట్ల కేటాయింపు ఉండదు. రష్యా మీడియా కథనాల ప్రకారం, ఇప్పటివరకూ 90 శాతం ఓట్ల కౌంటింగ్ పూర్తైంది.



దుమాలోని మొత్తం సీట్లలో యునైటెడ్ రష్యా పార్టీకి 355 సీట్లు లభించగా కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ రష్యాకు 40 సీట్లు లభించాయి. లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి 25 సీట్లు, న్యూపీపుల్ పార్టీకి 20 సీట్లు దక్కాయి. ఈ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రజల

**❑ ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక ఇదే తొలిసారి**

మద్దతు పుతిన్‌కు దక్కిందని అధికార పార్టీ ఘనంగా ప్రకటించింది. ఇదిలా ఉంటే, తాజా విజయంతో పుతిన్ మరింత మంది రష్యన్లను సైన్యంలోకి చేర్చుకునే అవకాశం ఉందన్న భయాలు కూడా ఉన్నాయి. పుతిన్ మాత్రం అలాంటి ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. పార్లమెంటు దిగువ సభతో పాటు రష్యాలోని వివిధ ప్రాంతాలు, పుర పాలక సంస్థలు, గవర్నర్ల పరిధిలోని ప్రాంతాలకు ఎన్నికలు జరిగాయి. ముఖ్యంగా పోలింగ్ చివరి రోజున డ్రోన్ దాడులతో ఉక్రెయిన్ విరుచుకుపడింది. అయితే, ఉక్రెయిన్ దాడులను తాము సమర్థవంతంగా తిప్పి కొట్టామని రష్యా రక్షణ శాఖ తెలిపింది.

# హౌతీలపై దాడికి సిద్ధమై చివరికి యూటర్న్

అమెరికా: యెమెన్‌కు చెందిన హౌతీల దాడులతో సౌదీ అరేబియా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సహాయం కోరారు. హౌతీలపై సైనిక చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ట్రంప్ కూడా అంగీకరించారు. బాంబులు కూడా లోడ్ చేసి సిద్ధంగా ఉన్న సమయంలో ట్రంప్ మనసు మార్చుకున్నట్టు సమాచారం. హౌతీ బలగాలు యెమెన్‌లోని ఎర్ర సముద్రతీర ప్రాంతాల్లో, ముఖ్యంగా బాబ్ అల్-మందబ్ జలసంధి సమీపంలో ఆధిపత్యం సాధించడంతో సౌదీకి, అంతర్జాతీయ నౌకాయానానికి సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో ఎంబీఎస్ ఫోన్‌లో మాట్లాడి, హౌతీలపై ప్రత్యక్ష సైనిక చర్య తీసుకోవాలని కోరినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. అంతకుముందు కూడా ఎంబీఎస్ ట్రంప్‌తో ఈ అంశంపై మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. దీంతో ట్రంప్



హౌతీలపై దాడులకు సిద్ధమయ్యారు. ట్రంప్ ఆదేశాల తర్వాత అమెరికా సైనిక కమాండర్లు హౌతీ స్థావరాలకు సంబంధించిన లక్ష్యాలను ఖరారు చేశారు. దాడులకు ఎంపిక చేసిన అమెరికా యుద్ధ విమానాలకు బాంబులను కూడా లోడ్ చేశారు. దాడులకు దాదాపు సిద్ధంగా ఉన్న సమయంలో ట్రంప్ మరోసారి తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. దాడులు వద్దని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం హౌతీలపై వైమానిక దాడులు ఉండవని అమెరికా అధికారులు తెలిపారు. ట్రంప్ నిర్ణయం వెనుక పలు అంశాలు ఉన్నట్లు సమాచారం. అమెరికా ఇప్పటికే ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధంలో నిమగ్నమై ఉంది. ఈ సమయంలో యెమెన్‌లో హౌతీలపై మరో సైనిక చర్య వల్ల అమెరికా బలగాలపై అదనపు భారం పడే అవకాశం ఉంది. అలాగే సౌదీ అరేబియా తరపున హౌతీలపై నేరుగా యుద్ధంలోకి దిగడాన్ని అమెరికా అధ్యక్షుడి సన్నిహితులు వ్యతిరే కించినట్లు తెలుస్తోంది. దీంతో హౌతీలపై సైనిక చర్యలకు ట్రంప్ ప్రస్తుతానికి వెనకడుగు వేసినట్టు సమాచారం. అయితే ఈ నిర్ణయం శాశ్వతమా లేదా తాత్కాలికమా అన్నది స్పష్టంగా లేదు.

# వైఖరి మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు

అమెరికా: ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమ షరతులను అంగీకరించకపోతే అమెరికాతో పూర్తిస్థాయి యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ తన వైఖరిని మార్చుకోకపోతే భారీ పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా 'ఫాక్స్ న్యూస్'తో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్ విషయంలో తాను ప్రస్తుతం కీలక నిర్ణయం తీసుకునే దశలో ఉన్నట్లు చెప్పారు. ఇరాన్ యుద్ధం విషయంలో నిర్ణయం తీసుకునేందుకు ప్రస్తుతం మూడు మార్గాలు తన ముందున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌ను



పూర్తిగా నాశనం చేయడం, ఆ దేశాన్ని ఆర్థికంగా కుప్పకూలేలా చేయడం లేదా ఒప్పందం కుదుర్చుకోవడం వంటి అవకాశాలను ఆయన ప్రస్తావించారు. అలాగే సమీప భవిష్యత్తులో చాలా పెద్ద విషయాలు జరగబోతున్నాయని చెప్పారు. అంతకు

**ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక**

ముందు ఇరాన్ కూడా అమెరికాకు గట్టి హెచ్చరికలు చేసింది. అమెరికా దాడి చేస్తే గతం కంటే మరింత తీవ్రంగా ప్రతిస్పందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పేర్కొంది. ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ మాట్లాడుతూ.. యుద్ధం అన్ని రకాలుగానూ ముగియడం, స్తంభింపజేసిన నిధులను విడుదల చేయడం, నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేయడం వంటి షరతులను అమెరికాకు మధ్యవర్తుల ద్వారా పంపినట్లు తెలిపారు. తమ డిమాండ్లు అంగీకరించకపోతే యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.




## బాలిస్టిక్ క్షిపణులు పరీక్షించిన ఉత్తర కొరియా

**- దక్షిణ కొరియా, జపాన్ ఆందోళన**

సియోల్: ఉత్తర కొరియా మూడు గంటల వ్యవధిలో రెండు బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది. తూర్పు తీరంలోని వోన్సాన్ ప్రాంతం నుంచి ప్రయోగించిన ఈ క్షిపణుల్లో ఒకటి 450, మరొకటి 600 కిలోమీటర్లు ప్రయాణించి సముద్ర జలాల్లో పడిపోయాయి. దీనిపై దక్షిణ కొరియా ఆందోళన వ్యక్తం చేసింది. వెంటనే బాలిస్టిక్ క్షిపణి పరీక్షలు నిలిపివేయాలని డిమాండ్ చేసింది. క్షిపణి ప్రయోగాలు తమ దేశ భద్రతకు విఘాతం కలిగిస్తాయని జపాన్ కూడా ఆందోళన వ్యక్తం చేసింది.

# అంతరిక్ష రంగంలో చైనా మరో అద్భుతం

**రెండురోజుల వ్యవధిలో నాలుగు ప్రయోగాల విజయవంతం**



చైనా: అంతరిక్ష రంగంలో చైనా మరోసారి తన సత్తా చాటింది. కేవలం రెండురోజుల వ్యవధిలో నాలుగు రాకెట్ ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించింది. వీటిల్లో ప్రభుత్వ సంస్థలతో పాటు, ప్రైవేటు సంస్థల రాకెట్ ప్రయోగాలు కూడా ఉండటం విశేషం. శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలు, భూపరిశీలన కోసం చైనా సంస్థలు సెప్టెంబర్ 15, 16 తేదీల్లో ఈ ప్రయోగాలను మూడు వేర్వేరు వేదికల నుంచి దిగ్విజయంగా నిర్వహించాయి. అవసరాల మేరకు త్వరిత గతిన శాటిలైట్‌లను ప్రయోగించే సత్తా తమకు ఉందని చైనా మరోసారి నిరూపించింది. సెప్టెంబర్ 15న జికువాన్ శాటిలైట్ లాంఛ్ సెంటర్‌లో తొలి ప్రయోగం విజయవంతమైంది. ప్రైవేటు సంస్థ లాండ్‌స్పేస్ అభివృద్ధి చేసిన జుక్యు-2ఈ రాకెట్ పది ఉపగ్రహాలను దిగ్విజయంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. శాటిలైట్ ఆధారిత బ్రాడ్‌బాండ్ సేవల కోసం ఉద్దేశించిన కియాన్‌ఫాన్ నెట్‌వర్క్ కోసం ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ నెట్‌వర్క్‌లో భాగంగా మొత్తం 10 వేల బ్రాడ్‌బాండ్ శాటిలైట్‌లను కక్ష్యలోకి ప్రవేశపెట్టాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది. అదే రోజున ఓరియన్ స్పేస్ అనే ప్రైవేటు సంస్థకు చెందిన గ్రావిటీ-1 రాకెట్‌తో మరో తొమ్మిది కియాన్‌ఫాన్ రాకెట్లను దిగ్విజయంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. ప్రపంచంలో ఘనరూప ఇంధనాన్ని వినియోగించే శక్తిమంతమైన రాకెట్‌గా గ్రావిటీ-1కు పేరుంది. సముద్రంలోని నౌక నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగించడం గమనార్హం.

# అఫ్ఘాన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులు

**కునార్ ప్రాంతంలో ముగ్గురి మృతి**



పాకిస్థాన్: అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులు జరిపింది. సోమవారం తెల్లవారుజామున అఫ్ఘాన్‌లోని కునార్, పక్తికా ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని యుద్ధవిమానాలతో పాక్ బాంబుల వర్షం కురిపించింది. పక్తికాలోని రెండు ప్రాంతాల్లో పాకిస్థాన్ ఎయిర్‌స్ట్రైక్స్ నిర్వహించింది. ఇక్కడ ఆస్తి నష్టం వాటిల్లినప్పటికీ ప్రాణనష్టం జరగలేదు. అయితే కునార్‌లో జరిపిన దాడుల్లో మాత్రం ముగ్గురు మృత్యువాతపడ్డారు. అలాగే పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా అఫ్ఘాన్, పాక్ సరిహద్దు ప్రాంత ప్రజలను ఈ దాడులు ఆందోళనలోకి నెట్టేశాయి. ఈ రెండు దేశాల మధ్య కొంతకాలంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్ దాడులు చేసింది. ఈ దాడుల కారణంగా అమాయక పౌరులు మరణిస్తు న్నారు. ఐక్యరాజ్యసమితి సహాయ మిషన్ నివేదిక ప్రకారం ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు సరిహద్దు హింసలో 57 మంది మరణించగా, 342 మంది గాయపడ్డారు. వైమానిక దాడుల కారణంగానే పౌరులు మృతి చెందుతున్నారని ఆ నివేదిక తెలిపింది. పక్తికా, కునార్ ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఎయిర్ స్ట్రైక్స్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని వివరించింది.

## ఇటలీ పాఠశాలల్లో బుర్ఖా, హిజాబ్‌లపై నిషేధం!

రోమ్: ఇటలీ పాఠశాలల్లో బుర్ఖా, హిజాబ్‌లను నిషేధించాలని ప్రధాని జార్జియా మెలోనీ యోచిస్తున్నారు. ముఖాన్ని కప్పి ఉంచే బుర్ఖా, హిజాబ్‌లను అనుమతించరాదని భావిస్తున్నారు. స్త్రీ-పురుష సమానత్వానికి సంబంధించిన నిబంధనలు పాటించాల్సిందేనని ఆమె అభిప్రాయ పడ్డారు. అంతేకాదు తరగతుల్లో విదేశీ విద్యార్థుల సంఖ్యను పరిమితం చేయాలని కూడా ప్రతిపాదిస్తున్నారు. సొంత దేశంలో ఇటలీ విద్యార్థులు తాము మైనార్టీలమని భావించే పరిస్థితి రాకూడదని మెలోనీ చెప్పారు. ఇతర దేశాల నుంచి వలస వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఇటాలియన్ భాష తప్పనిసరి నేర్చుకోవాలనే నిబంధన తీసుకురానున్నారు.





## 13 ఏళ్లకే చైనా అథ్లెట్‌కు స్వర్ణం

ఆసియా క్రీడల్లో 13 ఏళ్ల వయసులోనే సంచలనం సృష్టించిం ది చైనాకు చెందిన యంగ్ అథ్లెట్. స్విమ్మింగ్‌లో యు జిడి అనే బాలిక స్వర్ణ పతకం సాధించి అందరి దృష్టినీ ఆకర్షించింది. మహిళల 200 మీటర్ల బటర్‌ఫ్లై ఫైనల్‌లో 2:05.08 టైమింగ్‌తో పసిడిని ముద్దాడి చరిత్ర సృష్టించింది. యు జిడి తన ప్రత్యర్థి చాంగ్ మోహాన్ కంటే మూడు సెకన్లకు ముందుగానే రేసును ముగించింది. ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించిన అత్యంత పిన్న వయస్కురాలిగా రికార్డు నెలకొల్పింది. ఈ క్రమంలో చైనాకే చెందిన స్టార్ స్విమ్మర్ జాంగ్ యుఫెయి రికార్డును బద్దలు కొట్టిం ది. ఇప్పటికే ప్రపంచ వేదికపై యు జిడి తన ముద్ర వేసింది. 2025 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో చైనా రిలే జట్టులో భాగంగా కాంస్య పతకం సాధించి.. స్విమ్మింగ్ చరిత్రలో ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకం గెలిచిన అత్యంత పిన్న వయస్కురాలిగా రికార్డు సృష్టించింది. అయితే ఆసియా క్రీడల స్వర్ణం ఆమెకు మరింత ప్రత్యేకం. ఎందుకంటే ఇది ఆమె కెరీర్‌లో తొలి ప్రధాన వ్యక్తిగత టైటిల్. అది కూడా ఆసియా క్రీడల రికార్డుతో సాధించడం విశేషం.

**ఒలింపిక్స్‌పై కన్ను..**

ఈ విజయంతో సంతృప్తి చెందడం లేదని ఈ 13 ఏళ్ల స్విమ్మర్ చెబుతోంది. 'నేను ఇంకా వేగంగా ఈదాలని కోరుకుంటున్నా. ఈ పోటీల్లో నా టైమింగ్‌ను 0.9 సెకన్లు మెరుగుపరుచుకున్నా. మళ్లీసారి ఇంకా మెరుగ్గా రాణిస్తానని నమ్ముతున్నా. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం సాధించడమే నా లక్ష్యం. ప్రతిరోజూ కష్టపడి శిక్షణ తీసుకుంటున్నా. విజయం ఒక్కరోజులో రాదు' అని యు జిడి పేర్కొంది.

## మార్షల్ ఆర్ట్స్‌లో సుచితకు కాంస్యం

**ఫైనల్‌కు వెళ్లకపోవడం వెనుక వింత రూల్!**



భారత మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ అథ్లెట్ సుచిక తరియల్ చరిత్ర సృష్టించింది. మహిళల 60 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించి ఆసియా క్రీడల్లో భారత ఎంఎంఏకు తొలి పతకాన్ని అందించింది. అయితే సెమీఫైనల్లో సింగపూర్‌కు చెందిన హుయ్ హూన్ టియో చేతిలో ఓటమి పాలవడంతో స్వర్ణ పతక పోరుకు దూరమైంది. సెమీఫైనల్‌లో సుచిక, టియో మధ్య హోరాహోరీ పోరు జరిగింది. నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా విజేత ఎవరో తేలలేదు. దీంతో పోరు ఓవర్‌టైమ్‌కు వెళ్లింది. మ్యాచ్ డ్రా ముగిసినప్పటికీ చివరకు సింగపూర్ అథ్లెట్‌ను విజేతగా ప్రకటించారు.

**డ్రా అయినా.. సుచిక ఎందుకు ఓడినట్లు?**

ఇక్కడే ఆసియా క్రీడల వీహీూ నిబంధనలోని ఆసక్తికరమైన అంశం తెరపైకి వచ్చింది. నిర్దిష్ట సమయం వరకూ ఇద్దరి స్కోర్లు సమంగా నిలిచినా.. టియో ఆధిపత్యం ప్రదర్శించిందని ముగ్గు రు రిఫరీలు భావించారు. దీంతో ఆమెను విజేతగా ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. ఈ ఫలితంపై భారత బృందం అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో పది మంది అధికారులు రివ్యూ చేసి మ్యాచ్ డ్రా అయినట్లు ప్రకటించారు. పోరు డ్రాగా ముగిసినప్పుడు అమల్లోకి వచ్చే టైబ్రేక్ నిబంధన ప్రకారం.. తక్కువ బరువు ఉన్న అథ్లెట్‌ను విజేతగా ప్రకటిస్తారు. సుచిక తరియల్ తన ప్రత్యర్థి కంటే 700 గ్రాములు ఎక్కువ బరువు ఉండటంతో.. ఈ నిబంధన ఆమెకు ప్రతికూలంగా మారింది. దీంతో సింగపూర్ అథ్లెట్ టియోను విజేతగా ప్రకటించారు. ఫలితంగా సుచిక ఫైనల్‌కు చేరే అవకాశాన్ని కోల్పోయి కాంస్య పతకంతో సరిపెట్టుకుంది.

# న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్..

**రిజర్వ్ ఓపెనర్ రేసులో సాయి సుదర్శన్**

గాయం బారిన పడిన భారత యువ బ్యాటర్ సాయి సుదర్శన్ కోలుకున్నాడు. ఆస్ట్రేలియా-ఎ, భారత్-ఎ మధ్య మంగళవారం నుంచి ప్రారంభం కానున్న నాలుగు రోజుల ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో అతడు ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. ఈ మ్యాచ్‌లో రాణించి న్యూజిలాండ్ పర్యటనకు భారత టెస్టు జట్టులో రిజర్వ్ ఓపెనర్ స్థానాన్ని దక్కించుకోవాలని భావిస్తున్నాడు. సాయి సుదర్శన్ ఇప్పటివరకు భారత్ తరఫున ఏడు టెస్టులు ఆడాడు. అయితే ఆ మ్యాచ్‌ల్లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఇటీవల శ్రీలంక పర్యటనలో భారత్- ఎ తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగిన అతడు రెండు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో వరుసగా 132, 168 పరుగులు చేశాడు. అయితే ఆ తర్వాత కాలికి ఫ్రాక్చర్ కావడంతో టెస్టు సిరీస్‌కు దూరమయ్యాడు. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సుమారు ఆరు వారాల పాటు పునరావాసం తీసుకుని తాజాగా పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు.



**రిజర్వ్ ఓపెనర్ స్థానం కోసం..**

భారత్ టెస్టు జట్టులో రిజర్వ్ ఓపెనర్ స్థానం కోసం సుదర్శన్‌తో పాటు అమన్ మొఖాడే కూడా పోటీ పడుతున్నాడు. మరోవైపు భారత్-ఎ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న దేవదత్ పడిక్కల్ శ్రీలంకలో జరిగిన గత సిరీస్‌లో రెండు సెంచరీలు సాధించి టెస్టు జట్టులో మూడో స్థానాన్ని దాదాపు ఖాయం చేసుకున్నాడు. దీంతో సుదర్శన్ మరోసారి ఓపెనింగ్ స్థానంపై దృష్టి పెట్టాల్సి వచ్చింది. భారత టెస్టు జట్టులో వన్‌డౌన్ బ్యాటర్, రిజర్వ్ స్పిన్నర్ స్థానాలపై సెలెక్టర్లు దృష్టి సారించారు. జనవరి చివరి వారం నుంచి మార్చి తొలి వారం వరకు జరగనున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నేపథ్యంలో ఈ స్థానాలకు ప్రాధాన్యం పెరిగింది.

**రెండు లక్ష్యాలతో సిరీస్..**

ఆస్ట్రేలియా-ఎ పర్యటనకు భారత్ రెండు ప్రధాన లక్ష్యాలతో సిద్ధమవుతోంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఐదు టెస్టులు ఉండ టంతో.. ఆటగాళ్లకు గాయాలు లేదా ఫిట్‌నెస్ సమస్యలు తలెత్తిన పుడు వారి స్థానాలను భర్తీ చేయగల ఆటగాళ్లను గుర్తించడం ఒక లక్ష్యం. అదే సమయంలో న్యూజిలాండ్‌లో జరగనున్న మూడు టెస్టుల పర్యటనకు ఎంపిక చేసేందుకు ఆటగాళ్లను కూడా సెలెక్టర్లు పరిశీలించనున్నారు.

# భారత్-జపాన్ స్పెషల్ టీ20కి టైఫూన్ ముప్పు

భారత క్రికెట్ జట్టు చారిత్రక మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. మంగళవారం భారత్, జపాన్ పురుషుల జట్లు తొలిసారి అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో తలపడనున్నాయి. 75 ఏళ్ల దౌత్య అనుబంధానికి గుర్తుగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే జపాన్‌లో టైఫూన్ ప్రభావంతో భారీ వర్షాలు, తుపాను పరిస్థితులు నెలకొనడంతో ఈ మ్యాచ్‌పై వాతావరణ ప్రభావం ఉంటుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారత్-జపాన్ స్పెషల్ టీ20 మ్యాచ్ సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనుంది. ఈ స్టేడియం కాంటో ప్రాంతంలోని టోచిగి ప్రిఫెక్చర్‌లో ఉంది. తుపాను ప్రభావం ఈ ప్రాంతంపైనా ఉండే అవకాశం ఉండటంతో మ్యాచ్ నిర్వహణపై సందేహాలు తలెత్తాయి. జపాన్ వాతావరణ సంస్థ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కొండచరియలు విరిగిపడటం, బలమైన గాలులు, వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. అయితే ప్రస్తుతం వాతావరణ అంచనాల ప్రకారం.. మంగళవారం మ్యాచ్‌కు దీర్ఘకాలికంగా భారీ వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. సోమవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ.. మంగళవారం ఉదయం వాతావరణ పరిస్థితులు మెరుగుపడే సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఎండ కూడా కనిపించే అవకాశం




ఉంది. అయితే మధ్యాహ్నం సమయంలో చిరుజల్లులు పడే అవకాశాలు ఉండటంతో.. మ్యాచ్‌కు స్వల్ప అంతరాయం కలగొచ్చు. అయితే మ్యాచ్ పూర్తిగా రద్దయ్యేంత స్థాయిలో సుదీర్ఘమైన భారీ వర్షం సూచనలు కనిపించడం లేదని తెలుస్తోంది.

# ఆసియా గేమ్స్‌లో మాధవన్ కుమారుడి ఓటమి

ఆసియా క్రీడల్లో భారత స్విమ్మింగ్ బృందానికి మరోసారి నిరాశ ఎదురైంది. నటుడు ఆర్.మాధవన్ కుమారుడు వేదాంత్ పాల్గొన్న పురుషుల 4x200 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే జట్టు ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. కేవలం 0.2 సెకన్ల తేడాతో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయింది. దీంతో వేదాంత్ తన నిరాశను సోషల్ మీడియాలో పంచుకోగా.. తండ్రి మాధవన్ స్పందించా డు. సాజన్ ప్రకాశ్, దక్షన్ శశికుమార్, అనీష్ సునీల్‌తో కలిసి వేదాంత్ భారత రిలే జట్టులో బరిలోకి దిగాడు. సోమవారం జరిగిన క్వాలిఫికేషన్‌లో భారత జట్టు 7:24.32 సెకన్లలో రేసును పూర్తి చేసి 13 జట్లలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. టాప్-8 జట్లు మాత్రమే ఫైనల్‌కు అర్హత సాధించా యి. ఎనిమిదో స్థానంలో నిలిచిన ఖతార్ 7:24.10 టైమింగ్ నమోదు చేసింది. దీంతో భారత్ కేవలం 0.22 సెకన్ల తేడాతో ఫైనల్ అవకాశాన్ని కోల్పోయింది. దీంతో వేదాంత్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో తన నిరాశను వ్యక్తం చేశాడు. '0.2 సెకన్ల తేడాతో ఫైనల్ మిస్ అయ్యాం. భారత జట్టులో అత్యుత్తమ టైమింగ్‌కు 0.5 సెకన్ల దూరంలో ఉన్నాను' అంటూ వేదాంత్ పోస్టు చేశాడు. ఈ స్టోరీని మాధవన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. గ్రాటిట్యూడ్ ఎమోజీని జత చేశాడు. కొడుకు ప్రదర్శ నపై



గర్వంగా ఉన్నాననే భావాన్ని ఆయన తన స్పందన ద్వారా తెలియజేశాడు. వేదాంత్‌కు ఇంకా రెండు వ్యక్తిగత ఈవెంట్లు ఉన్నాయి. సెప్టెంబర్ 23న 200 మీటర్ల ఫ్రీస్టైల్, సెప్టెంబర్ 25న 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో అతడు పోటీపడనున్నాడు.

# అమరావతికి మరో గెలుపు



మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో అమరావతి ఈ చాంపియన్స్ వరుసగా రెండో విజయం సాధించింది. ఆదివారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో అమరావతి 7 వికెట్లతో రాయలసీమ జెన్ స్టార్స్‌ను ఓడించింది. తొలుత అమరావతి 20 ఓవర్లలో 3 వికెట్లకు 163 పరుగులు చేసింది. రంగలక్ష్మి (50), దీక్ష (48), అనూష (46) రాణించారు. ఛేదనలో రాయలసీమ 20 ఓవర్లలో 156/9 స్కోరుకే పరిమితమై ఓటమిపాలైంది. గ్రీష్మ (39) టాప్ స్కోరర్. సాయి పూజిత 4, దేవిక 2 వికెట్లు తీశారు. అనంతరం జరిగిన మరో మ్యాచ్‌లో గోదావరి గోల్డెన్ ఈగల్స్ 10 పరుగుల తేడాతో వైజాగ్ ఫైర్‌బర్డ్స్‌పై గెలిచింది. మొదట బరిలోకి దిగిన గోదావరి.. పెరీరా (61 నాటౌట్) సత్తా చాటడంతో 20 ఓవర్లలో 9 వికెట్లకు 134 పరుగులు చేసింది. ఛేదనలో వైజాగ్ జట్టు 20 ఓవర్లలో 124/6 స్కోరు మాత్రమే చేసి ఓడింది.

# బాలయ్య డైలాగ్‌తో సినిమా టైటిల్...

### - ఇప్పుడు బాలయ్య వాయిస్‌తో ట్రైలర్!




"డోంట్ ట్రబుల్ ద ట్రబుల్.. ఇఫ్ యూ ట్రబుల్ ద ట్రబుల్.. ట్రబుల్ ట్రబుల్స్ యూ.. ఐయామ్ నాట్ ద ట్రబుల్.. ఐయామ్ ద ట్రూత్".. నందమూరి బాలకృష్ణ చెప్పిన ఈ డైలాగ్ ఎంత పాపులర్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సినిమా డైలాగ్‌గా మొదలైనది.. మీమ్స్‌లోనూ వైరల్ అయింది. ఇప్పుడు ఏకంగా ఓ సినిమా టైటిల్‌గా మారిపోయింది. అంతే కాదు.. ఆ టైటిల్‌తో తెరకెక్కుతున్న సినిమాలో బాలయ్యే భాగమవుతుండటం ఆసక్తికరంగా మారింది. మలయాళ స్టార్ ఫహాద్ ఫాజిల్ కథానాయకుడిగా ఆర్కా మీడియా వర్క్స్ సంస్థ నిర్మిస్తున్న చిత్రం 'డోంట్ ట్రబుల్ ద ట్రబుల్'. ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటికే ఈ సినిమా టైటిల్ సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచగా.. ఇప్పుడు ట్రైలర్‌తో మరో సర్‌ప్రైజ్ ఇవ్వడానికి చిత్రబృందం సిద్ధమైంది. ఈ సినిమా ట్రైలర్‌కు నందమూరి బాలకృష్ణ వాయిస్ ఓవర్ అందించనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నారు.దీంతో ట్రైలర్‌లో బాలయ్య వాయిస్ ఎలా ఉండబోతుంది? ఆయన వాయిస్ ఓవర్ సినిమాపై ఎలాంటి ఆసక్తిని పెంచుతుంది. బాలకృష్ణకు ఆర్కా మీడియా సంస్థతో పాటు నిర్మాత కార్తికేయ తోనూ మంచి అనుబంధం ఉంది. ఈ నేపథ్యంలోనే ట్రైలర్‌కు వాయిస్ ఓవర్ అందించేందుకు బాలయ్య ముందుకు వచ్చారట. మరోవైపు ఈ సినిమాకు దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి కూడా తనవంతుగా క్రియేటివ్ ఇన్‌పుట్స్ అందించినట్లు సమాచారం. సినిమా ప్రమోషన్స్‌ను కూడా సాధారణ పద్ధతికి భిన్నంగా నిర్వహించాలని చిత్రబృందం భావిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. అయితే ఆ సమయంలో ఫహాద్ ఫాజిల్ అందుబాటులో లేకపోవడంతో ఆయన పాల్గొన లేదు. ఈసారి మాత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ఫహాద్ ఫాజిల్ హాజరుకానున్నారు.

# ఒకే ఫ్రేమ్‌లో అక్కినేని కుటుంబం



నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు తెలుగు చిత్రపరిశ్రమకు అందించిన సేవలు అపారమైనవి. ఏడు దశాబ్దాలకు పైగా సాగిన ఆయన సినీ ప్రస్థానంలో ఎన్నో మరపురాని, అద్భుతమైన పాత్రలను పోషించారు. దేవదాసు, మాయాబజార్, మిస్సమ్మ, దసరా బుల్లోడు, ప్రేమాభిషేకం, ప్రేమ్ నగర్, మేఘసందేశం వంటి కావ్యాల్లాంటి సినిమాలు ఆయన నటనా విశ్వరూపానికి నిదర్శనాలు. జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో ఏ పాత్ర చేపట్టినా అందులో జీవించి, తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని, ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు. ఈ మహానటుడు 1923 సెప్టెంబర్ 20న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణా జిల్లాలోని వెంకటరాఘవాపురం గ్రామంలో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. చిన్నతనంలోనే నాటకాల పట్ల ఉన్న ఆసక్తితో రంగాస్థలంపై నటుడిగా ప్రయాణం ప్రారంభించి, ఆ తర్వాత వెండితెరకు పరిచయమయ్యారు. సుదీర్ఘ కాలం పాటు తెలుగు ప్రేక్షకులను తన నటనతో అలరించిన ఏఎన్నార్, క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ 2014 జనవరి 22న హైదరాబాదులో తుదిశ్వాస విడిచారు. ఆయన జననం నుండి నిర్యాణం వరకు సాగిన ప్రయాణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఇక ప్రతి ఏడాది ఏఎన్నార్ జయంతిని అక్కినేని కుటుంబం ఎంతో గ్రాండ్‌గా జరుపుకుంటుంది. తాజాగా ఆయన జయంతిని పురస్కరించుకుని అక్కినేని కుటుంబ సభ్యులందరూ ఒకచోటకు చేరారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులందరూ కలిసి దిగిన ఒక అరుదైన గ్రూప్ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతూ అక్కినేని అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలో అక్కినేని నాగార్జున, ఆయన సతిమణి అమల అక్కినేనిలతో పాటు యంగ్ హీరోలు నాగచైతన్య, అఖిల్ అక్కినేని వారి భాగస్వాములు శోభిత ధూళిపాళ, జైనబ్ తో కలిసి నవ్వుతూ కనిపించారు. వీరితో పాటు సుమంత్, సుప్రియ, అక్కినేని వెంకట్, అక్కినేని నాగ సుశీల, ఇతర కుటుంబ సభ్యులు, చిన్నారులు అందరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం అక్కినేని ఫ్యాన్స్‌కు పండగలా అనిపిస్తోంది. ఏఎన్నాఆర్ వారసత్వాన్ని, ఆయన అందించిన సినీ రంగానికి చెందిన సేవలను గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులు ఈ వేడుకను నిర్వహించారు. మూడు తరాల అక్కినేని కుటుంబ సభ్యులందరూ ఒకేచోట చేరిన ఈ ఫోటో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలవడంతో పాటు, ది రియల్ క్లాసీ అక్కినేని ఫ్యామిలీ.. చూడడానికి రెండు కళ్ళు సరిపోవడం లేదు అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

# బంధం బలంగా ఉండాలంటే..

### - హీరోయిన్ కాజల్ షాకింగ్ కామెంట్స్



'మనిషి జీవితంలో స్మార్ట్‌ఫోన్ ఒక భాగమైపోయింది. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు చాలామంది ఫోన్‌తోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. సోషల్ మీడియా, చాటింగ్, రీల్స్ అంటూ గంటల తరబడి స్క్రీన్ ముందే ఉంటున్నారు. అయితే ఈ అలవాటు క్రమంగా మనుషుల మధ్య ఉన్న అను బంధాలపై ప్రభావం చూపుతోందని' సినీ నటి కాజల్ అగర్వాల్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య ప్రత్యక్ష సంభాష ణలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే విషయమని ఆమె అన్నారు. కలిసి బయటకు వెళ్లినా, డిన్నర్‌కు వెళ్లినా.. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం కంటే ఫోన్లలోనే మునిగిపోతున్నారని పేర్కొన్నారు. పక్కనే ఉన్న వ్యక్తితో మాట్లాడకుండా సోషల్ మీడియాలో సమయం గడపడం వల్ల బంధాల్లో దూరం పెరుగుతోందని చెప్పారు. కాజల్ మాట్లాడుతూ "ఏ బంధమైనా బలంగా ఉండాలంటే అందులో మంచి సంభాషణ, పరస్పర అవగాహన, ఒకరికొకరు సమయం కేటాయించుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా భాగస్వామితో కలిసి ఉన్నప్పుడు ఫోన్‌ను పక్కన పెట్టి.. పూర్తిగా వారితో మాట్లాడేందుకు సమయం కేటా యించాలి.

సోషల్ మీడియా కోసం వెచ్చించే సమయాన్ని కొంత తగ్గించుకుని.. మనకు ఇష్టమైన వారితో అర్థవంతమైన సంభాషణలు చేయడం అలవాటు చేసుకోవాలి. నేను, నా భర్త కూడా మా ఖాళీ సమయాన్ని చాలా విలువైనదిగా భావిస్తాం. ప్రతి వారం కలిసి డిన్నర్‌కు వెళ్లడం మా అలవాటు. ఆ సమయంలో ఇద్దరం ఫోన్లను పక్కన పెట్టేస్తాం. ప్రశాంతంగా ఒకరితో ఒకరం మాట్లాడుకుంటాం. ఇలా కలిసి గడిపే సమయం మా మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తుందని నేను నమ్ముతాను. ఇప్పటి డిజిటల్ యుగంలో ఫోన్, సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండటం సాధ్యం కాకపోవచ్చు. కానీ మన బంధాల కోసం కొంత సమయాన్ని ప్రత్యేకంగా కేటాయించుకోవచ్చు. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో, జీవిత భాగస్వామితో ఉన్నప్పుడు ఫోన్ కంటే మనుషులకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి' అన్నారు. ఇటీవల 'ది ఇండియా స్టోరీ'తో ప్రేక్షకులను పలకరించాను కాజల్.



# వెంకటేష్ 'ఆదర్శ కుటుంబం' రిలీజ్ డేట్‌పై సస్పెన్స్

విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్.. ఈ రెండు పేర్లు వింటేనే తెలుగు ప్రేక్షకులకు పండగ వాతావరణం గుర్తొస్తుంది. మాటల మాంత్రికుడి పంచులు, వెంకీ మార్క్ టైమింగ్ తోడైతే థియేటర్లలో నవ్వుల జాతరే. చాలాకాలం తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఆదర్శ కుటుంబం'. ఇప్పటికే ఈ సినిమాపై టాలీవుడ్‌తో పాటు ఆడియన్స్‌లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, గత కొన్ని రోజులుగా ఈ చిత్ర విడుదల తేదీపై ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఒక సరికొత్త చర్చ మొదలైంది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం 'ఆదర్శ కుటుంబం' చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించారు. కానీ తాజా సమాచారం ప్రకారం, విడుదల తేదీని కాస్త ముందుకు జరిపే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు టాక్ నడుస్తోంది. అక్టోబర్ 9న గానీ, లేదా దసరా సెలవులను పూర్తిగా క్యాష్ చేసుకునేలా ఆ విండోలో రిలీజ్ చేస్తే బాగుంటుందనే ప్రచారం జోరందుకుంది. పండుగ రోజుల్లో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు వెల్లువలా వస్తారు. అందుకే ఆ సమయాన్ని మరింత సమర్థంగా వాడుకోవా లనేది యూనిట్ ప్లాన్ కావచ్చని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రచారంలో ఎంతవరకు నిజముందో తెలియాలంటే యూనిట్ నుంచి క్లారిటీ వచ్చేదాకా వేచి చూడాల్సిందే.

# అక్టోబరు 2న తత్వం

మర్డర్ మిస్టరీ, సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కిన సినిమా 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోలా దర్శకుడు. ఈ మూవీని వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటి సంయుక్తంగా నిర్మించారు. ఇటీవల విడుదలైన మూవీ ట్రైలర్ కు చక్కని ఆదరణ లభించింది. ఈ విషయాన్ని నిర్మాతలు తెలియచేస్తూ, 'మంచి ఎమోషనల్ కనెక్టవిటి ఉన్న థ్రిల్లర్ ఇది. సంగీతానికి ఎంతో స్కోప్ ఉంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ అందరికీ నచ్చింది. ఈ సినిమాలో అన్ని ఎలిమెంట్స్ చక్కగా కుదిరాయి. అందరూ ఈ సినిమా కోసం ఎంతో సపోర్ట్ చేశారు. అర్జున్ కోలా ఈ రోజు కోసం ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నాడు. అనుకున్న కథను మించి దర్శకుడు తెరకెక్కించాడు. అందరికి మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా అవుతుంది. ఈ సినిమాను అక్టోబర్ 2న విడుదల చేయబోతు న్నాం' అన్నారు. దర్శకుడు అర్జున్ కోలా మాట్లాడుతూ 'సంగీతానికి ప్రాధ్యాన్యమున్న చిత్రమిది. చేతన్ భరద్వాజ్ కథకు తగ్గట్టుగా అద్భుతమైన ట్యూన్స్ ఇచ్చాడు. మన చుట్టు జరుగుతున్న ఇన్‌సిడెంట్స్ ఆధారంగా తయారు చేసుకున్న కథ ఇది. కథ తప్పకుండా అందరికి ఎంగేజింగ్‌గా ఉంటుంది. వంశీ గారి 'అన్వేషణ' తరహాలోనే అందర్ని కట్టిపడేసే సినిమా. ఇందులో ఉండే ట్విస్ట్ట్ ఆడియన్స్‌కు షాకింగ్‌గా ఉంటాయి' అని అన్నారు.

